/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | మంగళవారం • 21-2-2023 • సంపుటి:7 • సంచిక:22 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

మాఘమాసం, మంగళవారం, తిథి: విదియ, ఉ.9.05 నుంచి రేపు ఉ.5.58 వరకు, నక్షత్రం: పూర్వాభాద్ర, ఉ.9.00 నుంచి రేపు ఉ.6.38 వరకు, వర్జ్యం: మ.3.31-4.59 వరకు, దుర్ముహూర్తం: మ.12.06 నుంచి 12.52 వరకు, రాహుకాలం: మ.3.23-4.49 వరకు

## 'ఆపరేషన్ దోస్త్' సక్సెస్ చేశారు.. వెల్ డన్..

రెస్క్యూ, మెడికల్ బృందాలకు ప్రధాని మోదీ కితాబు



2

## ఒక దేశంలా పనిచేయండి

2 పాక్‌కు ఐఎంఎఫ్ హితవు!




## కోర్టులు చట్టాలు చేయలేవు

- వివాహానికి కనీస వయసుపై పార్లమెంటుదే నిర్ణయం
- సుప్రీం కోర్టు వెల్లడి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: దేశంలో స్త్రీ, పురుషుల వివాహానికి కనీస వయసు ఒకే విధంగా అండాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను భారత సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. కొన్ని విషయాలను పార్లమెంటు మాత్రమే తేల్చుతుందని.. కోర్టులు చట్టాలు చేయలేవంటూ సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు స్పష్టం చేసింది. స్త్రీ, పురుషుల వివాహ వయసుకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. ఈ విషయంలో చట్టం చేయాలంటూ పార్లమెంటుకు కూడా ఆదేశాలు ..మిగతా 2లో

## రాజకీయ నేతలకూ క్రీడలు నిర్వహిస్తాం

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- నిజాం కాలేజీలో 'ఖేలో తెలంగాణ- జీతో తెలంగాణ' ప్రారంభం
- పుల్లెల గోపీచంద్, జేజే శోభలకు సన్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): నిజాం కాలేజీ గ్రౌండ్‌లో సోమవారం నాడు ఖేలో తెలంగాణ - జీతో తెలంగాణ స్పోర్ట్స్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ పార్లమెంటరీ బోర్డు మెంబర్ లక్ష్మణ్, పుల్లెల గోపీ చంద్, జేజే శోభ హాజరయ్యారు. ఈ సందర్భంగా.. పుల్లెల గోపీచంద్, జేజే శోభలకు సన్మానం చేశారు. ఖేలో తెలంగాణలో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో స్పోర్ట్స్ ఈవెంట్స్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయ నాయకులకు కూడా స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్ ఉండాలన్నారు. అది లేకుండా పోయిందని, రాజకీయ నేతలకు కూడా క్రీడలు నిర్వహిస్తామని ఆయన వ్యాఖ్యానించారు. దేశం ప్రపంచంలో అన్ని రంగాల్లో దూసుకు పోతుందని, ఐటీ, బహుళ జాతి సంస్థలకు సారథ్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా క్రీడ రంగంలో మాత్రం వెనుకబడి ఉన్నామని, క్రీడలను ప్రోత్సహించడానికి మోదీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ఆయన వెల్లడించారు. క్రీడాకారులను వెలికి తీసుకు రావడానికే ఈ ఖేలో తెలంగాణ కార్యక్రమం అని ఆయన వివరించారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులుతో పాటు, నగదు పారితోషికం ఉంటుందని ఆయన వెల్లడించారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ.. తమ పిల్లల చదువుకు ఎంత ప్రాముఖ్యం ఇస్తున్నారో క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు. క్రీడా రంగంలో రాజకీయాలు చోటు చేసుకుంటున్నాయని, రాజకీయ నేతల్లో క్రీడా స్పూర్తి లేదని ఆయన అన్నారు. అందుకే క్రీడల్లో రాజకీయ నాయకులను భాగస్వామ్యం చేస్తున్నామని మోదీ వెల్లడించారన్నారు. క్రీడ ప్రాంగణాలు పెరగాలని, హైదరాబాద్‌లో ఉన్న ప్లే గ్రౌండ్‌లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన తెలిపారు. మద్యం సెంటర్‌లు కాదు స్పోర్ట్స్ సెంటర్‌లు కావాలని, బెల్ట్ షాప్‌లు మూత పడాలని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి జిల్లాలో స్పోర్ట్స్ సెంటర్ ఏర్పాటుకు నిధులు కేంద్రం ఇవ్వనుందని ఆయన వెల్లడించారు.



## త్వరలో 1400 పోస్టులు

- మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ
- మాతా శిశు మరణాలు తగ్గాయ్
- వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో త్వరలో 1,400 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తామని తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణలో వైద్య సేవలు మరింత మెరుగవుతాయని తెలిపారు. నిమ్స్‌లో 250 పడకలు, గాంధీలో 200 పడకలతో ఎంసీహెచ్ (మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్) ఆసుపత్రులు తీసుకువస్తున్నామని ప్రకటించారు. కేసీఆర్ కిట్, మిడ్ వైఫరీ వ్యవస్థ, అమ్మ ఒడి వాహనాలు, న్యూట్రిషన్ కిట్ వంటి సదుపాయాలు గర్భిణీలకు కల్పించినట్లు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ పాతబస్తీలోని పేట్లబురుజు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 'ఇన్ఫెక్షన్ల నివారణ- అవగాహన' కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. మాతా శిశు మరణాల విషయంలో రాష్ట్రం చాలా మెరుగైందని.. అయినప్పటికీ మరణాలకు గల కారణాలపై లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. రాష్ట్రంలో మాతా శిశుసంరక్షణ ఆసుపత్రుల సంఖ్య పెంచుతున్నట్లు ..మిగతా 2లో

## ఎన్నికల సంఘాన్ని రద్దు చేయాలి



ముంబయి, ఫిబ్రవరి 20: మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గాన్నే అసలైన శివసేనగా గుర్తిస్తూ పార్టీ పేరు, ఎన్నికల గుర్తును వారికి కేటాయించిన ఈసీ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. శివసేన సస్పెండ్ చేసిన ..మిగతా 2లో

## బీఆర్ఎస్‌లో ఎలా చేరాలి?

### మహా అభిమాని ట్వీట్‌కు ఎమ్మెల్సీ కవిత రిప్లై

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): భారత్ రాష్ట్ర సమితి పార్టీలో ఎలా చేరాలని మహారాష్ట్రకు చెందిన ఓ అభిమాని ప్రశ్న వేశారు. సాగర్ వరదే అనే వ్యక్తి తన ట్విట్టర్ ద్వారా ఎమ్మెల్సీ కవితను అడిగారు. ఆ ట్వీట్‌కు ఎమ్మెల్సీ కవిత రిప్లై ఇచ్చారు. దేశవ్యాప్తంగా జరిగే పబ్లిక్ మీటింగ్‌లు, ప్రోగ్రామ్‌లలో నేరుగా పాల్గొని సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆ అభిమానికి ఎమ్మెల్సీ కవిత చూసించారు. కాంటాక్ట్ డిటేల్స్‌ను నేరుగా పంపాలని, బీఆర్ఎస్‌లో స్వాగతించేందుకు సంతోషిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత తన ట్వీట్‌లో తెలిపారు. రాబోయేది కిసాన్ సర్కార్ అని, బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు.తెలంగాణ మాదిరిగా దేశంలో కిసాన్ సర్కార్ ఏర్పడాలంటే కేసీఆర్ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజానీకం సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ విధానాలకు ఆకర్షితులవుతున్నారడానికి సాగర్ నిదర్శనమని కవిత తెలిపారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నాందేడ్‌లో నిర్వహించిన బహిరంగ సమావేశం మహారాష్ట్ర ప్రజానీకంపై గణనీయమైన ప్రభావం చూపిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలని అన్ని రాష్ట్రాల ప్రజల ఆకాంక్ష అని, అది కేసీఆర్‌తోనే సాధ్యమనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.




## కేంద్రానికి రాసిన లేఖపై కేసీఆర్ చర్చకు సిద్ధమా?

- ఎప్పుడు ఎన్నికలొచ్చినా బీజేపీ గెలుపు ఖాయం
- కొందరు పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): రాష్ట్రంలో కొందరు పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో సోమవారం ఆయన పర్యటించారు. పరకాల సబ్ జైలు నుంచి విడుదలైన బీజేపీ నేతలను పరామర్శించిన అనంతరం సంజయ్ మీడియాతో మాట్లాడారు.''ఈనెల 5న పంగిడిపల్లిలో బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పర్యటనలో కొంతమంది రాళ్ల దాడికి పాల్పడ్డారు. దాడి చేసిన వారిని వదిలేసి బీజేపీ నేతలపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా మారిపోయారు. కొట్టే అధికారం ..మిగతా 2లో



## ఎన్‌పీఎస్ నిధులు ఇచ్చేదే లేదు

### పలు రాష్ట్రాలకు కేంద్రం ఝలక్




జైపూర్, ఫిబ్రవరి 20: జాతీయ పింఛను విధానం విషయంలో కొన్ని రాష్ట్రాలతో విభేదాలు కొనసాగుతున్న వేళ.. కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రాల ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఎన్పీఎస్ కింద జమ అయిన చందాల సొమ్మును తిరిగి రాష్ట్రాలకు ఇచ్చేది లేదని మరోసారి ..మిగతా 2లో

## ఖదీర్ ఖాన్ మృతిని సుమోటోగా తీసుకున్న హైకోర్టు



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): తెలంగాణలో సంచలనంగా మారిన ఖ దీర్ ఖాన్(37) మృతిపై హై కోర్టు స్పందించింది. పత్రికల్లో వచ్చే కథనాలను సుమోటోగా తీసుకున్న ఉన్నత న్యాయ స్థానం విచారణకు స్వీకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం దీనిపై విచారణ చేపట్టనుంది. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్యకార్యదర్శి, డీజీపీ, మెదక్ ఎస్పీ, డీఎస్పీ, ఎస్‌హెచ్‌ఓలను ప్రతివాదులుగా చేర్చింది. పోలీసుల దెబ్బలకు తట్టుకోలేకే మెదక్‌కు చెందిన ఖదీర్ ఖాన్ మృతి చెందినట్లు మీడియాలో వార్తలు వస్తున్న నేపథ్యంలో హైకోర్టు సుమోటోగా తీసుకుంది.ఓ గొలుసుచోరీ కేసులో అనుమానంతో మెదక్ పట్టణ ఠాణా పోలీసులు తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేయగా, చికిత్స పొందుతూ ..మిగతా 2లో

## నిలిపేసిన వేతనాలకు 6 శాతం వడ్డీ ఇవ్వండి

### రాష్ట్ర సర్కారుకు హైకోర్టు ఆదేశం



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): కరోనా సమయంలో నిలిపి వేసిన ఉద్యోగుల వేత నాలు, పింఛన్ల అంశంపై ఇవాళ హైకోర్టు విచారణ చేపట్టింది. ఆపిన వేతనాలు, పింఛన్లకు 6శాతం వడ్డీ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. విపత్తులు, అత్యయిక పరి స్థితుల్లో ప్రభుత్వ ఉద్యోగు ల వేతనాలు, పెన్షనర్ల పింఛన్లలో కోత విధించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, విశ్వవిద్యాల యాలు, ఎయిడెడ్ సంస్థల ఉద్యోగుల వేతనాలు, పెన్షనర్ల పింఛన్లలో గరిష్ఠంగా 50శాతం కోత విధించేలా ఆర్డినెన్స్ రూపొందించింది. దీనిపై గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కోత విధించిన మొత్తాన్ని ఆర్నెల్లలో ఉద్యోగులు, పెన్షనర్లకు తిరిగి చెల్లించాలని పేర్కొన్న హైకోర్టు.. తాజాగా వాటిపై వడ్డీని కూడా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## తిహార్ జైలుకు మాగుంట రాఘవ

- ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో
- మార్చి 4వ తేదీ వరకు జ్యూడీషియల్ రిమాండ్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఒంగోలు వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు రాఘవకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసిన రాఘవను ఈడీ 10 రోజుల ..మిగతా 2లో

## మంచిమాట

కేవలం విజయాల నుంచే కాదు, అపజయాల మీద నుంచీ ఎదగడం నేర్చుకోవాలి.

శుభోదయం

## రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి పెద్దపీట

### క్రీడల మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ఆదేశాలతో క్రీడల అభివృద్ధి పెద్దపీట వేశామని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, క్రీడ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రవీంద్ర భారతిలో తన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన ప్రముఖ బాక్సర్ నిక్కత్ జరీన్‌కు రాష్ట్ర క్రీడా శాఖ తరపున జూబ్లీహిల్స్‌లో 600 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ, ..మిగతా 2లో

## 21 నుంచి మార్చి 3 వరకు యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాలు

2



## భారీగా పెరిగిన గోధుమల ధర

### ఎగుమతులకు నో చెప్పిన కేంద్రం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా గోధుమల సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిలో, గోధుమ ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్న భారతదేశం వైపు ప్రపంచం దృష్టి పడింది. గోధుమలు పెద్దఎత్తున ఎగుమతి కావడంతో దేశీయంగా ధరలు భారీగా పెరిగాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఎగుమతులపై ..మిగతా 2లో

## 'ఆపరేషన్ దోస్త్' సక్సెస్ చేశారు.. వెల్ డన్..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: భూకంపం కారణంగా టర్కీ, సిరియా దేశాల్లో దాదాపు 40 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వేలాది భవనాలు కుప్పకూలిపోయాయి. లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో భూకంప బాధిత దేశాలకు సాయం చేసేందుకు భారత్ తన చేయూత అందించింది. టర్కీ, సిరియాల్లోని భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు అందించేందుకు ఆపరేషన్ దోస్త్ చేపట్టింది. దీనిలో భాగంగా భారత్ నుంచి రెస్క్యూ, మెడికల్ బృందాలను పంపింది. ఆపరేషన్ దోస్త్ కింద మోహరించిన భారత ఆర్మీ వైద్య బృందం సహాయక చర్యలు ముగియడంతో భూకంప బాధిత దేశం టర్కీ నుంచి తిరిగి వచ్చింది. ఫిబ్రవరి 6న రెండు దేశాల్లోని వివిధ ప్రాంతాలు భూకంపం బారినపడి 40 వేల మందికి పైగా మృతి చెందిన నేపథ్యంలో టర్కీతో పాటు సిరియాకు సహాయం అందించేందుకు భారత్ 'ఆపరేషన్ దోస్త్'ను ప్రారంభించిందని ప్రభుత్వ అధికారులు పేర్కొన్నారు.భూకంపం సంభవించిన టర్కీయేలో మోహరించిన భారతీయ విపత్తు సహాయక బృందాలతో ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం సంభాషించారు. వారు పనిని సక్సెస్ చేయడంతో ప్రధాని వారిని ప్రశంసించారు. టర్కీ, సిరియాలో 'ఆపరేషన్ దోస్త్'లో పాల్గొన్న సిబ్బందితో తాను సంభాషించానని ప్రధాని మోదీ ట్వీట్‌లో తెలిపారు. విపత్తు సహాయక చర్యలలో వారి కృషి అభినందనీయమని ఆయన అన్నారు. ఫిబ్రవరి 7న భూకంప ప్రభావిత దేశానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలన్న ప్రధాని మోదీ ఆదేశాల మేరకు మొత్తం మూడు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను అక్కడికి పంపారు.

## ఒక దేశంలా పనిచేయండి..

న్యూయార్క్, ఫిబ్రవరి 20: ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోన్న పాకిస్థాన్.. దివాలా అంచుకు చేరుకున్నట్లు వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకుగానూ సాయం కోసం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థతో చర్చలు జరుపుతోంది. ఈ వ్యవహారంపై ఐఎంఎఫ్ స్పందిస్తూ.. పాకిస్థాన్ ఒక దేశంలా పనిచేయాలనుకుంటే.. అధిక సంపాదనపరులు పన్నులు చెల్లించేలా, అర్హులకే రాయితీలు లభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. 6.5 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజీపై ఇరుపక్షాలు ఇటీవల నిర్వహించిన తొమ్మిదో సమీక్ష ఎటువంటి ఫలితం లేకుండా ముగిసిన తరుణంలో ఈ వ్యాఖ్యలు కీలకంగా మారాయి. జర్మనీలో జరుగుతోన్న 'మ్యూనిక్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్'లో భాగంగా ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టలీనా జార్జివా ఓ వార్తాసంస్థతో మాట్లాడారు. ఆర్థిక విపత్కర పరిస్థితుల్లో చిక్కుకుపోకుండా పాక్ గట్టి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 'ఒక దేశంలా పనిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పాక్‌ను కోరుతున్నాం. అప్పులు మరింత దిగజారే విపత్కర పరిస్థితులు తెచ్చుకోకూడదని సూచిస్తున్నాం. పాక్ పేదలను ఆదుకోవాలనే విషయంలో ఐఎంఎఫ్ స్పష్టంగా ఉంది. ఇక్కడ రెండు విషయాలను స్పష్టం చేస్తున్నాం. ఒకటి.. పన్ను రాబడి. ప్రభుత్వ లేదా ప్రైవేటు రంగంలో బాగా సంపాదించే వారు ఆర్థిక వ్యవస్థకు సహకరించాలి. రెండు.. రాయితీలు సంపన్నులకు కాకుండా అర్హులకే అందజేయాలి' అని ఐఎంఎఫ్ చీఫ్ తెలిపారు.ఇదిలా ఉండగా.. బెయిలౌట్ ప్యాకేజీపై ఐఎంఎఫ్‌తో పాక్ చర్చలు జరుపుతోంది. దేశంలో విదేశీ మారక నిల్వలు ఇప్పటికే దాదాపు 3 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇవి కేవలం మూడు వారాల దిగుమతులకే సరిపోతాయి. ఈ నేపథ్యంలో ఐఎంఎఫ్ ఉద్దీపన ప్యాకేజీని అందుకోవడానికి చెప్పిన షరతులను అమలు చేయడానికి పాక్ చర్యలు తీసుకుంటోంది. బడ్జెట్ లోటును తగ్గించుకొని నికర పన్ను వసూళ్లను పెంచుకోవడమే లక్ష్యంగా ఇటీవల మినీ బడ్జెట్‌ను ఆవిష్కరించింది. దీంతో పెట్రోల్ ధరలు గణనీయంగా పెరిగాయి. తాము విధించిన షరతులను అమలు చేయడానికి పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ మార్చి 1 వరకు గడువు ఇచ్చింది.

## కోర్టులు చట్టాలు చేయలేవు

(మొదటిపేజీ తరువాయి)

జారీ చేయలేమని స్పష్టం చేసింది. వివాహం చేసుకునేందుకు గానూ స్త్రీ, పురుషులకు కనీస వయసు ఒకే విధంగా ఉండాలంటూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ పిటిషన్ దాఖలు చేశారు. మహిళా వయసు కూడా 21కి పెంచాలని అందులో పేర్కొన్నారు. దీనిని పరిశీలించిన జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. 'ఈ విషయాన్ని పార్లమెంటుకు వదిలిపెట్టాలి. ఇక్కడ మనం చట్టాలు రూపొందించలేం. రాజ్యాంగానికి మనమే ప్రత్యేక సంరక్షకులమని భావించకూడదు. పార్లమెంటు కూడా ఆ బాధ్యత నిర్వర్తిస్తుంది' అని వ్యాఖ్యానించింది. ఈ క్రమంలోనే పిటిషన్‌ను తోసిపుచ్చింది. దేశంలో ప్రస్తుతం వివాహం చేసుకునేందుకు పురుషులకు కనీస వయసు 21 కాగా మహిళలకు 18గా ఉంది. వివాహం చేసుకునే మహిళలకూ కనీస వయసును 21కి పెంచాలన్నారు. పిటిషన్ అభ్యర్థనను పరిశీలించిన సుప్రీం ధర్మాసనం.. నిబంధనలను కొట్టివేయడం వల్ల మహిళలకు వివాహ వయసు అనేది ఉండదని పేర్కొంది. చట్టసవరణ చేయాలని పిటిషనర్ కోరుతున్నారని.. కానీ, చట్టం చేయమని పార్లమెంటుకు కోర్టు ఆదేశాలు ఇవ్వలేవని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టేసింది. ఇదిలాఉంటే, ఈ అమ్మాయిల వివాహానికి కనీస వయసును 21కి పెంచుతూ కేంద్ర కేబినెట్ ఇప్పటికే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

## ఎన్నికల సంఘాన్ని రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేల వ్యవ హారం సుప్రీంకోర్టులో ఉన్నందున పార్టీ పేరు, గుర్తు కేటాయింపుపై ఇప్పుడే నిర్ణయం తీసుకోవద్దని గతంలోనే కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించినా పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సంఘాన్ని రద్దు చేయాలని వ్యాఖ్యానించిన ఠాక్రే.. ఎన్నికల కమిషనర్లను సైతం ప్రజలే ఎన్నుకోవాలన్నారు. తాము అభ్యర్థించినా అంత త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఈసీకి ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించామని.. మంగళవారం విచారణ జరుగుతుందని తెలిపారు. సుప్రీం కోర్టే తమకు చివరి ఆశాకిరణం అన్నారు. రాజ్యాంగబద్ధమైన సంస్థల సాయంతో ప్రజాస్వామ్యాన్ని బీజేపీ నాశనం చేస్తోందని విరుచుకుపడ్డారు. శివసేనను అంతమొందించాలన్న బీజేపీ కుట్రలో భాగంగానే తమ నుంచి పార్టీ పేరు, గుర్తును లాక్కొన్నారన్నారు. తమ నుంచి అన్నీ దోచుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పార్టీ పేరు, ఎన్నికల గుర్తును లాక్కున్నారు గానీ.. ఠాక్రే పేరును మాత్రం దోచుకోలేరన్నారు. ఈరోజు తమకు జరిగినట్టే రేపు ఇంకే పార్టీలకైనా జరగొచ్చని.. ఇదే పరిస్థితి కొనసాగితే.. 2024 తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం గానీ ఎన్నికలు గానీ ఉండవు'' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని వర్గాన్ని నిజమైన శివసేనగా గుర్తిస్తూ వారికి పార్టీ పేరు, ఎన్నికల గుర్తును కేటాయించడాన్ని సవాల్ చేస్తూ మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిబంధనలు అందరికీ సమానంగా వర్తిస్తాయని పేర్కొన్న సీజేఐ.. సరైన ప్రక్రియను అనుసరించి మంగళవారం న్యాయస్థానం ముందుకు రావాలని సూచించారు.

## భారీగా పెరిగిన గోధుమల ధర

(మొదటిపేజీ తరువాయి)

నిషేధం విధించింది. గోధుమల ధర పెరగడంతో.. భారత ప్రభుత్వం గోధుమ ఎగుమతులపై ఆంక్షలు విధించింది. నవంబర్ 2022 నుంచి దేశంలో ఎగుమతి పరిమితులు ఉన్నాయి. ధరల పెరుగుదల కారణంగా గత ఏడాది మే 14న కేంద్రం ఎగు మతులపై భారత్ పూర్తి నిషేధం విధించింది. తరువాత రాయి తీలతో ఎగుమతులు అనుమతించబడ్డాయి.ారతదేశ ఎగుమ తులను పరిశీలిస్తే, డిసెంబర్‌లో బంగ్లాదేశ్, భూటాన్‌లకు భారత దేశం 391 టన్నుల గోధుమలను ఎగుమతి చేసింది. నవంబర్ 2022లో, భూటాన్‌కు మాత్రమే 375 టన్నుల గోధుమలు ఎగుమతి చేయబడ్డాయి. బంగ్లాదేశ్, ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలకు అక్టోబర్‌లో 65,684 టన్నులు ఎగుమతి అయ్యాయి. భారతదేశం ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలంలో 69 దేశాలకు 4.6 మిలియన్ టన్నుల గోధుమలను ఎగుమతి చేసింది.

# 21 నుంచి మార్చి 3 వరకు యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాలు



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 21వ తేదీ నుంచి మార్చి 3వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కార్యక్రమాలను ఆలయ ఈవో ప్రకటించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఈనెల 21వ తేదీ నుంచి మార్చి 3వ తేదీ వరకు ఆలయంలో నిత్యం నిర్వహించే ఆర్జిత సేవలు, సుదర్శన నరసింహ హోమం, నిత్య కళ్యాణం, శాశ్వత బ్రహ్మోత్సవాలను తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

తేదీల వారీగా కార్యక్రమాలివే..

ఫిబ్రవరి 21న ఉదయం 10 గంటలకు విష్వక్‌సేన ఆరాధన, స్వస్తీవాచనం, రక్షాబంధనం.

ఫిబ్రవరి 22న ఉదయం 8 గంటలకు అగ్ని ప్రతిష్ఠ. 11 గంటలకు ధ్వజారోహణం. సాయంత్రం 6.30 గంటలకు భేరీపూజ, దేవత ఆహ్వానం హవనం.

ఫిబ్రవరి 23న ఉదయం 8 గంటలకు అలంకార, వాహన సేవలకు శ్రీకారం. 9 గంటలకు మత్స్యావతార అలంకార సేవ, వేద పారాయణం. రాత్రి 7 గంటలకు శేషవాహన సేవ.

ఫిబ్రవరి 24న ఉదయం 9 గంటలకు వటపత్రసాయి అలంకార సేవ. రాత్రి 7 గంటలకు హంస వాహనసేవ.

ఫిబ్రవరి 25న ఉదయం 9 గంటలకు శ్రీకృష్ణాలంకార సేవ. రాత్రి 7 గంటలకు పొన్న వాహనసేవ.

ఫిబ్రవరి 26న ఉదయం 9 గంటలకు గోవర్ధనగిరిధారి అలంకార సేవ. రాత్రి 7 గంటలకు సింహవాహన అలంకార సేవ.

ఫిబ్రవరి 27న ఉదయం 9 గంటలకు జగన్మోహిని అలంకార సేవ. రాత్రి 7 గంటలకు అశ్వవాహన సేవ, అనంతరం స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం.

ఫిబ్రవరి 28న: ఉదయం 9 గంటలకు శ్రీరామ అలంకార (హనుమంత వాహనం) సేవ. రాత్రి 8 గంటల నుంచి గజవాహన సేవ, శ్రీస్వామిఅమ్మవార్ల తిరుకల్యాణోత్సవం.

మార్చి 1వ తేదీన ఉదయం 9 గంటలకు గరుడ వాహన సేవ. రాత్రి 7 గంటల నుంచి దివ్య విమాన రథోత్సవం.

మార్చి 2న ఉదయం 10.30 గంటలకు మహా పూర్ణాహుతి, చక్రతీర్థం. సాయంత్రం 6 గంటలకు శ్రీపుష్పయాగం, దేవతోద్వాసన.

# రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

అందుకు సంబంధించిన పత్రాలను నిక్కత్ జరీన్ తండ్రి మహమ్మద్ జమీల్ అహ్మద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను నిర్మించామన్నారు. రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో క్రీడా స్టేడియం నిర్మిస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి క్రీడా పాలసీని రూపొందించామన్నారు. క్రీడా పాలసీని వచ్చే క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందేలా చర్యలు చేపట్టామన్నారు. దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీని తెలంగాణ రాష్ట్రంలో రూపొందించామన్నారు.. తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అలాగే, క్రీడారంగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా క్రీడా పాలసీని రాష్ట్రంలో రూపొందించామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడా హబ్‌గా రూపొందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతున్న నిక్కత్ జరీన్‌కు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు 2 కోట్ల రూపాయల నగదు బహుమతి ఇప్పటికే అందించామన్నారు. త్వరలో గ్రూప్ -1 పోస్ట్ అయిన డీఎస్పీ ఉద్యోగాన్ని నిక్కత్ జరీన్‌కు అందజేస్తామన్నారు. ఆమె సూచనల మేరకు ఇంటి స్థలాన్ని ఆమె తండ్రి మహమ్మద్ జమిల్ అహ్మద్‌కు అందించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ నిక్కత్ జరీన్ తండ్రి మహమ్మద్ జమీల్ అహ్మద్‌ను ఈ సందర్భంగా అభినందించారు. ఇప్పటికే క్రీడా శాఖ తరపున ప్రముఖ షూటింగ్ క్రీడాకారిణి ఈషా సింగ్ కు 2 కోట్ల రూపాయల నగదు బహుమతి తో పాటు 600 గజాల విలువైన ఇంటి స్థలం జూబ్లీహిల్స్ లో కేటాయించి అందుకు సంబంధించిన పత్రాలను అందించమన్నారు. షూటింగ్ క్రీడాకారిని ఈషా సింగ్ కు గ్రూప్ - 1 స్థాయి ఉద్యోగాన్ని త్వరలో అందజేస్తామన్నారు. వీటితోపాటు పద్మశ్రీ కిన్నెర మొగలయ్య కు ఒక 1 కోటి రూపాయలు నగదు తో పాటు 600 గజాల విలువైన ఇంటి స్థలాన్ని అందజేశామన్నారు.

ఈ సందర్భంగా నిక్కత్ జరీన్ తండ్రి మహమ్మద్ జమీల్ అహ్మద్ మాట్లాడుతూ బాక్సింగ్ క్రీడలో అద్భుతమైన ప్రతిభ ను కనబరుస్తున్న నిక్కత్ జరీన్ ప్రతిభ ను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పిలిచి భోజనం పెట్టి అభినందించారన్నారు. అలాగే, రెండు కోట్ల రూపాయల నగదు బహుమతి తో పాటు, హైదరాబాద్ లోని ఎంతో విలువైన జూబ్లీహిల్స్ లో ఇంటి స్థలాన్ని కేటాయించినందుకు, డీఎస్పీ స్థాయి ఉద్యోగాన్ని ఇచ్చి గౌరవించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ , క్రీడా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తిహార్ జైలుకు మాగుంట రాఘవ

(మొదటిపేజీ తరువాయి)

కస్టడీకి తీసుకున్న విషయం తెలిసిందే. నేటితో కస్టడీ గడువు ముగియడంతో రాఘవకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. మార్చి 4వ తేదీ వరకు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంటారు. కోర్టు ఆదేశాల మేరకు రాఘవను తిహార్ జైలుకు తరలించారు. సౌత్ గ్రూప్ తరపున చెల్లించిన రూ.100 కోట్ల ముడుపుల వ్యవహారంలో రాఘవ పాత్ర ఉందని, ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన నిందితులతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని విచారణ సందర్భంగా గతంలో ఈడీ వాదనలు వినిపించింది. కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని, తదుపరి విచారణ కోసం రాఘవను కస్టడీకి ఇవ్వాలని కోరింది. ఈడీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు 10 రోజుల ఈడీ కస్టడీకి అనుమతిచ్చింది. గుంట రాఘవకు తయారీ, హోల్‌సేల్ వ్యాపారం, 2 రిటైల్ జోన్స్ కూడా ఉన్నాయని విచారణ సందర్భంగా ఈడీ కోర్టుకు వివరించింది. రూ.వంద కోట్ల ముడుపుల్లో రాఘవ కీలకంగా వ్యవహరించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో ఇప్పటికే శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్, అభిషేక్, సమీర్, అమిత్ అరోరా, బినోయ్ అరెస్టు అయ్యారని పేర్కొంది. శరత్ రెడ్డితో రాఘవకు మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపింది. ముడుపుల సమీకరణలో సమీర్ మహేంద్రు కీలకంగా వ్యవహరించారని పేర్కొంది. ఇండో స్పిరిట్ కంపెనీలో రాఘవకూ భాగస్వామ్యం ఉందని.. దీన్నుంచి ఆయనకు వాటా వెళ్తోందని పేర్కొంది. మద్యం విధానంతో లబ్ధి పొందేందుకు ముడుపులు ఇచ్చారని.. ఈ ముడుపులను హవాలా మార్గంలో చెల్లించారని కోర్టుకు వివరించింది. ఇప్పటికే దాఖలు చేసిన ఛార్జ్‌షీట్లలో వివరాలు పొందుపరిచామని కోర్టుకు తెలిపింది. సుమారు 30 మంది సాక్షుల వాంగ్మూలం కూడా నమోదు చేశామని వివరించింది. తాజాగా ఈడీ కస్టడీ ముగియడంతో మార్చి 4 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

## ప్రతి పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే హైకోర్టు అనుమతి ఉన్న షర్మిల పాదయాత్రను అడ్డుకోవడంలో పోలీసుల అతి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అంతేకాకుండా.. మెదక్ ఖదీర్ ఖాన్ కేసులో థర్డ్ డిగ్రీ ప్రయోగించడం మానవ హక్కుల ఉల్లంఘనే అని ఆయన మండిపడ్డారు.పోలీసుల సస్పెండ్ అనేది ఖదీర్ మృతికి ఒక ఆధారమని, తక్షణమే సిట్టింగ్ జడ్జితో హైకోర్టులో విచారణ చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఆర్థిక సాయం అందించాలని, పోలీసులు సమాజానికి జవాబుదారులని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. జగిత్యాల నర్సింగాపూర్‌లో ఆత్మహత్య చేసుకున్న రైతు విషయంలో పోలీస్ డిపార్ట్‌మెంట్ ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. నిందితుడు న్యాయవాది వృత్తిలో ఉన్నాడు.. సభ్య సమాజం దీనిని తీవ్రంగా పరిగణిస్తుందన్నారు.

## హైదరాబాద్‌లో రూ.400 కోట్లతో గ్లాండ్ ఫార్మా కార్యకలాపాల విస్తరణ



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): తెలంగాణలో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ సంస్థ తన కార్యకలాపాలను విస్తరించనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ శివారు జీనోమ్ వ్యాలీలో రూ.400 కోట్ల పెట్టుబడితో తమ కార్యకలాపాలు విస్తరించనున్నట్లు తెలిపింది.ఈ మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్తో సమావేశం అనంతరం గ్లాండ్ ఫార్మా సీఈవో శ్రీనివాస్ కార్యకలాపాలపై ప్రకటన చేశారు. సంస్థ విస్తరణతో 500 మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు పేర్కొన్నారు. గ్లాండ్ ఫార్మా సంస్థ ప్రకటన పట్ల మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. బయోలాజికల్స్, బాయోసిమిలర్, యాంటీబాడీస్, రీకాంబినెంట్ ఇన్సులిన్ తదితర అడ్వాన్స్డ్ రంగాలపై సంస్థ దృష్టి సారించడం సంతోషకరమని కేటీఆర్ అన్నారు. జీనోమ్ వ్యాలీలోని లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం సామర్థ్యానికి ఇదొక నిదర్శనమని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## పట్టుబడతాననే భయంతో.. ఫోన్ మింగేసిన ఖైదీ!

పట్నా: బిహార్(ఆజీజ్చిట)లో విచిత్ర ఘటన చోటుచేసుకుంది. మొబైల్ ఫోన్(కౌఃఖజ్యూ ఙజ్ఞ్యూ)తో పట్టుబడతాననే భయంతో జైల్లో ఉన్న ఓ ఖైదీ(ఖుర్భ్బ్భ) దాన్ని మింగేశాడు.తీరా, కడుపు నొప్పి మొదలుకావడంతో సిబ్బందికి జరిగిందంతా చెప్పాడు. జైలు అధికారుల వివరాల ప్రకారం.. మాదకద్రవ్యాల కేసులో దోషిగా తేలిన ఖషియార్ అలీ అనే వ్యక్తి.. బిహార్లోని గోపాల్గంజ్(ౌఖ్భజూజ్జ్బ) జైల్లో మూడేళ్లుగా శిక్ష అనుభవిస్తున్నాడు. గుట్టుగా తనతో ఓ ఫోన్ పెట్టుకున్నాడు. అయితే, శనివారం జైలు అధికారులు గదుల్లో తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో తన వద్ద ఫోన్ ఉందనే విషయం ఎక్కడ బయటపడుతుందోననే భయంతో అతను దాన్ని మింగేశాడు. అయితే, ఆదివారం కడుపు నొప్పి మొదలు కావడంతో లబోదిబోమంటూ అధికారులను ఆశ్రయించాడు. జరిగిందంతా వివరించాడు. దీంతో అధికారులు వెంటనే అతడిని గోపాల్గంజ్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఎక్స్రే నిర్వహించగా.. పొట్టలో ఓ గుర్తుతెలియని వస్తువు ఉన్నట్లు తేలింది. దీంతో శస్త్రచికిత్స కోసం అతడిని పట్నా మెడికల్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఇదిలా ఉండగా.. బిహార్లోని జైళ్లలో చాలామంది ఖైదీలు చరవాణులు ఉపయోగిస్తారనే ఆరోపణలు ఉన్నాయి.

## మెడికల్ కాలేజీల్లో త్వరలో

(మొదటిపేజీ తరువాయి)

ఆయన వెల్లడిం చారు. మాతా శిశు మరణాల్లో ఒకప్పుడు తెలం గాణ ఐదు, ఆరు స్థానంలో ఉందన్నారు. ఏడాదికి లక్షకు 43 మాతాశిశు మరణాలతో ఇప్పుడు మూడో స్థానంలో ఉందని మంత్రి వివరించారు. సంగారెడ్డి జిల్లాలో 82శాతం ప్రసవాలు అంటే సగటున నెలకు 1,400 ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగాయని వెల్లడించారు. ప్రసవమైన తర్వాత బాలింతలకు ఏవైనా ఇన్ఫెక్షన్లు ఉన్నాయోమో పరిశీలించాలని.. పూర్తిగా పరీక్షించాకే ఇంటికి పంపాలని సూచించారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత కష్టపడి పనిచేసి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్గా నిలపాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు. అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రాథమిక స్థాయిలోనే గర్భిణీల సమస్యలు గుర్తించగలిగితే మరణాల సంఖ్య తగ్గించవచ్చని మంత్రి అధికారులకు సూచించారు.

## ఎన్‌పీఎస్ నిధులు ఇచ్చేదే లేదస్

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేసింది. ఎన్పీఎస్ నిధులను తిరిగిస్తారని రాష్ట్రాలు అంచనా పెట్టుకోవద్దని, అది అసాధ్యమని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.రాజస్థాన్ వేదికగా పలు రంగాల వాటాదారులతో జరిగిన బడ్జెట్ అనంతర చర్చల్లో నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ''జాతీయ పింఛను విధానం కింద ఉద్యోగుల ఈపీఎఫ్‌వో నుంచి జమ అయిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం తిరిగివ్వాలని రాష్ట్రాలు చెబుతున్నాయి. ఇలాంటి అంచనాలేమైనా రాష్ట్రాలకు ఉంటే.. అది సాధ్యపడదని చెబుతున్నా. ఆ డబ్బుపై అధికారం ఉద్యోగులదే. ఆ డబ్బులకు వడ్డీ వస్తుంది. పదవీ విరమణ తర్వాతే ఆ డబ్బు ఉద్యోగుల చేతికి వస్తుంది. ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వాల చేతికి ఇవ్వడం అనేది కుదరని పని'' అని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అనంతరం దీనిపై ఆర్థికశాఖ కార్యదర్శి వివేక్ జోషీ స్పందిస్తూ.. ''కొన్ని రాష్ట్రాలు పాత పింఛను విధానాన్ని అమలు చేయడం, కేంద్రం కూడా అదే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేయడం మంచి పద్ధతి కాదు. ఎన్పీఎస్ నిధుల్లో తమ వాటా సొమ్మును వెనక్కి ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రస్తుతమున్న చట్టపరమైన నిబంధనల ప్రకారం ఆ మొత్తాన్ని రాష్ట్రాలకు ఇవ్వడం కుదరదు'' అని తేల్చిచెప్పారు. జాతీయ పింఛను విధానాన్ని కాంగ్రెస్ సహా కొన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వాలు.. పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాయి. పంజాబ్ కూడా ఇదే బాటలో నడిచేందుకు సిద్ధమైంది. అయితే, ఇటీవల అదానీ గ్రూప్ షేర్లు భారీగా పతనమైన నేపథ్యంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ మాట్లాడుతూ.. ఎన్పీఎస్ నిధులను కేంద్రం షేర్ మార్కెట్లలో పెట్టి.. ఉద్యోగులను తమ కర్మకు వదిలేయడం సరికాదని మండిపడ్డారు. ఎన్పీఎస్ నిధులను తిరిగిఇవ్వాలని, లేదంటే సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే ఆర్థికమంత్రి దీనిపై స్పష్టతనిచ్చారు. కాగా.. జాతీయ పింఛను విధానం లేదా పాత పింఛను విధానంలో దేన్ని ఎంచుకోవాలనేది రాష్ట్రాల పరిధిలోని అంశమని కేంద్రం ఇప్పటికే పలు సందర్భాల్లో వెల్లడించింది.

## కేంద్రానికి రాసిన లేఖపై కేసీఆర్ చర్చకు సిద్ధమా?

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులకు ఎవరిచ్చారు? మరో మూడు నెలలు మాత్రమే బీఆర్ఎస్ అధికారంలో ఉంటుంది. చట్టాలను అతిక్రమించి బీఆర్ఎస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటాం'' అని సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ఆయన విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోని బోరు బావుల వద్ద మోటార్లకు మీటర్లు పెడతామని.. రుణమివ్వండి అంటూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందా? లేదా? అని నిలదీశారు. ఈ విషయంపై కేసీఆర్ చర్చకు సిద్ధమా? అని సంజయ్ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రిని కాదని కేంద్ర ప్రభుత్వం వచ్చి మీటర్లు పెడతారా. 50 శాతం షేర్ రాష్ట్ర ప్రభుత్వానిది 49 శాతం షేర్ కేంద్ర ప్రభుత్వానిది. ఎక్కువ షేర్ ఉన్నవారు ప్రైవేటీకరణ చేస్తారా, లేక తక్కువ ఉన్నవారు చేస్తారా. వాళ్లు ఇచ్చిన అభివృద్ధి మీద చర్చకు వారు సిద్ధంగా లేరు. 24 గంటలు మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడమే అని బండి సంజయ్ మండిపడ్డారు.

## ఖదీర్ ఖాన్ మృతిని సుమోటోగా తీసుకున్న హైకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

గురువారం రాత్రి గాంధీ ఆసుపత్రిలో ఖదీర్ మృతిచెందినట్లు ఆయన భార్య సిద్ధేశ్వరి వెల్లడించిన విషయం తెలిసిందే. అయిదు రోజుల పాటు చిత్రహింసలకు గురిచేయడం... తర్వాత నేరం చేయలేదని వదిలిపెట్టడం.. అతడు ఆసుపత్రికి వెళ్తే తమ నిర్వాకం బహిర్గతమవుతుందని ఇంట్లోనే ఉండి మందుబిళ్లలు వేసుకోవాలని చెప్పడం... ఎట్టకేలకు కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లగా చివరకు ప్రాణాలు కోల్పోవడం ఈ ఉదంతంలో ప్రచారంలోకి వచ్చిన కీలకాంశాలు. దీనిని సుమోటోగా తీసుకున్న ఉన్నత న్యాయస్థానం రేపు విచారణ చేపట్టనుంది.

## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు




హైదరాబాద్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): శంషాబాద్ విమానాశ్రయంలో బాంబు బెదిరింపు కాల్ కలకలం సృష్టించింది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సోమవారం బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. చెన్నై-హైదరాబాద్ ఇండిగో ఫ్లైట్లో బాంబు పెట్టామంటూ బెదిరింపు కాల్ ఓ ఆగంతకుడు కాల్ చేశాడు. దీంతో ఎయిర్‌పోర్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్టు అధికారుల ఫిర్యాదు మేరకు ఆర్జీఐఏ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఆర్జీఐఏ పోలీసులు, సీఐఎస్ఎఫ్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. విమానాశ్రయంలో ఇప్పటి వరకు ఎలాంటి బాంబును, అనుమానాస్పద వస్తువులను గుర్తించలేదని అధికారులు తెలిపారు. అయితే.. బెదిరింపు కాల్ చేసిన వ్యక్తి ఎయిర్‌పోర్ట్‌లోనే ఉన్నట్లు సీఐఎస్ఎఫ్ ఇంటలిజెన్స్ అధికారుల గుర్తించారు. దీంతో.. చెన్నైలో సీనియర్ ఇంజనీరింగ్గా పనిచేస్తున్న అజ్మీరా భద్రయ్య బాంబు బెదిరింపు కాల్ చేసినట్లు కనిపెట్టారు. ఫ్లైట్ జర్నీకి లేటుగా రావడంతో భద్రయ్యను ఎయిర్‌లైన్స్ సిబ్బంది అనుమతించలేదు. దీంతో ఈ బెదిరింపు కాల్ చేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. అయితే.. అజ్మీరా భద్రయ్యను ఆర్జీఐఏ పోలీసుల అదుపులోకి తీసుకున్నారు.

మనం



## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



కుమ్రంభీం అసిఫాబాద్,ఫిబ్రవరి 20 (మనంన్యూస్): తెలంగాణకు హరితహారం, పట్టణ ప్రగతి కార్యక్రమాలలో భాగంగా పురపాలక సంఘాల పరిధిలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనాలలో నాటిన మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ లో గల పట్టణ ప్రకృతి వనంతో పాటు సెగ్రిగేషన్ షెడ్, వైకుంఠధామాలను మున్సిపల్ కమిషనర్ అంజయ్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రకృతి వనాలలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, సకాలం లో నీటిని అందిస్తూ వాటి ఎదుగుదలకు తోడ్పడాలని నిర్వాహకులకు సూచించారు. మున్సిపల్ పరిధిలో కేటాయించిన సెగ్రిగేషన్ షెడ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, వీటిలో ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి సిగ్రిగేషన్ షెడ్డు కు తరలించి సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో కేటాయించిన వైకుంఠధామాల పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయడంతో పాటు వైకుంఠధామాలలో నీరు, విద్యుత్ సౌకర్యాలను కల్పించి వినియోగించుకునే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రమోద్, సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్,రెవెన్యూశాఖలసిబ్బంది,సంబంధితఅధికారులు పాల్గొన్నారు.

## మా కూతురు ప్రాణాలు కాపాడండి...

### -నిరుపేద తల్లిదండ్రుల మొర





కరీంనగర్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): ఇద్దరు పిల్లలతో కూడిన చిన్న కుటుంబం.. ప్రైవేటు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న తండ్రి, ఇంటి పనులు చక్కబెట్టుకుంటూ పిల్లలను ఉన్నత చదువులకు సన్నద్ధం చేస్తోన్న తల్లి... ఇలా వారి జీవితం ఉన్న వనరులతో ఆనందంగా గడుపుతోంది. కాలానికి కన్నుకుట్టిందో ఏమో ఆ కుంటుంబంలోని పెద్ద కూతురు ప్రమాదవశాత్తు ఇంట్లో జారిపడి తీవ్ర అనారోగ్యానికి గురైంది. నెలకు ఎనిమిది వేల రూపాయల వేతనంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ఆ తండ్రి, కూతురు చికిత్స కోసం అక్కడా ఇక్కడా చేసి లక్షల రూపాయలు ఖర్చు చేశారు. అయినా ఆమె ఆరోగ్యం ఇంకా కుదుటపడకపోగా, రోజుకు 18 వేల రూపాయల వ్యయంతో చికిత్సనందించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో చేతిలో చిల్లిగవ్వ లేక, ఏం చేయాలో దిక్కుతోచని ఆ కుటుంబం మనసున్న మారాజులెవరైనా ఆదుకోకపోతారా..? అని ఎదురుచూస్తున్నారు...
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీకి చెందిన మర్రి శ్రీనివాస్రూప దంపతులకు ఇద్దరు కూతుర్లు. పెద్ద కూతురు శ్రావణి తిమ్మాపూర్లోని జ్యోతిష్మతి కళాశాలలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సం చదువుతోంది. గత నెల పదవ తేదీన ఇంట్లోని బాత్ రూంలో కాలు జారి పడ్డ ఆమెకు తలకు దెబ్బతగిలి ఫిట్స్ వచ్చాయి. తక్షణమే నగరంలోని ఆస్పత్రిలో చేర్పించిన కుటుంబ సభ్యులు, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని యశోదా ఆస్పత్రికి ఆమెను తరలించారు. ఆమె చికిత్స కోసం తెలిసిన వారి నుంచి బాకీలు తెచ్చి ఇప్పటికే 12 లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేశారు. అయినా ఆమె మామూలు మనిషి కాకపోవడంతో 29వ తేదీన నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఇప్పుడు ఆ అమ్మాయి వైద్యానికి ప్రతి రోజు 18 వేల రూపాయల వరకు వెచ్చించాల్సి వస్తోంది. కరీంనగర్లో నెలకు ఎనిమిది వేల రూపాయల వేతనంతో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తోన్న శ్రీనివాస్కు ఆస్పత్రి డబ్బులు చెల్లించే ఆర్థిక స్థోమత లేక, కన్నబిడ్డ పరిస్థితిని చూస్తూ భోరున విలపిస్తున్నాడు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తన కూతురుని ప్రాణాపాయ పరిస్థితుల నుంచి రక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సహృదయం కలిగిన మహనీయులు దయ తలిచి బాధితురాలి తల్లి రూప సెల్ నంబర్ 81255 53242 కు గానీ, కలెక్టర్ కాంప్లెక్స్ లోని ఎస్బిఐ బ్యాంకు ఐఎఫ్ఎస్సి నంబరు: ఎస్బిఐ 0020606 అకౌంటు నంబరు 62024971270కు గానీ సహాయాన్ని అందించి తమ కూతురును ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## ఆకలి చావులు,ఆత్మహత్యలులేని రాష్ట్రమే కేసీఆర్ లక్ష్యం

### -సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ నంబర్వన్

### -రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని,ఫిబ్రవరి20(మనంన్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఆకలి చావులు, ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది సీఎం కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ,మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్లో ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్లతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరంగా శ్రమిస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే పట్టణ ప్రగతి నిధులను ఏర్పాటు చేసి, పట్టణాలను విస్తృతంగా అభివృద్ధి పరుస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో నిధులను కేటాయించకుండా పట్టణాలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నాయన్నారు. కేసీఆర్ ప్రత్యేక దృష్టితోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి పథంలో ఎటువంట దూసుకుపోతుందన్నారు. పట్టణ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండడానికి పట్టణ ప్రగతి నిధులకు ప్రతినెల కోటి రూపాయలను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు సుమారుగా 35కోట్ల ద్వారా అభివృద్ధి పనులు జరిగాయని, అదేవిధంగా వివిధ నిదుల ద్వారా కూడా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రామగుండం ప్రాంతంలో కాలుష్యం ఎక్కువగా ఉందని, స్థానిక పరిశ్రమలు చొరవ తీసుకొని మొక్క లను విరివిగా నాటాలని సూచించారు. పర్యావరణంపై స్థానిక సింగరేణి, ఎన్టిపీసీ, ఆర్ఎఫ్సీఎల్ తదితర సంస్థలు ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



ఖమ్మం, ఫిబ్రవరి 20 (మనం బ్యూరో) :
ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయల భవన సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ''గ్రీవెన్స్ డే'' లో పలు సమస్యలకు సంబంధించి అర్జిదారుల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలకై ఆదేశించారు. మంగాపురం గ్రామంకు చెందిన గుగ్గులోతు భేఖరే తన భర్త మరణించారని, తన కుమారుడు తనను చూడటం లేదని తన ఎకరం భూమిని తన పేరున మార్పుచేసి ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించడం జరిగింది. రఘునాథపాలెంకు చెందిన గాజుల వెంకటేశ్వర్లు తనకు ఆసరా పెన్షన్ మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సూచించారు. మధిర మండలం అంబారుపేటకు చెందిన రేపాకుల శ్రీలక్ష్మి తన భర్త విష్ణుకుమార్ పేరున నేలకొండపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెం.1173, 1171 లో ప్లాట్ నెం.47, విస్తీర్ణం193.33 చదరపు గజములు కొనుగోలు చేయడం జరిగిందని, తేది.15ఋ9ఋ2019న మరణించినారని తమ అత్త, మామలు కలిసి తనకు తెలియకుండా ఖమ్మం నివాసి ఆయిన ఈదు ప్రసాదుకు రిజిస్ట్రరు చేసినారు అట్టి రిజిస్ట్రేషన్ను రద్దుపరిచి తను తన కుమారుడు రేపాకుల విష్వంత్రాజ్ పేరున మార్పు చేయగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ చేసి తగు చర్యకై జిల్లా రిజిస్ట్రార్ను కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లి మండలం అయ్యగారిపేటకు చెందిన బోయపాటి లలితకుమారి ధరణిపోర్టల్లో మిస్సింగ్ సర్వేనెం.123/ఉ/అ/1, దరఖాస్తు చేయడం జరిగిందని అట్టి సమస్యను పరిష్కరించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యకై కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. మధిర మండలం మాటూరు గ్రామంకు చెందిన మోదుగు దానియేలు మాటూరు గ్రామ రెవెన్యూలో సర్వేనెం.955లో గల ఎ0ఋ20 కుంటల భూమిని 20 సంవత్సరంల నుండి సాగు చేసుకోవడం జరిగిందని అట్టి భూమి తన స్వాధినంలో సాగులో ఉందని అట్టి భూమిని తన పేరున నమోదు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలకై మధిర తహశీల్దారును ఆదేశించారు. ఖమ్మం నగరం 1వ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన గుర్రం వెంకటరామయ్య తన తండ్రి గుర్రం భాస్కరయ్య, వారి అన్నగారు గుర్రం రామయ్య, తమ్ముడు గుర్రం నర్సయ్య ముగ్గురి పేరుమీద ఖమ్మం అర్బన్ రెవెన్యూ మల్లెమడుగు రెవెన్యూ గ్రామం 413/అ1 సర్వేనెంబర్లో 8 ఎకరాల 4 కుంటల భూమి జాయింట్ పట్టాగా కలదని, ప్రస్తుతం రికార్డులో గుర్రం నర్సయ్య ఒక్కరి పేరున నమోదు కావడం జరిగిందని అట్టి సమస్యను పరిష్కరించి అట్టి 8 ఎకరముల 4 కుంటల భూమిని ముగ్గురికి సమభాగములుగా నమోదు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై అర్బన్ తహశీల్దారును ఆదేశించారు. కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంకు చెందిన తడికమళ్ళ నాగేశ్వరరావు, స్వాతి దంపతులకు ఇద్దరు అంగవైకల్యం కలిగిన పిల్లలకు దివ్యాంగుల పింఛను, దళితబంధు పథకం మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష,జిల్లా స్థాయి అధికారులు తదితరులు గ్రీవెన్స్ డే లో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కె. శశాంక



మహబూబాబాద్, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి): ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారించే విధంగా చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక సంబంధిత అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్(స్థానిక సంస్థలు), అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్(రెవెన్యూ), సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణిలో అనేక సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని, ఇప్పటివరకు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల యొక్క స్థితిని తెలుపాలని అధికారులను శాఖల వారీగా నివేదికలను తెప్పించుకుని సమాధానం తెలుపవలెనని, ఒకే సమస్యపైన దరఖాస్తులు పునరావృతం కాకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని గాంధీపురానికి చెందిన డొాగరి అంజయ్య తన భార్య అనారోగ్యంతో చనిపోవడంతో తన భార్య పేరున గల 235/1/ఎ/1/13/3లోని 1.23 ఎకరాల విస్తీర్ణం గల భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు స్లాట్ బుక్ చేసుకోవడం జరిగిందని కానీ సాంకేతిక సమస్యల వలన రిజిస్ట్రేషన్ కావడం లేదని అట్టి స్లాట్ ను రద్దు రిజిస్ట్రేషన్ అయ్యే అవకాశం కల్పించాలని కోరారు.కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన భవానీ గడ్డ తండా నివాసానికి చెందిన గిరిజనులు తమ భూములు నాగారం బీట్ పరిధిలో గల 1125/1 సర్వే లో ఉన్నవని అట్టి భూమి సర్వే నెంబర్ రెండు జిల్లాల పరిధిలో ఉన్నదని, రెండు జిల్లాలో దరఖాస్తు సమర్పించుకున్నప్పటికి కంప్యూటర్ లో తప్పుడు ధ్రువపత్రాలు అనితిరస్కరించబడుతున్నదని, బ్రతుకు దెరువుకు ఆధారొాగా ఉన్న తమ భూమిని సరిచేసి మా భూములకు హక్కు పత్రాలు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.గార్ల మండలం పుల్లూరు గ్రామ పంచాయతీ పీక్లా తండాకు చెందిన భూక్యా రేణుక తన భర్త ఇండో టిబెటాన్ బోర్డర్ ఫోర్స్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు ప్రమాదవశాత్తు మరణించడం జరిగినదని, మాది కులాంతర వివాహం ముగ్గురు పిల్లలు, వృద్ధులైన అత్తమామలు ఉన్నారని వారిని పోషించుకునేందుకు సైనిక అమరవీరుల కుటుంబాలను ఆదుకునే ప్రక్రియలో భాగంగా తన విద్యార్హతలకు తగిన ఉద్యోగము, వ్యవసాయ భూమిని,గార్ల మండలంలో ప్రభుత్వ నివేశన స్థలం కేటాయించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కురవి మండలానికి చెందిన ఎడబోయిన రమణ మండలంలోని చెరువు నుండి వచ్చే కాలువ నీటిని ఇతర వ్యక్తులు అక్రమంగా మోటర్ల ద్వారా మరొక బావికి తరలిస్తున్నారని కాలువ క్రింద ఉన్న మా భూములకు నీరు అందక నష్టం జరిగి పంటలు ఎండుతున్నాయని, ప్రశ్నించిన మా పై బెదిరింపులకు పాల్పడుతున్నారని సమస్య పరిష్కారానికై తగు న్యాయం చేయాలని కోరారు.కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ముదురుకోళ్ల జ్యోతి గత కొన్నిసంవత్స రాలుగా బ్రతుకు దెరువుకు పూసల భేరం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని బిసి కార్పొరేషన్ ద్వారా లోన్ మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు.గ్రీవిన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల ప్రత్యేక అవగాహన తరగతులు పదవ తరగతి ఉన్న ప్రతీ పాఠశాలలు ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు సాయంత్రం 4.30 నుండి 5.30 వరకు నిర్వహించాలని అందుకు రాష్ట్ర విద్యా శాఖ ఒక్కో విద్యార్థికి ఒక్క రోజుకు 15 రూపాయలను స్నాక్స్ కొరకు కేటాయిస్తుందని అది అమలు జరిగే విధంగా చూసుకోవాలని అన్నారు. ఆదేవిదంగా ప్రత్యేక అధికా రులు హరితహారం మండలాల, గ్రామాల వారీగా హరితహారం మొక్కలపై, నర్సరీలపై, జిలాలోని హాస్టళ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కురవి మహాశివరాత్రి జాతర ఉత్సవాలను సజావుగా నిర్వహించినందుకు జిల్లా అధికారులను అభినందించారు.ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన ( 89 ) దరఖా స్తులను పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# కొత్తగూడెం ఐడిఓసి కార్యాలయంలో బయోమెట్రిక్ అమలు

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి) : ఐడిఓసి కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సోమవారం ఐడిఓస్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండిసమస్యల దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి హామీ మేరకు పాల్వంచ, మణుగూరు మున్సిపార్టీలలో చేపట్టనున్న పనులపై ప్రతిపాదనలు ఇవ్వాలని చెప్పారు. పాల్వంచలోని చింతలచెరువును టూరిస్టు ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు కార్యాచరణలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. చింతలచెరువు బ్యూటిఫుల్ పిక్నిక్ స్పాట్ కావాలని, పాల్వంచకు ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తయారు చేయుటకు ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కార స్వభావాన్ని పోర్టర్లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు ... పాల్వంచ మండలం, రంగాపురం గ్రామపంచాయతీకి చెందిన బానోత్ బోజ్య రంగాపురం రెవిన్యూ నందు సర్వే నెం. 3/1లో 4 ఎకరాల భూమి ఉన్నదని, వారసత్వంగా ఆ భూమిని తన కుమారుడు బానోత్ వలమాకు వాటాగా ఇచ్చానని, ఆ భూమిని అతని పేరుమీదకు మార్చి సర్వహక్కులు కల్పించడంతో పాటు రైతుబంధు వచ్చే విధంగాచర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన ఆయన తగు చర్యలు నిమిత్తం ధరణి కో ఆర్డినేటర్కు ఎండార్స్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన టి నాగేశ్వరి పాల్వంచలోని కెఎస్ఆర్ కళాశాలలో ఫార్మా డిలో ఉచితసీట్ వచ్చిందని, తదుపరి జరిగిన కౌన్సిలింగ్ తనకు యంఎస్ఆర్ వైద్య కళాశాలలో బిహెచ్ఎంఎస్ సీటువచ్చిందని, ఒరిజనల్ సర్టిఫికేట్లు కావాలని కెఎల్అర్ కళాశాలలో దరఖాస్తు చేయగా లక్షా 50 వేల రూపాయలుచెల్లించాలని చెప్తున్నారని, నిరుపేద కుటుంబానికి చెందిన నేను అంత ఫీజు చెల్లించే స్థితిలో లేనని, కావున తన ఒరిజినల్ సర్టిఫికేట్లు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన ఆయన తగు చర్యలు నిమిత్తం పాల్వంచ తహసిల్దార్కు ఎండార్స్ చేశారు. చంద్రుగొండ మండలం, తిప్పనపల్లి గ్రామానికి చెందిన కళ్లెం అనంతరాములు 10 సంవత్సరాల నుండి అక్కడే నివాసం ఉంటున్నానని, తనకు తెల్ల రేషన్కార్డు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలునిమిత్తం జిల్లా పౌర సరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు. మణుగూరు మున్సిపాల్టీ, ఆదర్శనగర్కు చెందిన తమ్మిశెట్టి దుర్గ సిసి రేకులతో ఇల్లు నిర్మించుకున్నామని, ఆ ఇంటికి ఇంటి నెంబర్ కేటాయించాలని మున్సిపార్టీలో దరఖాస్తు చేశామని, ఇంతవరకు ఇంటినెంబర్ కేటాయించలేదని, కావున తనకు ఇంటినెంబర్ కేటాయించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం మున్సిపల్ కమిషనర్కు ఎండార్స్ చేశారు. అశ్వారావుపేట మండలం, గ్రామానికి చెందిన మంపాటి రవి అశ్వారావుపేట రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 911లో 4 ఎకరాలు సాగు చేస్తున్నానని, ఆ భూమికి పట్టా మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం ఆర్ఓఎఫ్ ఆర్ డిటి భద్రాచలంకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న కోర్టు భవనాన్ని పరిశీలించిన సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

### - మధిర పట్టణం చాలా చారిత్రాత్మకమైన పట్టణం

### - పత్రికా విలేకరుల సమావేశంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క



మధిర టౌన్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): పురాతన కట్టడం శిథిల వ్యవస్థకు చేరిన కోర్టు భవనమును సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సోమవారం పరిశీలించారు .ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ హైద్రాబాద్ రాష్ట్ర స్వాతంత్ర్యం కోసం పోరాటానికి చేయూత అందించిన ప్రాంతం మధిర,నాడు హైదరాబాద్ రాష్ట్రం స్వాతంత్ర్యం కోసం పోరాటం చేస్తున్న రోజుల్లో సర్దార్ జమలాపురం కేశవరావు నాయకత్వంలో,హైద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఉన్న స్వామి రామానంద తీర్థ నిజాం నవాబ్ రజాకార్ల తో పోరాటం చేస్తున్న సమయంలో గాయాలు, అయిన వారికి ఇక్కడ శిబిరాలు ఏర్పాటు చేసి వారికి అండగా ఉండి మరలా వారిని పోరాటానికి సన్నద్ధం చేసిన ప్రాంతం ఇది అని,ఇలాంటి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందాలి అన్నదే నా కోరిక,నా ప్రయత్నం ఇలాంటి ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం దానికి తోడుగా విద్య,పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందితే మధిర ప్రాంతానికి తిరుగుండదు.విద్య అభివృద్ధి లో భాగంగా మనం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల,రెగ్యులర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అలాగే జేఎన్టీయూ లాంటి కలశాల కూడా ఒకటి కావాలని కోరడం జరిగింది అని అందుకు నా ప్రయత్నం చేస్తాను.గతంలో అనేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసుకున్నాం, అలాగే కస్తూరిబా లాంటి రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా ఏర్పాటు చేసుకున్నాం వాటికి అనుబంధంగా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి అని,మారుతున్న పారిశ్రామిక,ఆధునిక అవసరాలకు అనుగుణంగా సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాలతో ఆ డిగ్రీ కలశాల ఉండాలి అని ప్రయత్నం చేస్తున్నా అని అన్నారు. అలాగే ఇండస్ట్రియల్ పార్క్ పెట్టాలని కూడా ప్రయత్నం ఉన్నది, మొదట నుండి చెప్పేది మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ అవసరం తద్వారా పట్టణం పరిశుభ్రంగా,దోమల బెడద,పందుల బెడద లేకుండా ఉంటుంది.దానికోసం మొన్న అసెంబ్లీలో మాట్లాడాను,అందుకు కృషి చేస్తాను అని,మధిర లో ప్రవేశించడానికి అలాగే బయటకు వెళ్ళడానికి ఒక్కటే రహదారి ఉన్నది.అందువలనే మధిర విస్తరణ కూడా వేగవంతంగా జరగడంలేదు అందుకు అనుగుణంగా సమాం తరంగా రహదారులు అభివృద్ధి చేయాలి.తగు ప్రణాళికల అందుకు సిద్ధంగా ఉన్నాయి.ఇందిరా డైరీ ఏర్పాటు కూడా అవసరం వ్యవసాయ ఆధారిత పరిశ్రమ కు సంబంధించి ఇందిరా డైరీ లో అందర్నీ భాగస్వాములు చేసి ఇది ఏర్పాటు చేయాలని ఆలోచనా అందుకు కూడా నా ప్రయత్నం చేస్తాను అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తెలియజేశారు.

## ప్రతి దరఖాస్తును పరిష్కరించే దిశగా చర్యలు

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



కుమ్రంభీం అసిఫాబాద్, ఫిబ్రవరి 20(మనంన్యూస్)ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్ పాయితో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని కైరి గ్రామపంచాయతీలు క్షేత్ర సహాయకులుగా పనిచేస్తున్న గిత్తె తులసీరామ్ తన దరఖాస్తులో సాంకేతిక కారణాల వలన తన పేరు ఎం. సి. సి. లో రాకపోవడంతో ఇక్కడ క్షేత్ర సహాయకుని పోస్టు ఖాళీగా చూపిస్తుందని, ఎం. సి. సి. లో తన పేరు వచ్చేలా చూడాలని కోరారు. కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ చెందిన సునీల్ సన తనకు వారసత్వంగా సంక్రమించిన భూమిని ఆన్లైన్లో నమోదు చేసి తనకు నూతనకు నూతన పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. వాంకిడి మండలం కమానగూడ గ్రామపంచాయతీకి చెందిన గిరిజన రైతులు తాము గత ఏండ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్నామని, తాము కాస్తు చేస్తున్నట్లుగా ఆన్లైన్లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నామని, ఈ విషయమై పరిశీలించి ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసి, భూములకు కొలతలు చేయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం పసికం గ్రామానికి చెందిన డోగ్రి శాంతాబాయి నిరుపేద రాలిని అయిన తనకు ప్రభుత్వము భూమిని మంజూరు చేయగా సాగు చేసుకుంటున్నానని, ఇట్టి భూమి వివరాలను ధరణి లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ (టి) మండలం ఇటిక్యాల పహాడ్ తమ గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమం క్రింద పాఠశాల భవనము మంజూరు నిర్మాణము తుది దశలో అటవీ శాఖ అధికారులు అభ్యంతరం తెలిపారని, ఈ విషయమై విచారణ జరిపి తమ గ్రామానికి పాఠశాల అందించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. కాగజ్ నగర్ మండల కేంద్రానికి చెందిన మోతే పోశం వృద్ధుడిని అయిన తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం నజురుల్ నగర్ గ్రామానికి చెందిన కమల మండల్ తన భర్త రైతుబంధు సామూహిక జీవిత పథకంలో చేరి ఇటీవల మరణించారని, తనకు బీమా సొమ్ము మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన కమ్మరి కమల తన పాత పట్టాదారు పాసుపుస్తకం నందు తనకు గల భూమిని నూతన పట్టాదారు పాసుపుస్తకం లో నమోదు చేయలేదని, దీనిని సవరించి ధరణి ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామానికి చెందిన సుందరబాయి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులపై ఎప్పటికప్పుడు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వర్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సహకరిస్తా

- వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్
- తక్షణమే రూ 5 లక్షల విడుదలకు హామీ

వరంగల్, ఫిబ్రవరి 20, మనం ప్రతినిధి: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అభివద్ధికి సహకరిస్తానని వరంగల్ పార్లమెంట్ సభ్యుడు పసునూరి దయాకర్ హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా తన ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ 5 లక్షలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు ఎంపీ దయాకర్ ను సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ కి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అభివద్ధికి సహకరించాలని ఎంపీ దయాకర్‌ను కోరారు. అలాగే గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులందరి చిరకాల కోరికైన ఇండ్ల స్థలాలను ప్రభుత్వం నుంచి ఇప్పించేందుకు ఎంపీ కషిచేయాలన్నారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో ఎంఓయూ పూర్తయిన బిఎస్ఎన్ఎల్ టవర్ ను తొలగించి, కొత్త భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా ఎంపీ ని అధ్యక్షుడు వేముల నాగరాజు కోరారు. ఈ సందర్భంగా ఎంపీ దయాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర గొప్పదన్నారు జర్నలిస్టుల సమస్యలపై తనకు అవగాహన ఉందని, తాను సాధారణ స్థాయి నుంచి రెండు సార్లు పార్లమెంట్ సభ్యుడైయ్యేందుకు జర్నలిస్టుల సహకారం చాలా ఉందన్నారు. వరంగల్ ప్రెస్ క్లబ్ మౌలిక అవసరాలకు వినియోగించుకునేందుకు తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ 5 లక్షలు తక్షణమే విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రెస్ క్లబ్ అదనపు భవన నిర్మాణానికి, అభివధికి తన వంతు సాయంగా ప్రతీ సంవత్సరం రూ 5 లక్షలు ఎంపీ ల్యాడ్స్ నుంచి విడుదల చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే, ప్రెస్ క్లబ్ ఆవరణలో ఎంఓయూ పూర్తయిన బిఎస్ఎన్ఎల్ టవర్ ను వెంటనే తొలగించాలని బిఎస్ఎన్ఎల్ జీఎం కు ఫోన్ ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ వైఎస్ ప్రెసిడెంట్లు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, అల్లం రాజేశ్ వర్మ, యాంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీశ్, దొమ్మాటి శ్రీకాంత్, నయీంపాష, కమటం వేణుగోపాల్, మంచాల రాజు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమంలో వినతుల స్వీకరణ



వరంగల్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమన్ని పురస్కరించుకొని ప్రజల నుండి వినతులను వరంగల్ కలెక్టర్ బి గోపి స్వీకరించారు. జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమంలో నగర ప్రజల నుండి వినతులు బల్దియా కమీషనర్ ప్రావీణ్య, వింగ్ అధికారులు స్వీకరించారు. హనుమకొండ జిల్లా హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమన్ని పురస్కరించుకొని ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ స్వీకరించారు.

## మతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి



పర్వతగిరి, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : పర్వతగిరి మండలం చెరువుకొమ్ము తండకి చెందిన దరావత్ వెంకన్న, దరావత్ అనిల్, పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మెరుగు ఐలయ్య, నాగుల వీరయ్య, మామిండ్లపల్లి అనసూర్య ఇటీవల మతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఎమ్మెల్యే వెంట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జనగామ జిల్లా ఆర్టీఐ కన్వీనర్‌గా మసూద్ నియామకం



బచ్చన్నపేట, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : మండలంలోని అలింపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ మసూద్ ను జనగామ జిల్లా ఆర్టీఐ కన్వీనర్ గా నియమించినట్లు ఆర్టిఐ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జి ముత్తు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మసూద్ మాట్లాడుతూ నా నియామకానికి కషి చేసిన డాక్టర్ కూడెల్లి ప్రవీణ్ కుమార్ కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ కూడా సమాచార హక్కు చట్టం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా కావలసిన సమాచారాన్ని అధికారుల నుండి ఏ విధంగా తీసుకోవాలో అని తెలుసుకుంటూ దానిలో జరిగే అన్యాయాన్ని ప్రశ్నించే విధంగా ఉండాలని అన్నారు.

## ప్రతి ఒక్కరు కంటి వెలుగును వినియోగించుకోవాలి



బచ్చన్నపేట, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని జనగామ జిల్లా రైతు బందు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి కోరారు. సోమవారం మండలంలోని ఇటికాలపల్లి గ్రామంలో నిర్భహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించిన ఇర్రి రమణారెడ్డి పై విదంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి తో పాటు బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి రజిత వెంకట్ రెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఆన్‌లైన్ ద్వారా పోస్టల్ ఖాతాలు

నర్మెట్ట, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : ఆన్‌లైన్ ద్వారా పోస్టల్ ఖాతాలు తెచ్చుకునే అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మూల రమాదేవి అన్నారు వివిధ పథకాలతో ప్రజలకు సేవలందిస్తున్న తపాలా శాఖ మహా మహిళాలో భాగంగా ఈనెల 24 వరకు అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు నమోదు చేసుకుంటే పోస్ట్‌మాన్ ఇంటి వద్దకే వచ్చి ఖాతాలను ప్రారంభిస్తాడని తెలిపారు ఇప్పటికే అకౌంట్ కలిగి ఉన్న ఖాతాదారులు ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా సేవలను పొందవచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

# అటకెక్కిన హామీలు....అప్పుల ఊబిలో ప్రభుత్వం



- మాటల గారడితో నడుస్తున్న బీఅర్ ఎస్ ప్రభుత్వం

నర్సంపేట ,ఫిబ్రవరి 20, మనం న్యూస్ : గత ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయక అటకెక్కిచ్చారని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎద్దేవ చేశారు. ఈ సందర్భంగా ఎఐసిసి సభ్యులు మాట్లాడుతూ హాత్ సే హాత్ హాత్ సే జోడొ కార్యక్రమంలో భాగంగా ఖానాపురం మండలంలోని రాగంపేట్, కొత్తూరు, రంగాపురం గ్రామాలలో పాదయాత్ర నిర్వహించామని తెలిపారు. పాదయాత్రలో భాగంగా గ్రామాలలో కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగలంటు నోటిఫికేషన్లు వేస్తూ భర్తీ చేయకుండా ఉరిస్తున్నారని నిరుద్యోగులు తెలియజేశారని అన్నారు. బిఅరెస్ ప్రభుత్వం కేవలం ఉద్యోగాలే కాకుండా గత ఎన్నికలలో ఇచ్చిన హామీలలో రైతుల రుణమాఫీ, నిరుద్యోగ భతి, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఏమాయే సింగిల్ రూమ్ కూడా కట్టివ్వలేని ప్రభుత్వమును బొంద పెట్టాలన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అటకెక్కించి మళ్ళీ ఇళ్లు కట్టుకున్నవారికి 3 లక్షలు ఇస్తాము, గిరిజన బంధు ఇస్తాము అని గారడి మాటలు చెప్పుతున్నారని అన్నారు. ఇటీవల సీసీ రోడ్డు మరమ్మతులు చేస్తున్నారు ఆ డబ్బులు ఎక్కడివి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ఏర్పటూ చేసి ఈరోజు వరకు కూడా అమలు చేస్తూ వాటి ద్వారా వచ్చి నిధులతోనే నిర్మాణం చేపట్టుతున్నారన్నారు అంతేకాని బిఆర్ఎస్ ప్రభుత్వ నిధులు కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కట్టుకున్న వారికి ఇందిరమ్మ ఇళ్ళు, రైతులకు రుణమాఫీ మరెన్నో పథకాలు చేపట్టి ప్రజల అభివద్ధి కోరుకుందన్నారు. బిఅరెస్ ప్రభుత్వం అభివద్ధి చేయక తెలంగాణ ను అప్పుల కుంపటిగా మార్చారన్నారు. ఇకనైనా ఇందిరమ్మ రాజ్యం వచ్చేలా ప్రజలు పట్టుదలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శాఖమురి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, జిల్లా, మండల, గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# జెడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేసి సంపత్ రెడ్డి

- తన చిత్తశుద్ధి నీరుపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్
- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సతీష్



స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సంపత్ రెడ్డి మీద వస్తున్న ఆరోపణలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే తన పదవికి రాజీనామా చేసి సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి కొలిపాక సతీష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుండి సొంత పార్టీ నాయకులే ఆయన పైన చేస్తున్న భూ దందా, డబ్బుల వసూళ్లు పైన నియోజకవర్గంలో ఆయనపై తీవ్ర వ్యతిరేకత వస్తున్నదని ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులు అవినీతిని వారు బయట పెట్టడం కాంగ్రెస్ పార్టీ నాయకులుగా మేము దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని లేకుంటే అవినీతి ఆరోపణలు నిజమవుతాయనిస్తున్నారు ముఖ్యంగా ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారు భూ దందా లూ ఉద్యోగస్తుల నుండి బదిలీల విషయంలో డబ్బులు వసూలు గతంలో జెడ్పీ చైర్మన్ ఇబ్బందుల వల్ల వెరే ప్రాంతాలకు వెళ్ళిపోయారు కొందరు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను బ్రోకర్లు గా పెట్టుకొని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారు అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొందరు అధికారులను బెదిరించాడని బూతు పురాణాలు ప్రతి పనిలో కమిషన్లు తీసుకోవడం అధికార పార్టీ జెడ్పీ చైర్మన్ పదవిలో, పార్టీ జిల్లా అధ్యక్షుడు పదవిలో ఉండి ఎన్ని అక్రమలైన చేయొచ్చా దీనికి కెసిఆర్ కేటీఆర్ సమాధానం చెప్పాలి నియోజక వర్గం రాష్ట్రంలో అభివద్ధిలో 4 వ స్థానం ఉందని చెప్పుకోవడం సిగ్గుచేటు అవినీతిలో మాత్రం మొదటి స్థానం ఉందని తెలంగాణ రాష్ట్రంలో అభివద్ధి కంటే అవినీతి రాజ్యం నడుస్తుంది నియోజవర్గంలో అభివద్ధి పనులు ప్రజా సమస్యల పరిష్కారం కోసంగాకుండా గ్రూపు రాజకీయాలు చేస్తున్నారు. వారి బలాబలాలు నిరూపించుకుంటున్నారు ఇద్దరు మాజీ ఉప ముఖ్యమంత్రి పదవులు ఒకరు జెడ్పీ చైర్మన్ మరొకరు ఎమ్మెల్సీ 4 గురు ఉన్నతమైన పదవుల్లో ఎమ్మెల్యే ఇద్దరు ఎమ్మెల్సీ ఇంకొకరు జెడ్పీ చైర్మన్ పదవుల్లో ఉంటు భూ దందాలు సెటిల్మెంట్. పర్సంటేజ్. పైన ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని తెలుపుతూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా తిరుపతి, కొరుకొప్పుల మధు, నిల రాకేష్, మామిండ్ల శ్రీనివాస్, జంపాల శ్రీనివాస్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు

# నియంత పాలనకు చరమగీతం పాడాలి



- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సరికొండ విద్యాసాగర్

నర్మెట్ట, ఫిబ్రవరి 20, మనం న్యూస్: తెలంగాణలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సరికొండ విద్యాసాగర్ రెడ్డి పిలుపునిచ్చారు ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్‌లో భాగంగా మండలంలోని ఖండమైనగూడెం, మచ్చుపహాడ్ లలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు మహిళల ఆత్మగౌరవం కాపాడే దిశగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బిజెపి ప్రభుత్వం ప్రతి ఇంటికి మరుగుదొడ్లను మంజూరు చేసిందని పేద మహిళలకు ఉచితంగా గ్యాస్ అందించిందని, ఆడపిల్లల అభివద్ధి కోసం సుకన్య లాంటి వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. మూతపడ్డ రామగుండం యూరియా ఉత్పత్తి కేంద్రాన్ని తిరిగి ప్రారంభించి జాతికి అంకితం చేసిన ఘనత ప్రధాని మోడీ దేనిని తెలిపారు రైతులకు ఏడాదికి 6000 వారి ఖాతాల్లో జమచేస్తూ ఉండడంతో పాటు కరోనా సమయాన్ని నుండి ఉచితరేషన్ బియ్యాన్ని అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు, జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్, లింగరాజు బానోత్, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వినతులు స్వీకరించిన బల్దియా కమీషనర్ ప్రావీణ్య



జీడబ్ల్యూఎంసీ, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ ప్రావీణ్య, బల్దియా కు చెందిన వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. సోమవారం నాటి ప్రజావాణిలో మొత్తం 65 ఫిర్యాదులు రాగా, విభాగాల వారిగా ఫిర్యాదులు ఇంజనీరింగ్ విభాగం 14, టౌన్ ప్లానింగ్ విభాగం 33, పన్నుల విభాగం 08, ప్రజారోగ్యం, శానిటేషన్ విభాగం 07, నీటి సరఫరా విభాగం 03 వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఎస్ఈ లు కష్ణా రావు, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా జ్ఞానేశ్వర్, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమీషనర్లు అనిసూర్ రషీద్, శ్రీనివాస్ రెడ్డి, బయలజిస్ట్ మాధవ రెడ్డి, ఎంహెచ్ఓ డా రాజేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నేరవేర్చలేని అసమర్ధత ప్రభుత్వం బీఆర్ఎస్



లింగాల ఘనపురం, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల జీవితాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ చెలగటం ఆడుతున్నాడని బీజేపీ మండల అధ్యక్షుడు గొరిగే సంపత్ అన్నారు. మండలంలోని మందోనిగూడెం గ్రామంలో మండల అధ్యక్షుడు గొరిగే సంపత్ సమక్షంలో మందోనిగూడెం గ్రామంలో వివిధ పార్టీల నుండి బిజెపిలో పెద్ద సంఖ్యలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎదునూరి నాగరాజు, బీజేవైఎం నాయకులు విజయ్, గణేష్, బిజెపి నాయకులు ఊదేరా శీను, దేవరబోయిన కనకరాజు, పురుమా ఉప్పలయ్య, దేవరబోయిన శీను, ఊదేరా సత్యం, భాస్కర్, చంద్రయ్య, స్వామి, సత్యం, వెంకటయ్య, నరేష్, కనకయ్య, ఉప్పలయ్య, నాగరాజు, శ్రీరామ్, నరసింహులు, శ్రావణ్, యాదగిరి, రాజు, నరేష్, గణేష్, మధు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా ఉడుత సాంబయ్య



భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా నూతన అధ్యక్షుడిగా ఉడుత సాంబయ్యను ఎన్నుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలోని వివేకానంద ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ట్రస్మా జిల్లా ఎన్నికలను నిర్వహించారు. జిల్లా సర్వసభ్య సమావేశంలో పరిశీలకులు నాగుల దేవేందర్ రెడ్డి, చీర్ల శ్రీనివాసరెడ్డి సమక్షంలో కరస్పాండెంట్ లు నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ అధ్యక్షులుగా ఉడత సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా వీరమనేని సంపత్ రావు, కోశాధికారిగా నూకల శ్రీనివాస్ రావు,ఉపాధ్యక్షుడిగా జనగామ కార్తీక్ రావు,సంయుక్త కార్యదర్శిగా కటకం రాజు, ఈసీ మెంబర్లుగా ఎంఎం శశి, మంజుల, హరీష్ , భానుచందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కార్యకర్తకు అండగా బీఆర్ఎస్ పార్టీ



మల్హర్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ మల్హర్ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాజోద్దీన్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం వల్లెంకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పుల్లూరి లింగరావు ప్రమాదవశత్తు మృతి చెందారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ఇన్సూరెన్స్ రూ. 2 లక్షలు మంజూరు కాగా టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ ఆదేశాల మేరకు పుల్లూరి లింగారావు కుటుంబానికి సోమవారం రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తాజొద్దిన్, మండల నాయకులు వాల యాదగిరి రావు, మండల కో ఆప్షన్ సభ్యులు అయూబ్ ఖాన్, ఉప సర్పంచ్ వేముల శ్రీశైలం, మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భాద్రపు సమ్మయ్య, నాయకులు సమ్మిరెడ్డి, లచ్చయ్య, రమేష్, దామెర ముత్తయ్య, పోచయ్య, నాయకులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయండి

- గండ్ర సత్యానారాయణ రావు



మొగుళ్ళపల్లి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రను చేపట్టనున్నారని, ఇట్టి యాత్రను విజయవంతం చేయాలని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సోమవారం రోజు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా, ఆ సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 22 న ఉదయం చిట్యాల మండలం చల్లగరిగె గ్రామం నుండి రేవంత్ రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్ర చేపట్టనున్నారని తెలిపారు. ఈ యాత్ర జూకల్, తిరుమలాపూర్, వెంకట్రావ్ పల్లి(సి), చిట్యాల, ఏలేటి రామయ్య పల్లి, నవాబుపేట మీదుగా మొగుళ్ళపల్లికి చేరుకుని అక్కడి బస్టాండ్ సెంటర్ లో సాయంత్రం 6 గంటలకు పబ్లిక్ కార్నర్ మీటింగ్ ఉంటుందని తెలిపారు. ఈ యాత్రలో ఇంటింటికీ వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ వర్గాలకు జరిగిన లబ్ధి గురించి వివరించి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించి, రాష్ట్రంలో ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి సాధనకై కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడపాక శంకర్, పోలినేని లింగారావు, బండి సుదర్శన్ గౌడ్, మండ రవి, తక్కళ్లపల్లి రాజు, చిలుకూరి దేవేందర్ రెడ్డి, యండి రఫీ, నడిగోటి రాము, క్యాతరాజు రమేష్, నీరటి మహేందర్, యార రవికుమార్, ఒనపాకల ప్రసాద్ లతో పాటు ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గుడిపాడులో రెండో విడత కంటివెలుగు కార్యక్రమం ప్రారంభం



మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: మండలంలోని గుడిపాడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం రోజున స్థానిక సర్పంచ్ పాశం స్వరూప పర్వతాలుతో కలిసి ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జడ్పీటీసీ జోరుక సదయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పిటిసిలు మాట్లాడుతూ కంటి వెలుగు ఒక అద్భుత కార్యక్రమని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శమని, సర్వేంద్రియానం నయనం ప్రధానం, ప్రజల కంటి సమస్యలు తీర్చే చక్కని మార్గం కంటి వెలుగని, అందత్వ రహిత తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమ లక్ష్యం అని మండలంలో దశల వారీగా ప్రతి గ్రామంలో కంటి వెలుగు విజయ వంతం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ నాగరాణి,బి ఆర్ ఎస్ నాయకులు సమ్మయ్య , మహమ్మద్ రఫీ ,రాజు,రమ,ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు బీమా సౌకర్యం

**● జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

వికారాబాద్, ఫిబ్రవరి 20, మనం ప్రతినిధి: అసంఘటిత రంగ కార్మికులందరిని ఈ-శ్రమ్ పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటీత రంగ కార్మికులకు ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా నమోదైన వారికి గుర్తింపు కార్డులు జారీ చేసి ప్రమాదవ శత్తు మృతి చాందినట్లయితే వారి కుటుంబానికి 2.00 లక్షల ఉచిత భీమా కల్పించడం జరుగుతుందన్నారు. ఇంతేగాక ప్రభుత్వము అందించే అన్ని రకాల సామజిక భద్రత, సంక్షేమ పథకాలను వర్తింపజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 85 వేల కార్మికులు మాత్రమే పోర్టల్ లో తమ పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందని, ఇట్టి అవకాశం కార్మికులు అందరు ఉపయోగించు కొనేలా సంబంధిత శాఖలు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ



రంగ సన్నకారు రైతులు, భావన కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, అంగన్వాడీ, బీడీ కార్మికులు ఎక్కువ మొత్తంలో ఈ-శ్రమ్ లో నమోదు అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నమోదు కొరకు ఏలాంటి డబ్బులు అవసరము లేదని, స్థానికంగా ఉండే మీ-సేవా, కామన్ సర్వీస్



సెంటర్లు, ఈశ్రమ్ వెబ్ సైట్ లలో నమోదు చేసుకోవాలన్నారు.ఉ-జుఢి ఆధార్ కార్డుతో పాటు, బ్యాంక్ అకౌంట్ నెంబర్, మొబైల్ నెంబర్ అందించాల్సి ఉంటుందని తెలియజేసినారు. ఇతర వివరములకు 9700112524 శ్రీనివాస్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డి ఆర్ ఓ అశోక్ కుమార్, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డి ఆర్ డి ఓ కృష్ణన్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డీపీవో తరుణ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన వికారాబాద్ జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతా రెడ్డి

**● పెండింగ్‌లో ఉన్న నిధులను మంజూరు చేయాలని వినతి**



వికారాబాద్, ఫిబ్రవరి 20, మనం ప్రతినిధి: వికారాబాద్ జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతా రెడ్డి మంత్రి హరీష్ రావుతో సోమవారం సమావేశం అయ్యారు. జిల్లాకు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల నిధుల కేటాయింపు చేయాలని వికారాబాద్ జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతా రెడ్డి కోరారు. ఉమ్మడి నల్లగొండ జడ్పి చైర్మన్ తో కలిసి భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి హరీష్ రావుతో జడ్పిలకు కేటాయించాల్సిన నిధులపై చర్చించారు.

## రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలి

**● మండల వ్యవసాయాధికారి పద్మావతి**



కోడంగల్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో శ్రీపరమేశ్వర ఫర్టిలైజర్ దుకాణం ను బొంరాస్ పేట్ మండల వ్యవసాయాధికారి పద్మావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణం లోని రిజిస్టర్లు,ఎరువులు పరిశీలించారు. రైతులకు ఈపాస్ ద్వారా నే ఎరువులు ఇవ్వాలని, గవర్నమెంట్ అనుమతి లేని బయోప్రాడకట్స్ మరియు పురుగుల మందులు అమ్మరాదని ఈ సందర్భంగా దుకాణం నిర్వాహకునికి సూచించారు. యాసంగి పంటలకు రైతులకు సరిపడా ఎరువులు అందించాలని, తప్పకుండా బిల్లు ఇవ్వాలన్నారు.ఈకార్యక్రమంలో ఏఈఓ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాదేవ లింగేశ్వర కలశం వేలంలో 50,001రూ కైవసం చేసుకున్న పట్లోళ్ల వీరారెడ్డి

బషీరాబాద్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో జీవన్గి శ్రీ మాహదేవలింగేశ్వర జాతర ఉత్సవాల నాలుగు రోజులుగా సుమారుగా 200 అభిషేకాలు పూజలు చేసినటువంటి కలశం వేలంలో పట్లోళ్ల వీరారెడ్డి 50, 001 రూపాయలకు కైవసం చేసుకోవడం జరిగింది.

## పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు

**● ఓటిపి పాస్వర్డులో ఎవరికీ చెప్పొద్దు**

**● సైబర్ నేరాలపై జాగ్రత్త**

కోటపల్లి, ఫిబ్రవరి 20, (మనం న్యూస్):: రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ఎస్ఐ సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో కోటపల్లి మండల కేంద్రంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ టెక్నాలజీని వాడుకొని నేరగాళ్ళు ప్రజల డబ్బులు దోచుకుంటున్నారని, వాట్సప్, ఫేస్బుక్, ఇతర యాప్ లు, లింకులు, ఈమెయిల్స్ తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు విద్యార్థులు యువకులు వారి ఉచ్చులో పడకుండా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు.. అంతే కాకుండా గుర్తుతెలియని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్, ఫేస్బుక్, వాట్సాప్, చాటింగ్‌కు దూరంగా ఉండాలని ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని సూచించారు. అలాగే సైబర్ నేరగాళ్లు కొత్త తరహాలో మోసాలకు పాల్పడుతున్నారు అని విద్యాసంస్థలకు గ్రామాల్లో అవగాహన కల్పిస్తామన్నారు. మొబైల్ కు వచ్చిన లింకులు, మెసేజ్లు చదవకుండా క్లిక్ చేయొద్దని, అనుకోకుండా బ్యాంకు నుండి డబ్బు పోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కి డయల్ చేస్తే సంబంధిత అకౌంట్ ను ఫ్రీజ్ చేస్తారని సూచించారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, నరేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు..



## శాసనమండలి డిప్యూటీ స్పీకర్‌ని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**● అభినందించిన ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**

కోడంగల్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ స్పీకర్ గా ఇటీవల నియమితులైన బండప్రకాశ్ ను సోమవారం కోడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తోపాటు, బిఆర్ ఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు హైదరాబాద్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బండప్రకాశ్ కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తోపాటు, ముదిరాజ్ సంఘం కోడంగల్ అధ్యక్షుడు నర్సిములు, యువజన విభాగం అధ్యక్షుడు బాలరాజు, బొంరాస్ పేట్ మండల అధ్యక్షుడు గుండుగారి తిరుతయ్య, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు ఆశన్న, అధికార ప్రతినిధి ఆంజనేయులు,దౌల్తాబాద్



జడ్పీటీసీ కోట్ల మైపాల్, కోస్గి కౌన్సిలర్ శ్రీనివాస్, కోడంగల్ మండల యూత్ అధ్యక్షుడు మల్లేష్, మాజీ సర్పంచ్ సంతోష్, దౌల్తాబాద్ యూత్ అధ్యక్షుడు నరేందర్, మధు, కృష్ణ, వెంకటేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటలలో అధిక లాభాలు

**● అరటి, వాటర్ మిలన్, బొప్పాయి, తోటలలో అధిక దిగుబడులు**

**● తోటల పెంపకం బలే భాగు**

**● యువ నేత...యువ రైతు రమేష్**

**● కరెంట్‌తో తప్పిన తిప్పలు**

వికారాబాద్, పిబ్రవరి 20, మనం న్యూస్: పండ్ల తోటల పెంపకంతో అధిక లాభాలు సంపాదించవచ్చని యువ నేత యువ రైతు ధారూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపా అధ్యక్షులు తంగేడి పల్లి రమేష్, అంటున్నారు. ఓ వైపు ప్రత్యెక్షంగా రాజకీయాలలో పాల్గొంటూ మరో మరో వైపు వ్యవసాయంపై మక్కువతో వ్యవసాయని ఏమాత్రం విడిచి పెట్టకుండా పండ్ల తోటలు పండిస్తున్నారు, రైతులు ప్రత్యేన్మయ పంటల వైపు దృష్టి సారిస్తే బాగుంటుందని పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ అంటున్నాడు. గతంలో కరెంట్ లేక పండ్ల తోటలు పండించడానికి వీలు లేకుండా ఉండేదని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఇరవై నాలుగు గంటలు కరెంట్ ఇస్తుందని కరెంట్ సమస్య లేదని తనకు ఉన్న తొమ్మిది ఎకరాలలో పండ్ల తోటలు పండీ స్తున్ననాని తెలిపారు,ఒక్క ఎకరంలో బ్లాక్ వాటర్ మిలన్ పండిస్తున్ననాని వాటర్ మిలన్ తోబై రోజులలో చేతికి వస్తుందని ఒక్కొక వాటర్ మిలన్ నాలుగు



నుండి ఐదు కిలోల బరువు వస్తుందని మార్కెట్లో ఒక్క టన్నుకు ఏడు వేయిల రూపాయలు వస్తునాయని ఎకరం భూమిలో ఐదు వేలు చెట్లు పెట్ట వచ్చని ఆయన అన్నారు,పండ్ల తోటల ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని అన్నారు,మిగిలిన భూమిలో అరటి తోట పండిస్తున్నాను అని అన్నారు. మిగిలిన పంటల కంటే పండ్ల తోటలతో లాభాలు వస్తున్నాయని తెలిపారు.

## డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమంతో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నాం

**● వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**

వికారాబాద్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 1 గంట పాటు నిర్వహిస్తున్న డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమానికి ప్రారంభం నుండి రెగ్యులర్‌గా మళ్లీ మళ్లీ పునరావృతం అవుతున్న శానిటేషన్ పారిశుద్ధ్య సమస్యలు, డ్రైనేజీలు పొంగిపొర్లడం, రోడ్లపై గుంతలు, చెత్త బండి రాకపోవడం, లాంటి ఫిర్యాదులు ప్రతివారం రావడంతో, చైర్ పర్సన్ అధ్యక్షతన ప్రతి విభాగంలోని కిందిస్థాయి సిబ్బంది దగ్గర నుండి క్షేత్రస్థాయిలో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి, గతవారం వచ్చిన సమస్యలు మళ్లీ పునరావృత్తం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు.సోమవారం నాడు డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయని, వాటిని కూడా వీలైనంత తొందరగా పరిష్కరించి పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలన కొనసాగిస్తామని తెలిపారు.

**చలివేంద్రాన్ని ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్,**

వేసవికాలం ప్రారంభం కానున్నందున పట్టణానికి వచ్చే ప్రయాణికులు,ప్రజలకు దాహం వేస్తే తాగడానికి మంచినీరు ఏర్పాటు చేయడం అభినందనీయమని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. సోమవారం నాడు విశ్వకర్మ ఐక్యత సేవ సమితి ఆధ్వర్యంలో



ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా వికారాబాద్ పట్టణంలోని రైతు బజార్ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్మన్స్ చాంబర్ వైస్ చైర్ పర్సన్ మరియు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కోహెద వెంకటాచారి, కౌన్సిలర్ శ్రీదేవి, సదానంద్ రెడ్డి, విశ్వకర్మ ఐక్యత సేవ సమితి సభ్యులు, స్థానిక మహిళలు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## కండల వీరుడు జీవన్గి కుస్తీ పోటీలో పైల్వాన్

**● రెండవసారి విజేతగా సిద్దు గుల్బర్గా డిస్టిక్**

**● వెండి కడియం, బహుకరణ**

**● తాండూర్ డీఎస్పీ శేఖర్ గౌడ్**

బషీరాబాద్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: బషీరాబాద్ మండలం లో కర్ణాటక సరిహద్దులో ఉన్న జీవన్గి గ్రామంలో శ్రీ మహా దేవ లింగేశ్వర జాతర ఉత్సవాల సందర్భంగా 37 సంవత్సరాల నుంచి కుస్తీ పోటీలు జరుగుతున్నాయి. కాబట్టి యథావిధిగా ఈ సంవత్సరం కూడా సోమ వారం రోజు కాగ్న నది ఒడ్డున శ్రీమహా దేవ లింగేశ్వర దేవాలయం దగ్గర కాగ్న నదిలో ఇసుక దిమ్మెలోకుస్తీ పోటీలు ప్రారంభమయ్యాయి. 10 సంవత్సరాల బాలుడు నుంచి 35 సంవత్సరాల యువకులు కుస్తీ లో పాల్గొంటూ ఉంటారు. ఇక్కడికి కర్ణాటక రాష్ట్రం నుంచి గుల్బర్గా బీదర్ మహారాష్ట్ర నుంచి కుస్తీ పైల్వాన్ 200 మంది పైగా తరలివచ్చారు తెలంగాణలో వివిధ జిల్లాల నుండి కరణ్ కోట్ చంద్రవంచ జేటుర్ బషీరాబాద్ గంగ్వా ర్ కోర్విచెడ్ మంత ట్టి అల్లాపూర్ నవల్గా మైల్వార్ వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తునయువకులు వచ్చిన వారు కూడా కుస్తీ పోటీలో పాల్గొన్నారు. సుమారుగా 200 జట్లు పైన కుస్తీ పోటీలో తలపడ్డా యి ఆ స్థాయిలో గెలుపొందిన వారికి నగదు అందజేయడం జరిగింది. నువ్వా నేనా అన్నట్టు కండలవీరులు భీకరంగా కుస్తీ పోటీలు లో సిద్దు సచిన్ ఫైనల్ పోటీపడ్డారు వీరిలో సిద్దు గత సంవత్సరం కూడా మొదటి విజేత ఈ సంవత్సరం కూడా వారే మొదటి బహుమతి వెండి కాడెం



గెలుపొందడం జరిగింది వారికి దేవస్థాన కమిటీ వెండి కడియము బహుమతిగా అందజేయడం జరిగింది. కుస్తీ పోటీలో గెలుపొందిన విజేతలకు పోలీసు అధికారులు సన్మాన జీవన్గి కుస్తీ పోటీల నువ్వా నేనా అన్నట్టు హోరాహోరీగా కుస్తీ పోటీలో గెలుపొందిన ప్రథమ విజేతకు గుల్బర్గా డిస్టిక్ సిద్దుకు వెండి కడెం నగదు బహుమానం అందజేశారు మరియ ద్వితీయ స్థానంలో వచ్చిన సచిన్‌కు నగదు రూపాయలు విజేతకు అందజేశారు, తాండూరు డి.ఎస్.పి శేఖర్ గౌడ్ , సీఐ రాంబాబు బషీరాబాద్ ఎస్సై విద్యా చరణ్ రెడ్డి, ఏఎస్ఐ అన్వేష్ రెడ్డి వారికి ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది మరియు ఆలయ కమిటీ వారు పోలీసు అధికారులకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి వీరారెడ్డి మునిందర్ రెడ్డి సోమశేఖర్ రెడ్డి నరేందర్ రెడ్డి మల్ల ప్ప సౌకరి నర్సింలు శ్రీనివాస్ రెడ్డి రాములు పిఈటి జనార్దన్, సుదర్శన్ రెడ్డి జగదీష్ బాలకృష్ణ అంజిలప్ప గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాద్దయ్య 13వ వర్ధంతి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): నేడు తెలంగాణ అమరవీరుడు సర్దార్ సిరిపురం యాద్దయ్య 13వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన..తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త సోమవారం రోజున కొత్తపేట,సరూర్ నగర్ సర్కిల్ సిరిపురం యాద్దయ్య చౌరస్తా దగ్గర తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాద్దయ్య 13వ వర్ధంతి సందర్భంగా తరంగా ఫౌండేషన్ చైర్మన్ సిలివేరు వెంకట్ గౌడ్.. ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్..ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యి... సిరిపురం యాద్దయ్య విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా.. మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సమయంలో 21 ఏళ్ల పసి వయసులో తెలంగాణా సాకారం కోసం భగభగ మండే మంటల్లో ఎర్రటి సూర్యుడిలా తాను జ్వలించి కోట్లాది మంది ఆకాంక్ష అయిన తెలంగాణా సాధన కోసం అమరడైన అమరవీరుడు తమ అమరత్వంతో యావత్ తెలంగాణలో రాష్ట్ర సాధనకై ముందడుగు వేసిన విద్యార్థి... అమరుడు సిరిపురం యాదయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో... వేణు గోపాల్, లోకేష్ , పి. శివకుమార్,నర్సింహ, తాండ్ర శివరాజ్,ఎలుక మల్లేష్ గౌడ్, జగన్, సాయి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## ప్రమాదకరంగా బాక్స్ డ్రైనేజీ పనులు

**● కనీస జాగ్రత్తలు తీసుకొని కాంట్రాక్టర్**

**● అనుకోని సంఘటన జరిగితే ఎవరిది బాధ్యత**



ఎల్బీనగర్, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): లింగోజిగూడ డివిజిన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో జరుగుతున్న బాక్స్ డ్రైనేజీ పనులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా చేపడుతున్నట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అనుకోని సంఘటన జరిగితే ఎవరు బాధ్యతలు తీసుకుంటారని కాలనీ వాసులు వాపోతున్నారు. పనులు దగ్గర ఎలాంటి హెచ్చరిక బోర్డు లేకపోవడం తో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. బాక్స్ డ్రైనేజీ కొరకు తవ్విన కందకాలు నడిరోడ్డుపై ఉండడంతో తవ్విన గుంతల దగ్గర బోర్డులు కానీ హెచ్చరిక రిబ్బన్ కానీ ఏర్పాటు చేయలేదు. ఈ ప్రదేశం వ్యాపార సముదాయాలు ఉండడం వల్ల నిత్యము ట్రక్కులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు తో ఎక్కువగా రద్దీ ఉంటుంది. ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోపోవడం నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బలిదానం మేరకే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు



ఎల్బీనగర్, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా సిరిపురం యాదయ్య అమరవీడు అయ్యారు వారితో పాటు 12 వందలమంది అమరులయ్యారు వారి బలిదానం మేరకే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది ఈరోజు సిరిపురం యాదయ్య గారి జయంతి వేడుకలు కొత్తపేట చౌరస్తాలో ఘనంగా జరుపుకున్నాము అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుకంఠం సైదులు తెలిపారు తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండడానికి ఈ ప్రాణాల పించి నటువంటి వారి ఫలితమే ఈ తెలంగాణ బంగారు తెలంగాణ మారబోతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కె.వి రంగారెడ్డి, వెంకటేష్ గౌడ్, పగడాల ఎల్లయ్య, పరమేష్ యాదవ్, కుమ్మరి దేవేందర్, సత్యనారాయణ, వెంకటేష్ గుప్తా, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## అన్ని దానాలలో కన్న గొప్ప దానం అన్నదానం ఉప్పల శ్రీనివాస్ గుప్త

ఎల్బీనగర్, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): ఆర్యవైశ్య సంఘం కొత్తపేట ఆధ్వర్యంలో..అమావాస్య అన్నప్రసాద కార్యక్రమము లో పాల్గొన్న ఉప్పల దంపతులు ఈరోజు కొత్తపేట, ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్య వైశ్య సంఘం- కొత్తపేట ఆధ్వర్యంలో మరియు వనస్థలిపురం మాధవి ఆధ్వర్యంలో జరిగిన అమావాస్య అన్న ప్రసాద కార్యక్రమములో ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఐవిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, సతీమణి ఉప్పల స్వప్న విచ్చేసి, అమావాస్య అన్నప్రసాద కార్యక్రమం ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ. ఈరోజు జరిగిన అన్న ప్రసాద(అమావాస్య-భోజనాలు) కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అమావాస్య అన్నదానం ఎంతో పుణ్యం అని ఈ అమావాస్య భోజనాలు అనేవి ప్రతి నెల దాదాపు 500 మందికి భోజనాలు పెట్టడం ఆనవాయితీగా కొనసాగుతుంది అన్నారు. అమావాస్య రోజు ఆకలితో ఉన్నవారికి, నిరుపేదలకు అన్నదానం చేయడం, నిత్యావసర వస్తువులను దానం చేయడం వల్ల పుణ్యం వస్తుందని, ఈరోజు అమావాస్య సందర్భంగా అన్నదానం కార్యక్రమం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం- కొత్తపేట వారి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఏ.ఆర్.గుప్త,ప్రాజెక్ట్ చైర్మన్ దేవునూరి వీర లింగం గుప్త, మంచుకొండ సురేందర్ , ఆర్యవైశ్య నాయకులు, ఆర్యవైశ్య సంఘం- కొత్తపేట సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి



తాండూర్ టౌన్, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని తాండూర్ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కందనెల్లి తాండ లో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సేవాలాల్ 313 అవతార మహోత్సవం ఆధ్యాత్మిక వేడుకల సందర్భంగా జాగో బంజారా ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు అధ్యక్షులు రాథోడ్ రామావత్ సురేందర్ మహారాజు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్, పెద్దెముల్ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, గౌరవ అతిథులు శ్రీ బాబు సింగ్ మహారాజ్లతో కలిసి హాజరయ్యారు. గిరిజనులు సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గంలో నడవాలని, ప్రతి ఒక్క గిరిజనులు సేవాలాల్ మారాజును తమ తమ ఇళ్లలో పూజించాలని, అలాగే ప్రతి ఒక్కరు కూడా ఆయన చూయించిన మంచి మార్గంలో నడవాలని ఐక్యమత్యంగా ఉండి గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అదేవిధంగా రాజకీయ రంగంలో కూడా రాణించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బంజారా నాయకులు యువకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

బీబీనగర్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ గారితో పాటు గ్రామ పంచాయతీ యూనియన్ ఆరుగురు నాయకులు చేపట్టిన పాదయాత్ర ఆదివారం రాత్రి బీబీనగర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతి దగ్గర గల కూడలి వద్ద సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షత వహించిన సభ కు ముఖ్య అతిథిగా హాజరైన వంగూరు రాములు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచకుండా ప్రభుత్వం చాకిరి చేపిస్తూ మరో వైపు జిఓ నెంబర్ 51 ని తీసుకువచ్చి మల్టిపర్పస్ విధానం అని ముద్దు పేరు పెట్టి అన్ని రకాల పనులను చేయాలని గ్రామాలలోని కార్మికుల పై ఒత్తిడి చేస్తున్నారని జిఓ 51 ని రద్దు చేయాలని, కరోన సమయంలో ప్రాణాలు తెగించి పనులు చేసిన గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జీవిత




కాలం పనిచేసిన కనీస వేతనం లేదని, ఫించన్ , పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం లేదని ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని లేని యెడల సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉద్యమం ఆగదు: పాలడుగు భాస్కర్ - జిపి యూనియన్ గౌరవ అధ్యక్షుడు.. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఫిబ్రవరి12 న పాలకుర్తి నుండి ప్రారంభమైన పాదయాత్ర ఫిబ్రవరి28 వరకు కొనసాగుతుందని ఈ లోపు ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని లేని యేడల ఈ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ పాదయాత్రలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గ్యార పాండు,చాగంటి వెంకటయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వినోద్ కుమార్, మహేష్, గ్రామపంచాయతి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, సిఐటియు జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జనగామ జిల్లా సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు బొట్ల శ్రీనివాస్, రాపర్తి రాజు, గ్రామపంచాయతి యూనియన్ రాష్ట్ర శ్రామిక మహిళా కన్వీనర్, పొట్ట యాదమ్మ, మండల కార్యదర్శి మంద యాదగిరి, నల్గొండ జిల్లా శ్రామిక మహిళా నాయకురాలు ప్రమీల యూనియన్ జిల్లా అద్యక్షులు బందెల బిక్షం, సిఐటియు నాయకులు గాడి శ్రీనివాస్, బండారు శ్రీరాములు, కందాడి దేవేందర్ రెడ్డి, సుధాకర్, స్వామి, అరుణ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు-మన బడి కార్యక్రమంతో మారుతున్న తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): మన ఊరు -మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం పిఏపల్లి మండలం అక్కంపల్లి ఆర్ అండ్ ఆర్ సెంటర్ పాఠశాలలో మన ఊరు-మన బడి మొదటి విడత కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... గత పాలకవర్గాల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు పోయాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా రంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు అని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు మన ఊరు మన బడి పథకం తో ఈ ఏడాది నుండి ఇంగ్లీష్ మీడియాం విద్యతో పాటు మౌలిక సదుపాయాలు అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు మూత్రశాలలు, మరుగుదొడ్లు, కిచేన్ షెడ్లు, డైనింగ్ హాల్లు, ప్రహరీ గోడలు, డిజిటల్ క్లాస్ రూమ్స్ ల



ఏర్పాటుకోసం లక్షల బడ్జెట్ను పాఠశాల విద్యా కమిటీ ఖాతాల్లో జమ చేసింది అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య తో పాటు సన్న బియ్యంతో మధ్యాహ్న

భోజనం వారానికి మూడు కోడి గుడ్లు ఉచితంగా పుస్తకాలు దుస్తులు అందజేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియో గం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేలుగురి వల్లపు రెడ్డి,వైస్ చైర్మన్ సిరసువాడ శ్రీను, అర్వపల్లి సరిత నర్సింహా,తోటకురి పరమేష్,స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,బోడ్డుపల్లి మహేందర్,మద సుధాకర్ గౌడ్, అచ్యుత్,రమావత్ జగన్,గుండాల శ్రీనివాస్, నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

భువనగిరి, ఫిబ్రవరి20(మనం న్యూస్): యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కాన్ఫరెన్సు హాలులో డిప్యూటి పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి భూపాల్‌రెడ్డి, సంబంధిత అధికారులతో మంగళవారం నుండి ప్రారంభమయ్యే శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, బందోబస్తు చర్యలను ఆమె సమీక్షించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవస్థానం పునర్నిర్మాణం తరువాత జరిగే మొదటి బ్రహ్మోత్సవాలు కాబట్టి నేటి నుండి మార్చి 3వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు, ప్రముఖులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా 27న ఎదుర్కోలు ఉత్సవం, 28న కల్యాణం, మార్చి 1న దివ్య విమాన రథోత్సవం కార్యక్రమాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కనుక అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య చర్యలు పక్కాగా నిర్వహించాలని, నిర్విరామంగా త్రాగునీరు పంపింగ్ చర్యలు చేపట్టాలని, విద్యుత్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాలని, అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలని, అదనపు బస్సుల సౌకర్యం కల్పించాలని, మెడికల్ ఫస్ట్ ఎయిడ్ స్టాల్స్ ఏర్పాటుచేయాలని, 104,108వాహనాలను అందుబాటులో ఉంచాలని, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు, వైద్య సిబ్బందితో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. డిసిపి రాజేష్ చంద్ర మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు, ప్రముఖులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యాదాద్రి ఏసిపి చంద్రయ్య,

డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కర్, జిల్లా వైద్యాధికారి మల్లికార్జునరావు, రోడ్లు భవనాలు అధికారి శంకరయ్య, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి, ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరచారి, యాదగిరిగుట్ట మున్సిపల్ కమీషనర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ రామునాయక్, ట్రాఫిక్ సిఐ శివశంకర్, సిఐ సైదులు, అధికారులు పాల్గొన్నారు.



# నల్గొండ సూర్యాపేట-యాదాద్రి

## బీపీ షుగర్ ఉచిత మందుల పంపిణి

తిరుమలగిరి, ఫిబ్రవరి20(మనం న్యూస్): తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలోని 13వ వార్డులో జీవన శైలి అసంక్రమణ వ్యాధులు షుగర్, బీపీ సంబందించిన మందుల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ ఛైర్మన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా నెలనెల షుగర్, బీపీ మందులను పంపిణీ చేస్తుందన్నారు. వైద్యులను సంప్రదించి క్రమం తప్పకుండా మందులు వాడడం వలన రక్తపోటు, షుగర్ వ్యాధులను ఆదుపులో ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మల్లేల వందన, వార్డు కౌన్సలర్‌లు పత్తేపురం సరిత, సీహెచ్‌వో బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, రామాదేవి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి



పెన్‌పహాడ్, ఫిబ్రవరి20(మనం న్యూస్): సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సింగరెడ్డిపాలెం, అనంతారం, కోట్లపహాడ్, అన్నారం, నారాయణగూడెం, అనాజీపురం గ్రామంలో సీసీ రోడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా శివరాత్రి ఉత్సవాల్లో బాగంగా నాగులపాడ్ త్రికుతేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం దోసపహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి బీజేపీ పాలిత ప్రాంతాల్లో అమలు జరగడం లేదన్నారు. రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దిన అభివృద్ధి ప్రధాన సీఎం కేసీఆర్‌న్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నెమ్మది బిక్షం, జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సింగిల్ విండో ఛైర్మన్‌లు నాతల జానకిరాంరెడ్డి, షేక్ షరీఫ్, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, కోటమ్మ, పుష్పవతి, లక్ష్మి, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, నాగర్జున, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఊసా జయంతి

తిరుమలగిరి, ఫిబ్రవరి20(మనం న్యూస్): మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నాయిబ్రహ్మణ సంఘం, తెలంగాణ సామాజికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఊసా జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కొత్తగట్టు మల్లయ్య, పత్తేపురం యాదగిరి, కందుకూరి సోమయ్య, శ్రీకాంత్, నాయిబ్రహ్మణ సంఘం నాయకులు సైదులు, వెంకన్న, రాజు, సోమన్న, రమేష్, యాదగిరి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

హుజూర్‌నగర్,ఫిబ్రవరి20,మనంన్యూస్: ఈ నెల 22న బంజార భవన్‌లో నిర్వహించనున్న సేవాలాల్ జయంతి ఉత్సవాలకు హజర్ కావాలని కోరుతూ నియోజకవర్గ సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు భూక్య చంద్రమౌళి నాయక్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని, నియోజకవర్గ కేంద్రంలోని ఫణిగిరి గట్టు వద్ద ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో గిరిజన బంజార భవనం ఏర్పాటు చేశారన్నారు. ఈ నెల 22న గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా గిరిజన భవనం ప్రారంభించుకుని గిరిజన అరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని గిరిజన సోదరిసోదరులంతా హజరై సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవాలాల్ ఉత్సవ కమిటీ నిర్వహకులు ముడావత్ పార్వతి కొండనాయక్, బానోత్ జగన్‌నాయక్, నగేష్ రాథోడ్, కృష్ణానాయక్, వెంకటేశ్వర్లు నాయక్, నవీన్‌నాయక్, తులసిరాంనాయక్, నాగరాజునాయక్, వీటినాయక్, సైదానాయక్, పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మేళ్ళచెర్వులో కొనసాగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

మేళ్ళచెర్వు,ఫిబ్రవరి20,మనంన్యూస్: మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు సోమవారం కొనసాగాయి. స్వామివారికి అభిషేకాలు కుంకుమార్చనలు, మహనివేధన, మంత్రపుష్పనిరాజనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అత్యంత వైభవంగా రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుంటున్నారు. హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్‌లు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొని అన్నదానం ఏర్పాట్లు పరిశీలించి రాష్ట్రస్థాయి ఎడ్లపందాల పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం జాతీయ స్థాయి పురుష కబడ్డి పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జాతరలు, పండుగలు మన తెలంగాణ సంస్కృతికి నిలయాలని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డిల సహకారంతో శివరాత్రి ఉత్సవాలకు రూ. 50లక్షల రూపాయలు మంజూరు చేయించానని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ హయంలో దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి. శంకర్‌రెడ్డి, ఈవో గుజ్జుల కొండారెడ్డి, ఉత్సవాల కన్వీనర్ వర్ర వెంకట్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## నాల్గోవ రోజు పూర్తి అయిన కానిస్టేబుల్, ఎస్ఐ దేహదారుడ్య పరీక్షలు

నల్లగొండ, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): నేడు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం నందు పోలీస్ కానిస్టేబుల్/యస్.ఐ దేహదారుడ్య పరీక్షలను జిల్లా ఎస్పీ పర్యవేక్షనలో మొత్తం 1224 మంది అభ్యర్థులకు గాను, 1062 మంది అభ్యర్థులు హాజరు అయినారు, వీరిలో 296 మంది అభ్యర్థులు (ఫిజికల్ టెస్టు) దేహదారుడ్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించారు. 162 మంది అభ్యర్థులు గైరాజరైనారని అన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలపై పోరాడాలి

గరిడేపల్లి,ఫిబ్రవరి20,మనంన్యూస్: తెలంగాణ రాష్ట్రంలో 2023 అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమని, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా వ్యతిరేఖ విధానాలపై పోరాడాలని జిల్లా బీజేపీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాచవారిగూడెం గ్రామంలో సోమవారం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి మాట్లాడుతూ....కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాన్యుల కోసం ప్రవేశపెట్టిన ఈ శ్రమ్‌కార్డులు ఆయుష్మాన్ భారత్ గురించి ప్రజలకు వివరిస్తూ, కేసీఆర్ వైఫల్యాలను తెలిపారు. అదే విధంగా రైతులకు ఫసల్‌భీమా పథకం, ఎరువుల సబ్సిడీ, ఉజ్వల గ్యాస్, జీవన్‌జ్యోతి పథకాల గురించి తెలిపారు. అభివృద్ధి పనులు సీసీరోడ్లు, పల్లెప్రకృతి వనాలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయన్నారు. స్ట్రీట్ కార్నర్ మీటింగ్ సమావేశాల్లో వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండాను ఎగురవేయాలని బూత్‌స్థాయి నుండి బీజేపీని బలోపేతం చేసి, తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతర పోరాటాలు చేసి ప్రధానిమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో కాలం చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ కో ఆర్డినేట్ కన్వీనర్ అంబళ్ళ నరేష్, మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, శక్తి కేంద్ర ఇంచార్జ్ జనిగల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు గూడెపు శివ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక, భూదందాను అరికట్టాలి

తిరుమలగిరి ఫిబ్రవరి 20 మనం న్యూస్: నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ ఇసుక, భూదందాలను వెంటనే అధికారులు అరికట్టాలని బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు చింతకుంట్ల చింతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గతంలో ఈ ప్రాంతంలో అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు అధికార పార్టీ నాయకులు చేస్తున్న భూదందాలపై ఎ ఒక్కరోజు ప్రశ్నించలేదని విమర్శించారు. సబ్బండ, వజ్రకాల ప్రజానీకం గొంతుకై వినిపించడానికి బీఎస్పీ సిద్దంగా ఉందని, ఈ ప్రాంత ప్రజలు బీఎస్పీని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు తదితరులు పాల్గోన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో 'ప్రజాగోస బిజెపి భరోసా'

త్రిపురారం, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): ఈరోజు త్రిపురారం మండలంలో బిజెపి ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు గారు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా గోస బిజెపి భరోసా అనే నినాదంతో శక్తి కేంద్ర కార్నర్ సమావేశాలు అప్పలమ్మగూడెం,లోక్యతండ, కాపువారిగుడెం, పలుగు,లచ్యతండ శక్తి కేంద్రాల పరిధిలో సమావేశాలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క సమావేశాలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకురాలు కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి గారు పాల్గొనడం జరిగింది... శక్తి కేంద్ర ఇన్చార్జిలో నేనావత వెంకటేష్, బూత్ అధ్యక్షులు స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రశాంతంగా ముగిసిన శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



బీబీనగర్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): మండలంలోని మహదేవపూర్ గ్రామంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. ముగింపు ఉత్సవాలో భాగంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, వార్డు సభ్యులు, నాయకులు ఆకుల ప్రభాకర్, రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, సంకూరి నాగరాజు, చీర ఐలయ్య, పంజాల రమేష్, పచ్చిమట్ల వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుదోగ్య సమస్య నిర్మూలనకు కృషి

- విద్యార్హతకు తగిన ఉద్యోగాన్ని ఎంపిక చేసుకోవాలే
- ఉపాధి కోసం పరుగులు పెట్టకూడదన్నదే మా ఆలోచన
- జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్






మంథని, ఫిబ్రవరి 20, మనం న్యూస్: మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ సమస్య నిర్మూలనకు తనవంతు కృషి చేస్తున్నానని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వ ర్యంలో మంథని పట్టణంలోని ఎస్ఎల్బీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్,భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని-రాకేష్,మంథ ని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజలు,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ ఎంతో మంది ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తూ నిరుద్యో గులుగా ఉంటున్నారని ఎంతో మంది తనవద్దకు తల్లిదండ్రులను తీసుకు వచ్చి ఏదో ఒక ఉద్యోగం ఇప్పించాలని కోరడం బాధాకరంగా ఉందన్నారు. ఉన్నత విద్యాభ్యాసం చేసిన యువత తమ విద్యార్హతకు తగిన ఉద్యోగం ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాంతంలోని నిరుద్యో గుల కలలకు సాకారం చేకూర్చాలన్న ఆలోచనతో 52 బహుళజాతి కంపెనీల సహకారంతో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు ఆధ్వర్యంలో జాబ్‌మేళను ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన చెప్పారు. గతంలో జాబ్‌మేళా ద్వారా ఈ ప్రాంతంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే సుదూర ప్రాంతాలని ఆ అవకాశాలను వదులుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జాబ్ మేళాలో మాత్రం ప్రతి ఒక్కరు తమ విద్యార్హతకు తగిన ఉద్యోగ అవకాశాలను ఆయా కంపెనీలలో ఎంపిక చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రతి ఒక్కరికి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు. ఎంతో యువకులు ఉద్యోగ అవకాశాలు ఉన్నా సుధూర ప్రాంతాలని,వేతనం తక్కువని తమకు వచ్చిన అవకాశాలను చేజార్చుకుంటారని,ఎవరు కూడా అలా చేయకూడదని ఆయన తెలిపారు. ఎక్కడ ఉద్యోగ అవకాశం వచ్చినా ఎంత వేతనం ఉన్నా వదులుకోవద్దన్నారు. ఒకప్పుడు ఉద్యోగాల కోసం పట్టణాలకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితులు ఉండేవని అలాంటి పరిస్థితులు ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు రావద్దన్నదే మా ఆలోచన అని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించి వారి కాళ్లపై వాళ్లు నిలబడే విధంగా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంత పేద ప్రజలకు తనవంతు సాయం అందించాలన్నదే తన సంకల్పమని,ఇందులో భాగంగానే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పదేళ్ల క్రితమే తనతల్లి పేరున ట్రస్టునే స్థాపించి పేద బడుగు బలహీనవర్గాలకు సేవలు అందిస్తున్నామని అంతేకాకుండా నిరుపేద విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచన చేసి ప్రభుత్వ కళాశాలల్లోని పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతోందన్నారు. అలాగే విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందించే దిశగా ప్రతి కళాశాల,మోడల్ స్కూల్‌ల్లో మోటివేషన్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాన్ని సైతం చేపట్టినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఎంతోమంది పేద విద్యార్థులకు పుట్ట లింగమ్మ ట్రస్టు అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు. 52 బహుళజాతి కంపెనీ ప్రతినిధులు హాజరవుతున్నారని,విద్యార్హతకు తగిన ఉద్యోగులకు వెంటనే ఎంపిక చేస్తారని,ప్రతి ఒక్కరికి ఈ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేళాలో ఉద్యోగ అవకాశాలు వచ్చిన వారు తమ వేతనం ద్వారా ప్రతి నెల ఒక్క రూపాయి పుట్ట లింగమ్మ ట్రస్టు విరాళంగా ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. భూపాలపల్లి జెడ్పీచైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ మాట్లాడుతూ తాను ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగం కోసం బెంగళూరు వెళ్లామని,ఆనాడు ఉద్యోగాల కోసం ఎంతో కష్టాలు ఎదుర్కొవాల్సి వచ్చేదన్నారు. నిరుద్యోగ యువతీ,యవకులు అందివచ్చే ప్రతి అవకాశాన్ని ప్రతి సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య నిర్మూలించేందుకు జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ గొప్పగా ఆలోచన చేసి పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం అదృష్టంగా భావించాలన్నారు. 52 బహుళజాతి కంపెనీలతో ఏర్పాటు చేసిన ఈ జాబ్‌మేళాలో ప్రతి ఒక్కరు ఉద్యోగ అవకాశాన్ని సాధించుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. నిరుపేద వర్గాల అభ్యున్నతి కోసం గొప్పగా ఆలోచన చేసే నాయ కుడు పుట్ట మధు అని,అలాంటి నాయకుడికి ప్రతి ఒక్కరు రుణపడి ఉంటారని అన్నారు. నిరుద్యోగులు ఎవరిపై ఆధారపడకుండా ఉద్యోగ అవకాశం కల్పించి వారికి మంచి భవిష్యత్ ఇవ్వాలని ఆలోచన చేయడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియో జకవర్గంలోని టిఆర్ఎస్ మండల నాయకులు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, సింగిల్ విండో చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షుడు, ఎంపీటీసీలు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

### ట్రస్టు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పేదవర్గాలకు చెందిన విద్యార్థుల ట్రస్టు సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ కోరారు. మంథని పట్టణంలోని రాజగృహాలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ,విద్యాశాఖ గురుకుల పాఠశాలల్లో రాబోయే విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశపరీక్షకు ఆన్‌లైన్ మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని మారుమూల ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా సహకారం అందించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. ఆన్‌లై న్,మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడే వారి కోసం ట్రస్టు ద్వారా సహాయం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల ఇంటి వద్దకే ట్రస్టు సభ్యులు వచ్చి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేస్తారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేద వర్గాల్లో విద్యా పరిజ్ఞానాన్ని పెంపొందించాలన్నదే తమ లక్ష్యమని,ఇందుకోసం పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తమ ట్రస్టు సభ్యులను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కూనంనేని పర్యటనను విజయవంతం చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఈ నెల 23వ తేదీన కరీంనగర్‌కు మొట్టమొదటి సారి రానున్న సందర్భంగా ఘనస్వాగతం పలుకడంతో పాటు పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో కరీంనగర్ నగరంలోని సిపిఐ శాఖా కార్యదర్శుల సమావేశం కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ఈ నెల 23న కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్ లో నిర్వహించనున్న కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల పార్టీ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథులుగా కూనంనేని సాంబశివరావుతోపాటు జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో పార్టీ నిర్మాణాన్ని పెంచడంతోపాటు ప్రజాసంఘాలను బలోపేతం చేయడం కోసం రాష్ట్ర కార్యదర్శి దిశ నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు పైడిపెల్లి రాజు, బీర్ల పద్మ, శాఖా కార్యదర్శులు కిన్నెర మల్లమ్మ, పంజాల శ్రీనివాస్, నలువాల సదానందం, కొట్టే అంజలి, న్యాలపట్ల రాజు, సత్యనారాయణ చారి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు



వీణవంక, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): మండలం లోని చల్లూరు, ఇప్పలపల్లి గ్రామాల రైతులు గతకొన్ని రోజులుగా ఇసుక అక్రమ తవ్వకాలు, డంపింగ్‌లపై అధికారులు చర్యలు చేపట్టాలని మానేరు వాగు వద్ద నిరసన దీక్ష కొనసాగిస్తున్నారు. అయినా అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో సోమవారం ఈ విషయంపై చర్యలు చేపట్టాలలని జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ ,పోలీస్ కమీషనర్ ,భూగర్భ గనులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ముదిగంటి వెంకట్‌రెడ్డి, గౌడుగు వినోద్‌కుమర్ యాదవ్, ప్రజాసంఘాల భూ రక్షణ సమితి ,తెలంగాణ రైతు ఐక్యవేదిక, మానవహక్కుల కమీషన్ ,సిపిఎం రైతుసంఘం, దళితలిబరేషన్ ఫ్రంట్ సభ్యులు పాల్గొన్నారు.

## రుణమాఫీని వెంటనే చేయాలి



వీణవంక, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 90వేల లోపు బ్యాంకు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తామని గతఅసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు స్పష్టం చేసినప్పటికి ఇంత వరకు అమలు కావడంలేదని మండలంలోని కిష్టంపేట గ్రామ బిజెపి నాయకులు డాక్టర్ దాసరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఉగాది లోపు రైతులకు రుణ మాఫీ చేస్తామని అప్పుడు హరీష్‌రావు ప్రకటించినా ఇప్పటి వరకు పైసా కూడా రుణమాఫీ కాలేదని అన్నారు. రైతులు వేసిన యాసంగి పంట చీడపీడల బారిన పడి ఆర్థికంగా పంటనష్ట పోతున్నారని ఇప్పటికైనా రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రుణమాఫీ చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.అలాగే పీఎం కిసాన్ యోజన, రైతుబంధు ల కింద రైతులకు ప్రతి సంవత్సరం పంట సాగు ఆర్థిక సహాయాన్ని బ్యాంకులు బాకి కింద జమచేసుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఇలాంటి బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## యాదవ సంఘం భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దాసరి



సుల్తానాబాద్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఐదు లక్షలతో నూతనంగా నిర్మాణం చేయనున్న యాదవ సంఘం భవనానికి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ఐదు లక్షల నిధులు కేటాయించినందుకు గాను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని ఎంపీపీ బాలాజీ రావును గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు ఆర్.మల్లయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ కాసర్ల అనంతరెడ్డి,ఎంపీపీ బాలాజీరావు, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్‌రావు,సర్పంచ్ మూల స్వరూప,మాజీ సర్పంచ్ గుడుగుల అపర్ణ సతీష్,గ్రామశాఖ అధ్యక్షులు ఎర్రవెల్లి వేణుగోపాలరావు, కొదురుపాక సర్పంచ్ సాగర్‌రావు, మాజీ సర్పంచ్ అన్నమనేని రఘుపతి రావు, భారత రాష్ట్ర సమితి యువనేత మూల హరీష్, మండల సదానందం, కొమ్మ సదానందం, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పాలనతో అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం

బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలంలోని కొదురుపాకలో రూ.9.5 లక్షలు,నారాయణపూర్ గ్రామంలో రూ.9లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కాసర్ల అనంతరెడ్డి,ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు,మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు,యూత్ మండల అధ్యక్షుడు గుడుగుల సతీష్,సర్పంచ్ మూల స్వరూప,మూల హరీష్,బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాలీ ఆటో బోల్తా కూలీలకు తీవ్ర గాయాలు



ఇల్లంతకుంట, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ సమీపంలో సోమ వారం కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తా పడి 15 మంది గాయపడ్డారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన పలువురిని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు.

## బడ్జెట్‌లో సామాన్య ప్రజలకు మొండి చేయ్యి



హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 20, (మనం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సామాన్య ప్రజలకు మొండి చేయ్యి చూపిందని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పాలనలో ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని తెలిపారు. సీసీఐ సంస్థకు ఈ బడ్జెట్‌లో కేవలం లక్ష రూపాయలు మాత్రమే కేటాయించడం ఏమిటాని ప్రశ్నించారు. పత్తి రైతుల పట్ల బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు. పత్తిని నమ్ముకున్న రైతులకు రాబోయే రోజుల్లో తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఐటీ దాడులు జరపటం ఏమిటాన్నారు. జర్నలిస్టులు, మీడియా సంస్థల హక్కులను కాలరాస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గుండేటి వాసుదేవ్, కదిరి రమేష్, పోతారం అశోక్‌లు ఉన్నారు.

## లేబర్ కార్డులను పునరుద్దరించుకోవాలి

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): కార్మిక శాఖ ద్వారా లేబర్ కార్డులు పొందిన ప్రతి కార్మికుడు తప్పనిసరిగా గడువులోగా కార్డులను పునరుద్దరించుకోవాలని హుజూరాబాద్ సహాయ కార్మిక శాఖాధికారి డి. చందన అన్నారు. సోమవారం కార్మిక శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ లేబర్ కార్డులు పొందిన ప్రతి కార్మికుడు గడువులోగా రెన్యూవల్ చేసుకోవాలని లేని పక్షంలో కార్మిక సంక్షేమ శాఖ ద్వారా లభించే అన్ని రకాల లబ్ధికి అనర్హులు అవుతారని తెలిపారు.

## వాహన పన్నులను సకాలంలో చెల్లించాలి



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 20, (మన ం న్యూస్): వాణిజ్య వాహనాలకు సంబంధించిన రవాణా పన్నులను సకాలంలో చెల్లించాలని హుజూరాబాద్ ఎంవీఐ సిరాజ్ ఉర్ రహమాన్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంవీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకొకసారి పన్నుల చెల్లింపు ఉంటుందని తెలిపారు. గడువు లోపు పన్నులను చెల్లించకపోతే అదనంగా 50 శాతం భారం పడుతుందని తెలిపారు. రవాణా పన్ను చెల్లించని సమయంలో తనిఖీల్లో చిక్కితే 200 శాతం జరిమానా విధించి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. నిబంధన మేరకు అన్ని పత్రాలు ఉంటేనే రోడ్లపై తిరగాలన్నారు. నిబంధనలను అతిక్రమించి వాహన సామర్థ్య.. వాహన బీమా, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య నియంత్రణ, పర్మిట్, రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ ప త్రాలు లేకుండా వాహనాలను నడిపితే వాహనాలకు ప్రమాదం జరిగితే నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ సమావేశంలో జూనియర్ అసిస్టెంట్ సర్వర్‌పాషా, కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డు గుర్రం శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## దళిత బంధు రెండో విడుత నిధులను వెంటనే విడుదల చేయాలి



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): బడుగు, బలహీన సంక్షేమం సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకానికి సంబంధించిన రెండో విడుత నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ బేడ(బుడగ) జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటం వెంకటేష్ కోరారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కమలాపూర్‌లో రెండో విడుత నిధులను మంజూరు చేశారని, హుజూరాబాద్ మండలంలో సైతం రెండో విడుత నిధులు విడుదలయ్యే జిల్లా కలెక్టర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు మోటం రాంచంద్రం, నాయకులు సాంబయ్య, సమ్మయ్య, పెద్దిరెడ్డి సమ్మయ్య, శ్రీనివాస్, సారయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## కరీంనగర్ పెద్దపల్లి

## వినియోగదారుల హక్కులు,చట్టాలపై అవగాహన



మంథని,ఫిబ్రవరి 20 మనం న్యూస్ : మంథని పట్టణంలోని కృష్ణవేణి టాలెంటెడ్ స్కూల్‌ను సోమవారం వినియోగదారుల హక్కుల సంస్థ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండ శ్రీనివాస్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కపాక సంపత్‌కుమార్ సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు వినియోగదారుల హక్కులు,చట్టాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## సియస్సార్ నిధులను గడువులోపలే వినియోగించుకోవాలి



- రఘుపతి,ఆర్జి-3 సియస్సార్ కన్వీనర్

రామగిరి,ఫిబ్రవరి 20 మనం న్యూస్ : సియస్సార్ కొత్త చట్టం ప్రకారం శాంక్షన్ అయిన నిధులను మూడు సంవత్సరాలలోపు ఉపయోగించుకొని పనులను పూర్తిచేసుకోవాలి.లేని ఎడల ఆ నిధులు కేంద్ర ప్రభుత్వానికి బదిలీ అవుతాయి అని తెలిపారు. సోమవారం ఉదయం పెద్దపల్లి జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు పుట్ట మధుకర్‌ని ఆర్జీ-3 ఎస్ఓ రఘుపతి ఆధ్వర్యంలోని బృందం కలిసి 2019-20 సంవత్సరంలో శాంక్షన్ అయిన నిధులను మార్చి 31 లోపు ప్రపోజల్ ప్రకారం ఉపయోగించుకోవలసిందిగ సూచించారు.



## రక్షణతో పనులను పూర్తిచేయాలి

రామగిరి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: రక్షణతో పనులను పూర్తిచేయాలని ఆర్జీ రీజియన్ రక్షణ జీఎం ఎస్.సాంబయ్య అన్నారు. సోమవారం ఆయన జీడీకే నడుస్తున్న వాటర్ డ్యామ్ పనులను అలాగే 2వ,సిమ్‌లో ఉన్న హాలేజ్ డిప్,మ్యాన్ డిప్‌లో గల ఎక్స్ప్లో జియన్ ప్రూఫ్ గోడను సందర్శించి, పరిశీ లించారు. నడుస్తున్న డ్యామ్ పనులను రక్షణతో త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా తగిన చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం డి.బైద్య, ఏరియా రక్షణ అధికారి సిహెచ్.వెంకట రమణ,మేనేజర్ పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

- 18 వందల మంది దరఖాస్తులు
- వెయ్యి 52 మంది ఎంపిక
- 47 కంపెనీల్లో అర్హత సాధించిన అభ్యర్థులు
- రూ. 15 వేల నుంచి రూ.40 వేతనాల కల్పన
- హర్షం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు



మంథని, ఫిబ్రవరి 20 మనం న్యూస్: నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాను విశేష స్పందన లభించింది. మంథని పట్టణంలోని ఎస్ఎల్బీ గార్డెన్స్‌లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మంథని నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో సుమారు 47 బహుళజాతి కంపెనీలు పాల్గొని విద్యార్హత ఆదారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాలతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన సుమారు 1800 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలు కోసం దరఖాస్తులు చేసుకోగా 1052 మంది అభ్యర్థులను ఆయా కంపెనీల హెచ్‌ఆర్‌లు ఎంపిక చేశారు. జాబ్‌మేళాలు ఉద్యోగులు సాధించిన అభ్యర్థులకు రూ.15 వేల నుంచి రూ.40 వేల వేతనాలు ఆయా కంపెనీలు చెల్లిస్తాయని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేతుల మీదుగా ఎంపిక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ జాబ్‌మేళాలో ఉద్యోగాలకు ఎంపికై అభ్యర్థులు నేరుగా వెళ్లి జాయిన్ కావాలన్నారు. ఎలాంటి అపోహాలకు పోవద్దని,ఒక్క అడుగు ముందుకు వేస్తేనే భవిష్యత్‌లో ఎన్నో సాధించే అవకాశం ఉందన్నారు. ఈ జాబ్‌మేళా ద్వారా వచ్చిన ఉద్యోగాన్ని వదులుకోకుండా తమ కలలకు సాకారం చేకూర్చుకోవాలని ఆయన సూచించారు. ఏ ఉద్యోగానికి వెళ్లినా ఎక్స్‌పీరియన్స్ అడుగుతారని,ఇలాంటి ఉద్యోగాలతో ఎక్స్‌పీరియన్స్ సంపాదించుకోవచ్చని ఆయన హితవు పలికారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఎల్లవేళలా పేదవారికి అండగా నిలుస్తుందని ట్రస్టు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఆయన జాబ్‌మేళాలో పాల్గొన్న వివిధ కంపెనీల హెచ్‌ఆర్‌లకు మెమోంటోలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు,నిరుద్యోగ అభ్యర్థులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

## బుట్టతో కుట్టిన చేతి సంచులను వాడుదాం ప్లాస్టిక్‌ను నివారిద్దాం

జడ్చర్ల, ఫిబ్రవరి 20, మనం న్యూస్: బట్టతో కుట్టిన చేతి సంచులు వాడి ప్లాస్టిక్ కవర్లను నివారించి పర్యావరణాన్ని కాపాడుకుందాంమని సామాజికవేత్త పుదత్తు ఇందిరమ్మ పేర్కొన్నారు. జడ్చర్ల ఉమెన్స్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కొట్టు శిక్షణ కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్ట సంచులను వాడటం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని అదేవిధంగా, కుట్టు శిక్షణతో పాటు మహిళలు అన్ని రంగాలలో రాణించి స్వయం ఉపాధి చూపించే అన్ని శిక్షణలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమెన్స్ డెవలప్ మెంట్ అధ్యక్షురాలు బాలమణి, కుట్టు శిక్షణ పొందుతున్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే-హెచ్ 143 జిల్లా కార్యవర్గం ఎన్నిక

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్-హెచ్ 143 మరియు 10 జిల్లా కార్యవర్గం కార్యవర్గాన్ని సోమవారం రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. టీయూజెహెచ్143 జిల్లా అధ్యక్షుడిగా టీవీ 5 జర్నలిస్ట్ ఎం చంద్రశేఖర రావు, జిల్లా సాక్షి ఆర్సీ ఇంచార్జ్ రాజేష్ గౌడ్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా టీఈఎంజేయు జిల్లా అధ్యక్షుడిగా ఖానాపురం ప్రదీప్ కుమార్ టీవీ9 ను నియమించగా కార్యదర్శిగా కొల్లాపూర్ కు చెందిన ఏబీఎన్ సత్యంను నియమించారు.అదే విధంగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా అచ్చంపేట సాక్షి రిపోర్టర్ శ్రీను, టీఈఎంజేయు జిల్లా గౌరవ అధ్యక్షులు టీఎన్ఈడబ్ల్యూస్ శేఖర చారి లను నియమించారు. మాపై నమ్మకముతో మాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన కమిటీ అధ్యక్షులు అల్లం నారాయణ సార్, రాష్ట్ర కార్యదర్శి మారుతి సాగర్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ , ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు జెమిని సురేష్ కు,, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు నాయక్, దినకర్ రావు టియుడబ్ల్యుజెహెచ్143 జాతీయ నాయకులు అచ్చంపేట కు చెందిన ఎండి,రావుఫ్, ఉమాశంకర్,దినకర్ రావు,అహ్మదుల్లా ఖాన్ తో పాటు నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట ప్రింట్,ఎలెక్ట్రానిక్ మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. యూనియన్ అభివృద్ధికి, యూనియన్ సభ్యులైన జర్నలిస్టు మిత్రులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ముందుకు నడుస్తామని హామీ ఇస్తున్నాము.

## బంజారకాలని గిరిజన మహిళా వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: కిడ్నీ సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతున్న మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన బాణావత్ లలితకు అండగా నిలిచారు. తెలంగాణ ఉద్యమకారుడు మున్నూరు రవి. ఓవైపు పేదరికం మరోవైపు అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతూ వైద్య సహాయం కోసం కనులు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న ఆ గిరిజన మహిళకు మున్నూరు రవి నేనున్నానంటూ అండగా నిలిచి వైద్యం అవసరమైన ఆర్థిక సహాయం అందించారు. వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం అందించడంతో పాటుగా యూరాలజిస్ట్‌తో మాట్లాడి ఆమెకు ఆపరేషన్ చేయించి ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి తన వంతుగా కృషి చేస్తానని ఆ నిరుపేద గిరిజన కుటుంబానికి రవి మాట ఇవ్వడంతో వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.. వివరాల్లోకి వెళితే పాలమూరు పట్టణం భగీరథ కాలానికి సమీపంలో ఉన్న బంజారా కాలనీలో నివాసం ఉంటున్న శుక్రు నాయక్ ఆటో నడుపుకుంటూ తన భార్య లలిత తో పాటుగా ముగ్గురు పిల్లలను పోషిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా లలిత కిడ్నీ సంబంధిత వ్యాధితో తీవ్రంగా బాధపడుతూ మంచానికే పరిమితమైంది. ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న ఆమె భర్త తన వద్ద ఉన్న కాడికి ఖర్చుపెట్టి ఆమెకు వైద్యం చేయించిన ఆమె ఈ జబ్బు నుంచి బయటపడలేదు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుడు మున్నూరు రవి తక్షణమే శుక్రునాయక్ కుటుంబాన్ని పరామర్శించి కిడ్ని వ్యాధితో బాధపడుతున్న ఆయన భార్య లలితకు ఆర్థిక సహాయం అందించారు. ఇలాంటి భయం వద్దనే తానున్నానంటూ వారికండగా నిలిచారు., త్వరలోనే సూపర్ స్పెషాలిటీ యూరాలజిస్ట్ డాక్టర్ తో మాట్లాడి ఆమెకు ఆపరేషన్కు అవసరమైన సహాయం చేస్తానని వారికి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు రవి తో పాటు మైత్రి యాదయ్య ,బండేకర్ విశ్వనాథ్ రావు ,ముసంగి వెంకటేష్ ,ఆంజనేయులు యాదవ్, మహేష్ యాదవ్ ,వేముల యాదయ్య, కార్దే ఆంజనేయులు ,సురేష్ ,సుహాస్ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి కరాటే విజేతలకు ఘనంగా సన్మానించిన స్పోర్ట్స్ మినిస్టర్ - శ్రీనివాస్ గౌడ్



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వేదికగా వైజాగ్ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ఈనెల 9 నుండి 12 వరకు నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో జిల్లా కేంద్రానికి చెందిన గాంధీ రోడ్ స్కూల్ లో కింగ్ చోటో ఖాన్ కరాటే అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ మహమ్మద్ జహంగీర్ భాషా ఖాద్రితో శిక్షణ పొందుతున్న విద్యార్థులు మహమ్మద్ ఉజేవ షరీఫ్, నవీన్ కుమార్, అజయ్ కుమార్, సాయి ప్రణీత్ కుమార్ షేక్ అరుసాలన్‌లకు బంగారు పతకాలు, మహమ్మద్ అహ్మద్ ఖాన్, మరియా బేగం, మహమ్మద్ బాలే షరీఫ్ లకు వెండి పతకాలు మహమ్మద్ సాబీర్ పాషా మహమ్మద్ అబ్దుల్ కుందూస్‌లకు కాంస్య పథకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రి తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు సోమవారం తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ప్రత్యేకంగా కరాటే మాస్టర్ జహంగీర్ భాషా ఖాద్రి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కింగ్ చోటోఖాన్ ప్రెసిడెంట్ అబ్దుల్ రెహమాన్ , సెక్రెటరీ ఎంఏ జాకీ, చైర్మన్ లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ తకి హుస్సేన్ , చిన్న వీరయ్య వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.

## మే 7న మన్యంకొండలో... ఉచిత సామూహిక వివాహాలు



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: మే 7వ తేదీన మన్యంకొండలో ఉచిత సామూహిక వివాహాలు చేసేందుకు నిర్ణయించినట్లు రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఈ రాష్ట్రంలో ఆడపిల్ల పుట్టిందంటే పెళ్లి చేయాలనే విషయం జ్ఞాపకం వచ్చి తల్లిదండ్రులు భయపడే వాళ్ళని, చాలామంది పేదవాళ్లు గర్భంలో ఆడపిల్లలు ఉన్నారని తెలుసుకొని ఆపరేషన్లు చేయించారని తర్వాత కఠినమైన చట్టాలు తీసుకువచ్చి అలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోగలిగామని అన్నారు. పేదింటి ఆడ పిల్ల పెళ్లి తల్లి దండ్రులకు భారం కాకూడదనే సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ లను ప్రవేశ పెట్టారని, గర్భం దాల్చిన స్త్రీలకు అంగన్వాడీల ద్వారా పోషక పదార్థాలు కేసీఆర్ కిట్లు, పిల్లలు పుట్టిన తర్వాత కూడా వారికి గుడ్లు, బాలామృతం, అనేక పోషక పదార్థాలు అందిస్తున్నామని వారి స్ఫూర్తితో శాంతా నారాయణ గౌడ్ ట్రస్ట్ - శ్రీ లక్ష్మి వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా మే7 న మన్యం కొండలో ఉచిత సామూహిక వివాహాలు చేయడానికి నిర్ణయించుకున్నామని, పెళ్లి చేసి ఎవరు అప్పులు కాకూడదని వారికి మేమున్నామనే భరోసా ఇచ్చే ఉద్దేశంతో పెళ్లి చేసుకునే జంటలకు పుస్తె మెట్టెలతో పాటు బట్టలు అన్ని సౌకర్యాలు కల్పించేలా చూస్తామని మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు.ఎప్రిల్ 15 వ తేదీ వరకు మహబూబ్‌నగర్ నియోజక వర్గ జంటలకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని, గ్రామ సర్పంచ్ లేదా పంచాయతీ సెక్రెటరీ సంతకం తీసుకొని మన్యంకొండ దేవాలయం ఈడీ లేదా చైర్మన్ కి సమర్పించాలని వారు తెలియజేశారు. చిన్న తిరుపతి గా పిలవబడే మన్యంకొండలో త్వరలోనే 15కోట్లతో ఏసి ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నామని, ఈ సంవత్సరం 100 పెళ్లిళ్లు జరుపుకునే విధంగా ఒక పెద్ద షెడ్ నిర్మిస్తున్నామని అదేవిధంగా భక్తులు విడిది చేయడానికి ప్రాంగణంలో 18 గదులు నిర్మించామని శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో లేనటువంటి అతిపెద్ద రోప్ వే మన్యంకొండ లో ప్రారంభించబోతున్నామని రోప్ వే నిర్మాణానికి టెండర్లు కూడా పిలవడం జరిగిందని తెలియజేశారు.స్వామి వారి విగ్రహం కృష్ణ నదిలో దొరికిందని ప్రతీతి అని, ఆ కృష్ణ జలాలతో స్వామివారిని రోజూ అభిషికించాలనే గుట్టపై మిషన్ భగీరథ పంప్ హౌజ్ నిర్మించామని, మన్యంకొండ దేవలయ భూమి దాదాపు 320 ఎకరాలు ఉందని, ఇక్కడ అన్నదాన మరియు ప్రసాద సత్రాలు, మన్యంకొండ చెరువులో బోటింగ్ ప్లాన్ చేస్తున్నామని, త్వరలోనే మన్యంకొండ ప్రాంతాన్ని ఒక మంచి పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని మన్యంకొండ దేవాలయం పైన 50 గదులు ఉండేలా కార్యాచరణ చేస్తున్నామని తెలంగాణ లోనే గొప్ప దేవాలయంగా మన్యంకొండ గుడిని అభివృద్ధి చేస్తామని మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ కేసి నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేష్, అబ్దుల్ రహమాన్, నాయకులు సుబ్బయ్య, వేణుగోపాల్, లోకయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుద్విజయం గౌరిట సాహితి విజయం



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: ప్రముఖ ప్రాచీన సాహిత్య కృషీవలుడు కీ.శే.ప్రతికంఠం చెన్నకృష్ణమరాజు రచించిన హనుద్విజయం గౌరిట గ్రామ సాహితీ విజయమని జాతీయ సాహిత్య పరిషత్ అద్యక్షులు.కసిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం తిమ్మాజి పేట మండలం గౌరిట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ కవి మహమ్మద్ జహంగీర్ సంపాదకత్వంలో పునర్ముద్రించిన హనుద్విజయం నాటక కావ్యాన్ని కసిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన సభకు ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య సభాధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా హజరైన కసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భక్తి గొప్పదా శక్తి గొప్పదా అనే ఇతివృత్తం తెలియజేసేదే ఈ పుస్తకమని, అంజనేయుడి వీరరసాన్ని పలికించిన శక్తివంతమైన కావ్యమని యయాతి రాముల వారి మధ్య జరిగే అద్భుతంగా చిత్రించారని చెన్నకృష్ణమరాజు 16 పుస్తకాలను రచించినట్లు పరిశోధనలో తెలిసిందని వాటనన్నిటిని పునర్ముద్రించాలని అన్నారు. ఇంకా గౌరిట గ్రామంలో చాలా మంది కవులు రుబాయిలు శతకాలు రాశారని వాటినన్నిటిని వెలికితీయాలని అన్నారు.ప్రముఖ కవి కర్నాటి రఘురాములు గౌడ్ హనుమద్విజయం పుస్తకాన్ని పరిచయం చేస్తూ వందేళ్లకిందట వచ్చిన నాటక పుస్తకాన్ని పునర్ముద్రించిన మహమ్మద్ జహంగీర్ అభినందనీయుడని అయిదు అంకాలతో 150 పద్యాలు దరువులతో యక్షగాన నాటకాన్ని రాసిన చెన్నమకృష్ణమరాజు అతి ప్రతిభావంతమైన కవి అని ప్రథమాంకంలో రకరకాల వడ్లపేర్లు చేపల పేర్లు వివరంగా వర్ణించారని ఛందస్సులతో పద్య ప్రతిభను కవి చూయించారని ప్రజావ్యవహారంలో ఉన్న జీవన విదాన పదాలను తన రచనలో పొందుపరుచడం విశేషమని చెన్నకృష్ణమరాజు ప్రతిభను కొనియాడారు. అనంతరం పాలెం డిగ్రీకళాశల ప్రిన్స్ పాల్ పెబ్బేటిమల్లికార్జున్ మాట్లాడుతూ సాహిత్యమే సమాజహితమని బావించిన జహంగీర్ గొప్ప ఆదర్శవంతుడని ఈ పుస్తకం తేవడం అభినందనీయమని అన్నారు. వరిదాన్యం పంటల రకాలను మత్స్యకారుల చేపల రకరకాలను ఇందులో అలనాటి చరిత్రనుఈ పుస్తకంలో పొందుపరిచారని ఇది చిరస్మరణీయమని సాహిత్యాన్ని సాహిత్యంగానే చూడడం గొప్ప విషయమని తన గ్రామానికి చెందిన వందేళ్ల కింద రాసిన రచనను వెలితీసి కవిని నిలబె ట్టిన ఘనత జహంగీర్ దే నని కొనియాడారు. అనంతరం సభలో అతిథుల ందరికి ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కందికొండ మోహన్.ఎదిరెపల్లి కాశన్న,కపిలవాయి అశోక్ బాబు ముచ్చర్ల దినకర్ ,వెంకటేశ్వరరాజు రామచెంద్రరాజు నారాయణ కుటుంబ సభ్యులు గ్రామప్రజలు గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలి

వనపర్తి, ఫిబ్రవరి 20, మనం ప్రతినిధి: వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి అంజనికుమార్ పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం డిజిపి కార్యాలయం నుండి పోలీసు ఉన్నతాధికారులు, పోలీసుకమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను డిజిపి ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. వనపర్తి జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూిఎస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి వివరించారు.పెండింగ్ లో వున్న కేసులను తగ్గించడం కోసం తీసుకుంటున్న చర్యలను డిజిపి అభినందించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్‌లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉండాలనే లక్ష్యంతో సాంకేతికపరమైన సంస్కరణలు తీసుకురావాలని, తద్వారా మంచి ఫలితాలు, సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పం పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీసుశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి గారు ఆదేశించారు.



## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

## రైతు దంపతుల ఔదార్యం

**- ప్రభుత్వ పాఠశాలకు మూడు ఫ్యాన్ల బహుకరణ**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలకు రైతు దంపతులు బంగారు శిరీష జగదీష్‌లు తమ వంతు సహకారం అందించి దాతృత్వాని చాటుకున్నారు. లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం, తరగతి గదుల అవసరం నిమిత్తం ఆ గ్రామానికి చెందిన రైతు దంపతులు బంగారు శిరీష జగదీష్‌లు రూ 5 వేల రూపాయల విలువ చేసే మూడు సీలింగ్ ఫ్యాన్ల ను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేసిన కార్యక్రమంలో రైతు దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాల ఉపాధ్యాయ బృందానికి మూడు ఫ్యాన్లను వితరణగా అందజేశారు. కాగా వేసవి తాపాన్ని గుర్తించి ఉదార స్వభావంతో పాఠశాలకు ఫ్యాన్లను అందజేసిన శిరీష జగదీష్ దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, కల్పన, ఎం.ఏ బాసిద్, విద్యాభిమానులు వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్‌యే

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని అమరవీరుల ఆత్మబలిదానాలే తెలంగాణ రావడానికి కారణం అని ఫిబ్రవరి 20 చరిత్రలో నిలిచిపోయిన రోజని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగం స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 20 రాజ్య సభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన రోజు అని ఆత్మబలిదానాల ఫలితంగా తెలంగాణ ఇచ్చిన సందర్భంగా అమరవీరులకు నివాళులుగా రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఈ రోజు అద్భుతమైన దినం అని తెలంగాణ ఆకాంక్షను రాజ్య సభలో 20వ తేదీన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, మన్‌మోహన్ సింగ్, దివంగత జైపాల్ రెడ్డి సహకారంతో తెలంగాణ వచ్చిందని వివరించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు రుణపడి ఉండాలని అన్నారు. లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ ప్రభుత్వం చేస్తుందని తెలంగాణను కొల్లగొడుతున్నారని కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ ఉందని అన్నారు. తీవ్రమైన అన్యాయాన్ని, దుర్మార్గానికి కేసీఆర్ పాల్పడుతున్నారని తీవ్ర స్థాయిలో కేసీఆర్‌పై ధ్వజమెత్తారు. చివరకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆయన అన్నారు. తెలంగాణ తెచ్చింది, ఇచ్చింది కాంగ్రెస్ అని వివరించారు. వచ్చేది కాంగ్రెస్ అని రాష్ట్రంలో అధికారం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తెలంగాణ స్ఫూర్తితో ముందుకు సాగాలని హాత్ సే హాత్ జోడో యాత్రను జయప్రదం చేయాలని నాగం కోరారు. తాడూరు మండలం కొత్తకోడూర్ గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పీటీసీ రోహిణి, కాంగ్రెస్ మండల తిమ్మాజిపేట అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, లక్ష్మయ్య, మాజీ సింగిల్‌విండో చైర్మన్ పాండు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఐసీసీ మెంబర్‌గా తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త కాపు శివసేన రెడ్డి నియామకం

వనపర్తి, ఫిబ్రవరి 20, మనం ప్రతినిధి: తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త కాపు శివసేన రెడ్డిని ఏ ఐ సి సి మెంబర్‌గా రాహుల్ గాంధీ నియమించడంతో వనపర్తి జిల్లా కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి నియోజకవర్గం పెద్దగూడెంలో జన్మించిన శివసేన రెడ్డి మామూలు కార్యకర్తగాపనిచేస్తూ నాయకులుగా ఎదిగి ఎన్నో పదవులు వస్తున్న సున్నితంగా తిరస్కరిస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికై చురుకుగా పనిచేస్తున్నందున అధిష్టానం గుర్తించి ఆయనకు ఏఐసిసి సభ్యునిగా నియమించారని ప్రజలు,కార్యకర్తలు నాయకులు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు.

## పోలీస్ ప్రజావాణికి 14 ఫిర్యాదులు పిర్యాదు దారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

వనపర్తి, ఫిబ్రవరి 20, మనం ప్రతినిధి: వనపర్తి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 14 మంది ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.జిల్లా పోలీసులు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో 10, భూ ఫిర్యాదులు, 01, భార్యాభర్తల ఫిర్యాదులు, 03,పరస్పర గొడవల ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ తెలిపారు.

## కేఫ్టేరియా నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒక సంవత్సరం పాటు కేఫ్టేరియాను నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల సంచాలకులు డాక్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కేఫ్టేరియాను నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న వారు కాలేజ్ డెవల్మెంట్ సొసైటీ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ మహబూబ్‌నగర్ పేరిత రూ.2000 దరఖాస్తు ఫీజును డీ డి రూపంలో చెల్లించి, పూర్తి చేసిన దరఖాస్తులను షీల్ కవర్‌లో ఉంచి ఈ నెల 25 న మధ్యాహ్నం 3 గంటలలోగా,ఎదిర లో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల సంచాలకుల కార్యాలయంలో దాఖలు చేయాలని కోరారు. నిర్ణీత దరఖాస్తు ఫారాలను ప్రభుత్వ వైద్య కళాశాలలోని కార్యాలయ వేళలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు ,ఈ నెల 21 నుండి 25 వరకు పొందవచ్చు అని ఆయన వెల్లడించారు. సీల్ కవర్లో వచ్చిన దరఖాస్తులన్నీఈ నెల 27 న పరిశీలించి కేఫ్టేరియాను కేటాయించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

## హైదరాబాద్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్ నుండి రాయచూర్ వెళ్లే వాహనాలకు దారి మళ్లింపు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల మధ్యగల న్హెచ్-167 హైవే నందు గల కృష్ణా నదిపై నారాయణపేట్ మరియు రాయచూరు జిల్లాల బోర్డలో గల వంతెన ( బ్రిడ్జ్ ) మరమ్మతులు జరుగుతవి కావునా తేది 22.02.2023 నాడు ఉదయం 8 గంటల నుండి 25.02.2023 వరకు నాలుగు రోజులు వివిధ దారులనుండి వచ్చే వాహనాలకు దారిమల్లింపు క్రింది విదంగా వున్నాయి కావున వాహనదారులు పోలీసు వారికీ సహకరించగలరని జోగులాంబ జోన్-7 ఐపీఎస్ అధికారి ఎల్ఎస్ చౌహాన్ తెలియజేశారు. 1. హైదరాబాద్ నుండి వైపుగా వెళ్లే వాహనదారులు జడ్చర్ల, భూత్పూర్, కొత్తకోట, పెబ్బేర్, ఏర్రవల్లిచౌరస్త నుండి (కుడివైపు తిరిగి) గద్వాల్, కేటిదొడ్డి నుండి రాయచూర్ వైపు వెళ్లవలేను.2. వికారాబాద్, కొడంగల్, తాండూర్, కొస్గి, మహ్మదాబాద్, హన్వాడ, మహబూబ్ నగర్ చుట్టూ ప్రక్కల గ్రామాల లోని వాహనాలు, టౌన్ పోలీస్ స్టేషన్ వయా భూత్పుర్, కొత్తకోట, పెబ్బేర్, ఎర్రవల్లి చౌరస్తా (కుడివైపు తిరిగి) గద్వాల్, కేటిదొడ్డి నుండి రాయచూర్ వైపు వెళ్ళవలేను.

# గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి



ఖమ్మం, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): ఖమ్మం జిల్లాలో గత నాలుగు నెలల నుండి గ్రామాలలో పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే జీతాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ అప్పారావు జిల్లా కార్యదర్శి పి రామదాస్ డిమాండ్ చేశారు. సోమవారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో అప్పారావు, రామదాసు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 12 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు నిత్యం గ్రామాలను పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్నారు కానీ వారికి నెలవారి వచ్చే వేతనాలు సక్రమంగా రాక కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని వారి ఆరోపించారు, జిల్లాలో కలెక్టర్ ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ఫలితం లేదని, దాదాపు మూడు నెలల నుండి జీతాలు రాక కార్మిక కుటుంబాలు తీవ్ర దుర్భరమైన జీవనం సాగిస్తున్నారని వారు ఆరోపించారు, కావున వెంటనే జిల్లా అధికారులు స్పందించి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, ఇప్పటికీ చాలీచాలని వేతనాలతో జీవనం గడుస్తున్న కుటుంబాలకు వచ్చే వేతనాలు సక్రమంగా రాక ప్రతిరోజు జీతాల కోసం ఎదురుచూస్తున్నారని వారన్నారు, కావున వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలను చెల్లించాలని, ఆదివారం సెలవు ఇవ్వాలని,సర్పంచ్ లు కార్యదర్శుల వేధింపులు నిలిపివేయాలని,లేనియెల్ల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు, పంచాయతీ కార్మికులు తమ వేతనాల పెంపుదల కోసం బకాయిల కోసం భవిష్యత్తులో జరిగే ఆందోళనకు సిద్ధంగా ఉండాలని వారి పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బిక్షం, నారాయణ, వెంకటేశ్వరరావు, నరేష్, సైదులు, రాజు, రాంబాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.

**రెండు నెలలు జీతాలు లేక ఇబ్బంది పడుతూ పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు**







మధిర, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): మధిర మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 51 జీవో ప్రకారం మల్టీపర్పస్ వర్కర్లుగా కెసిఆర్ ఆదేశాల మేరకు గ్రామాన్ని ఉదయం ఐదు గంటలకే నిద్రలేచి వీధిలైట్లు ఆర్పి ,నీటి సరఫరా చేసి గ్రామంలో కరోనా విజృంభిస్తున్న తరుణంలో వారి భార్య పిల్లలు ఉన్నారని ఆలోచించకుండా కూడా గ్రామం లో ఎవరికైనా కరోనా వచ్చిన వాళ్ల ఇంటికి వెళ్లి పలు కార్యక్రమాలు నిర్వహించిన వారికి అండగా ఉన్నామని గ్రామపంచాయతీ కార్మికులు వ కావలసిన సహాయ సహకారాలు అందించిన కూడా గ్రామ కార్మికుల కుటుంబానికి భరోసా లేదని, గ్రామంలో వాటర్ లైన్ మరమ్మత్తులు, ఇతర కార్యక్రమాలు, ఓటర్ ఐడి కార్డు అప్డేట్, గ్రామంలో ఎవరైనా చనిపోతే వారి ఇంటి ముందు పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా బ్లీచింగ్ చల్లడం, గ్రామంలో రాజకీయ నాయకులు, అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు గ్రామాన్ని పరిశుభ్రపరిచి వారికి సహాయ సహకారాలన్నించుతున్నప్పటికీ న జాలి దయ అనేది లేకుండా నేటికీ మాకు వచ్చే కొద్దిపాటి జీతాలు రాక బతుకు బారమై జీతాలు ఇకనైనా పడతది అనే ఆలోచనతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు అధికారులు కానీ రాజకీయ నాయకులు కానీ ఎవరో కూడా మా సమస్యలపై వారి యొక్క ఆర్థిక ఇబ్బందులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వారిని గుర్తుచే స్థాయిలో ఎవరూ కూడా లేరు. మంత్రి వారు ఓ సఫాయి అన్న నీకు సలాం అని ఒక నమస్కారం పెట్టి చేతులు దులుపుకున్నాడు₹ తప్ప ఆ కుటుంబాలకు అధికారంలో ఉన్న ప్రభుత్వం అండగా ఉండి వారికి కావలసిన పిఎఫ్ మరియు ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని ఆలోచన చేయట్లేదు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మంత్రులకు, ప్రతిపక్ష నాయకుడు బట్టి విక్రమార్క , అధికారులకు కార్మిక సోదరులు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన వాటి తీసుకొని చెత్తబుట్ల పడేయడం తప్ప వాటిపై చర్చించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆలోచన ఎవరు చేయలేదు గ్రామ పంచాయతీ కార్మికుల అనారోగ్య పాలు అయితే వారి కుటుంబాలు అప్పులు చేసి ఆరోగ్యం కుదుట పడిన తర్వాత వడ్డీలు కట్టలేక జీతాలు సరైన టైం లో పడక బతుకుతారమై కొంతమంది కార్మికులు చనిపోతుంటే మరి



కొంతమంది వడ్డీలు కట్టలేక తనువు చాలిస్తున్నారు. బంగారు తెలంగాణలో అయినా గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు మారుతాయి అనుకుంటే అది పొరపాటే గ్రామపంచాయతీలో పనితనం వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులు మీకు ఇస్తే మీరు జీతాలు మాకు కట్ చేస్తారు, ఈ అవార్డులు వచ్చింది అంటే అది గ్రామ సర్పంచి మరియు గ్రామ కార్యదర్శి గ్రామపంచాయతీ కార్మికుల యొక్క సమన్వయంతో తప్ప ఎవరి గొప్పతనం చూసి ఇస్తారు అని కూడా ఆలోచించరు ఇటువంటి ఎన్నో అవమానకరమైన బాధలు భరిస్తూ కూడా వారి మొహంపై చిరునవ్వు ఎప్పటికీ తొలగిపోదు మా నాయకుడు నా పంచాయతీ కార్మికులకు అన్యాయం చెయ్యడు అనే ఆలోచన తప్ప మరి వేరే ఆలోచన లేదు మీడియా మిత్రులకు చేతులు జోడించి నమస్కారం చేస్తున్న అయ్యా మీరు మా సమస్యలపై పోరాటం చేయవద్దు కానీ మేము పోరాటం చేసేదాన్ని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు ప్రచురించగలరు అని చేతులు జోడించి నమస్కరించుకుంటూ వేడుకుంటున్నాము. అత్యంత అవమానకర, ఆర్థిక అనారోగ్యం బాధలు భరిస్తుబతుకు భారమై ముందుకు సాగుతూ ఓ పంచాయతీ కార్మికుడి ఆవేదన పత్రికా ముఖంగా.

**పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్స్ వేతనాలు విడుదల చేయాలి**

భద్రాచలం, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): భద్రాచలం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటియుసి పట్టణ కార్యదర్శి బల్లా సాయికుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలల నుండి వేతనాలు రాకపోవటం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .వెంటనే కార్మికులకు పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలను విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని అన్నారు. భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ కావున మున్సిపాలిటీ తరహా భద్రాచలం గ్రామపంచాయతీలో పని చేస్తున్నటువంటి కార్మికులకు ఆదివారాన్నింగా ప్రకటించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాయల రాములు గుంజ చెన్నకేశవ పోలిశెట్టి శ్రీనివాస్ గుంజ ఎంకన్న రాయల సాయి పుష్ప చెంచల శ్రీను నాగరాజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి... పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో పది కిలోమీటర్ల పాదయాత్ర
- కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికులు




భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి): గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతనం 26 వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పాల్వంచ మండలం జగన్నాధపురం పెద్దమ్మ తల్లి గుడి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పది కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల తోటి వెట్టిచాకిరి చేయిస్తుందని విమర్శించారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారం మరియు పండగ సెలవులను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న మూడు నుండి ఐదు నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు . పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని బిల్ కలెక్టర్లు, కారోబార్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది .అన్ని పంచాయతీ కార్యాలయాల్లో మహిళా కార్మికులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది .గోదావరి వరదల సందర్భంగా కష్టపడి పని చేసిన కార్మికులకు ఒక నెల వేతనాన్ని ఇన్సెంటివ్ గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పంచాయతీ కార్మికులకు మాత్రమే గోదావరి వరదలు ఇన్సెంటివ్ ఇచ్చి మిగిలిన కార్మికులను విస్మరించడం అన్యాయమని పేర్కొన్నారు బిల్ కలెక్టర్లు, కరోబార్ లకు లకు ప్రత్యేక హోదాను కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో 2021 జనాభా లెక్కల ప్రాతిపదికన కార్మికులను నియమించాలని కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని సిఐటియు డిమాండ్ చేసింది. పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం తగదని అత్యంత అట్టడుగు వర్గాలకు సంబంధించిన కార్మికులు పంచాయతీ కార్మికులని వారి సేవలను మాటల్లో పొగుడుతూ వేతనాలు, సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వం వివక్షత చూపుతోందని విమర్శించారు. ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయకపోతే ఫిబ్రవరి 28వ తేదీన జరుగుతున్న చలో హైదరాబాద్ అనంతరం నిరవధిక సమ్మె నిర్వహిస్తామని కార్మికుల సమ్మె నిర్వహిస్తే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఐటియు నేతలు హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం సతీష్ కుమార్ అధ్యక్షతన కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా జరిగింది ధర్నా అనంతరం నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిపిఓ కు సమస్యలపై వినతి పత్రాన్ని అందచేసారు. పాదయాత్ర సందర్భంగా పాల్వంచలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల విద్యార్థులు పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. జిసిసి హమాలీ యూనియన్ జిల్లా కమిటీ తరుపున ప్రెసిడెంట్ మొగిలి పాదయాత్రకు సంఘీభావాన్ని తెలియజేచారు. ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ అలాగే పాల్వంచ భద్రాచలం రోడ్డు హమాలి యూనియన్ హాస్పటల్ సానిటరీ వర్కర్స్ యూనియన్ పాదయాత్రకు మద్దతు ప్రకటించాయి. ఈ పాదయాత్రలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ జిల్లా ఆఫీస్ ఆపీసు బెరర్లు గద్దల శ్రీనివాస్, పిట్టల అర్జున్ , డి వీరన్న, కే సత్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్, ఉప్పుతల నరసింహారావు, భూక్య రమేష్, సిఐటియు మండల కన్వీనర్లు బర్ల తిరుపతయ్యా, నరసింహారావు, నిమ్మల మధు, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్వర్కర్స్ యూనయన్ నాయకులు సాయి రత్న ,శివకృష్ణ, కళ్యాణ్, తోకలు నరేష్, రంగా, పద్మ, జక్కుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

- మల్లేపల్లి, రాములు తండా, బావోజి తండా, జింకల్ తండా, పరికలబొడు తండా గ్రామాల్లో
- మొత్తం 30 పనులకు గాను రూ.1.13 కోట్ల పనులు ప్రారంభం



ఖమ్మం, ఫిబ్రవరి 20 (మనం బ్యూరో): ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాల్లో చేపట్టిన 36 పనులకు గాను రూ.1.13 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. మల్లేపల్లి గ్రామంలో 9పనులకు గాను రూ.26.20 లక్షలు, రాములు తండా గ్రామంలో 5 పనులకు గాను రూ.20 లక్షలు, బావోజి తండా గ్రామంలో 11 పనులకు గాను రూ.33 లక్షలు, జింకల్ తండా గ్రామంలో 9 పనులకు గాను రూ.26.10 లక్షలు, పరికలబొడు తండా గ్రామంలో 2 పనులకు గాను రూ.7.75 లక్షలు మొత్తం రూ.1.13 కోట్ల రూపాయల విలువైన సీసీ రోడ్లు, సీసీ కాల్వలను ప్రారంభించారు.ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలోనే అత్యధిక నిధులు కేటాయించడం జరిగిందని, కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి గ్రామంలో బీటీ, సీసీ రోడ్లతో పాటు, ప్రతి గల్లీలో సిసి రోడ్లు వేసి అన్ని సౌకర్యాలు కల్పించామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మలోత్ గౌరీ, తహసీల్దార్ నర్సింహారావు, ఎంపీడీఓ రామకృష్ణ, పీఆర్ ఏఈ ఆదిత్య రాజ్, వ్యవసాయ శాఖ ఏఓ భాస్కర్, ఆయా గ్రామాల సర్పంచ్ లు, వార్డు సభ్యులు, నాయకులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటుగా నిలుస్తామని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో నూతనంగా 48.3 లక్షల రూపాయలతో మంజూరైన సీసీ రోడ్లకు, 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం సింగరేణి వారి సౌజన్యంతో గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, గ్రామంలో 1 కోటి రూపాయలతో నిర్మాణం అవుతున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం గ్రామానికి చెందిన గొర్ల వెంకట రెడ్డి గ్రామంలో ఇటీవల చనిపోయిన 8 మంది మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5000 చొప్పున ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా రూ 50 వేల రూపాయలను అందజేశారు.

**పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర**



సత్తుపల్లి మండలం, తుంబురు గ్రామంలో అనారోగ్యానికి గురై హాస్పిటల్‌లో వైద్యం చేయించుకున్న పలువురిని సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన సాధు బిక్షమయ్య, కారు మంచి రాంబాబులు అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకోక వారిని పరామర్శించారు ఏచూరి పుల్లయ్య కాలు విరగగా వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల గ్రామానికి చెందిన నన్నాల నరసింహారావు మరణించగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీటితో పాటు జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జడ్పిటిసి కూసంపూడి రామారావు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ శంకరరావు, సొసైటీ అధ్యక్షులు చికుకుర్తి కృష్ణమూర్తి, గ్రామ సర్పంచ్ మోదుగు నీలిమ, కొప్పుల అప్పరావు, ఉప సర్పంచ్ మోరంపుడీ శ్రీనివాసరావు, నిమ్మగడ్డ కృష్ణమూర్తి, పినిబోయిన వెంకటేశ్వర రావు, మాదిరాజు శర్మ, మాన్నేని శ్రీనివాస రావు, దేవరపల్లి ప్రసాద్, దేవరపల్లి సత్య నారయణ, ఉండవల్లి శ్రీను, తాళ్లూరి రామారావు తదితులున్నారు.

## బంగారు, వెండి పతకాలు సాధించిన జిల్లా పోలీసు జాగిలాలు

- ఎస్పీ కార్యాలయంలో జాగిలాలను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి





భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పోలీసు జాగిలాలు బంగారు వెండి పతకాలు సాధించడం పట్ల జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి సోమవారం అభినందనలు తెలియజేశారు. తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన పోలీస్ జాగిలాలకు గత సంవత్సరం జూన్ మాసం నుండి ఈనెల 16 వ తేదీ వరకు మొయినాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ ఇంటిలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ నందు శిక్షణ ఇప్పించడం జరిగిందని, 8 నెలల శిక్షణ ముగిసిన అనంతరం ఏర్పాటు చేసిన పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన గ్రేసి బంగారు పతకాన్ని, ,రెండవ స్థానంలో నిలిచిన రీనా కు వెండి పతకాన్ని గెలుచుకున్నాయని ఎస్పీ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేటాయించబడిన నార్కోటిక్స్ విభాగంలో శిక్షణ పొందిన ఈ రెండు జాగిలాలు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలను గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఈ సందర్భంగా తెలియజేసారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో గ్రేసీ, రీనాలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసు జాగిలాల సంరక్షణకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలను పాటించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి సాయి మనోహర్, ఏఆర్ డిఎస్పీ విజయ్ బాబు, ఆర్ఐలు దామోదర్, సోములు మరియు ఏఆర్ ఎస్సు పెంటోజిరావు, హెడ్ కానిస్టేబుల్ నాగుల్ మీరా(రీనా హాండ్లర్), కానిస్టేబుల్ వెంకటేష్ (గ్రేసీ హాండ్లర్) తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కొత్తగూడెం

## నేడు కారేపల్లి, మధిరలో ఎంపీ నామ పర్యటన



ఖమ్మం, ఫిబ్రవరి 20 (మనం బ్యూరో): బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పారమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఖమ్మం జిల్లా వైరా, మధిర నియోజక వర్గాల్లో స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులతో కలసి విస్తృతంగా పర్యటిస్తారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఖమ్మం కార్పొరేషన్ తో పాటు వైరా నియోజక వర్గంలోని కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి, అప్పాయిగూడెం, రొట్టమాకిరేవు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ తో కలిసి పర్యటించి, ఆయా గ్రామాల్లో నిర్మించిన రైతు వేదికలను నామ ప్రారంభిస్తారు. అనంతరం జెడ్పీ ఛైర్మన్ లింగాల కమలరాజుతో కలసి, మధిర పట్టణంతో పాటు మండలంలోని మహాదేవపురం, చిలుకూరు, ఖమ్మంపాడు, నిధానపురం, మాటూరుపేట, మాటూరు తదితర గ్రామాల్లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొంది. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించి, ఓదారుస్తారని తెలిపింది. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని, కార్య క్రమాలను విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

## తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టండి

- ఎంపీపీ రేగా కాళిక



కరకగూడెం, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): వేసవికాలం ప్రారంభమవుతుండడంతో గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీపీ రేగా కాళిక అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ అధికారులు మండల సిబ్బంది అనవసర గ్రామపంచాయతీ సర్పంచులు కార్యదర్శులు సమన్వయం చేసుకుంటూ ప్రజలకు వేసవికాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆమె అన్నారు. మిషన్ భగీరథ నీళ్ల ప్రతిరోజు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గంగా గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకుల ద్వారా వాటర్ సప్లై చేయాలని ఆమె అన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అధికారులు అందరూ సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆమె కోరారు. ప్రతి అధికారి గ్రామపంచాయతీలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించాలని, ఈనెల 25వ తేదీన జరిగే సర్వసభ్య సమావేశానికి ప్రజా సమస్యల మీద చర్చించడానికి సర్పంచులు సిద్ధంగా ఉండాలని ఆమె అన్నారు. అధికారులు తమ ప్రగతి నివేదికలతో పాటు గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలని సమస్యలు ఉంటే సభ దృష్టికి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు.

## కంటి వెలుగు కార్యక్రమం పేదల పాలిట వరమే

- కంటి వెలుగు శిభిరాన్ని సందర్శించిన ఎంపీపీ గుమ్మడి గాంధీ




పినపాక, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): పినపాక మండలంలో పోట్లపల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్ నందు జరుగుతున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ సోమవారం సందర్శించారు. ఈ వైద్య శిబిరంలో మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ పినపాక మండలంలో 19వ తారీకు నుండి ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం ఎంతోమందికి కంటి చూపును ప్రసాదిస్తుందన్నారు. కళ్ళజోళ్ళు కొనలేని పేదవారికి ఈ శిబిరం ఒక వరం లాంటిది అన్నారు. ఇప్పటివరకు మండలంలో 22 కంటి వెలుగు శిబిరాలు నిర్వహించడం జరిగిందని 2977 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 803 కళ్ళజోళ్ళు అందజేశామని తెలియజేశారు. 746 కళ్ళజోళ్ళు అవసరం ఉన్నవారిని గుర్తించామని నెల రోజుల్లో వారికి కూడా కళ్ళజోళ్ళు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాభవాని, డాక్టర్ దినేష్ కుమార్, నేత్ర వైద్యాధికారి సంజీవరావు, డిఇఓ జ్యోతి, ఏఎన్ఎంలు భారతి ,పార్వతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్జేసి జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ పార్టీ వేడులు



ఖమ్మం, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): ఖమ్మం ఆర్జేసి జూనియర్ కళాశాల ఫెయిర్ వెల్ పార్టీ వేడుకలు సోమవారం నగరం లోని ఎం.బి. గార్డెన్స్‌లో ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ముఖ్య అతిది గా హాజరై మాట్లాడారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అదే విదంగా ఈ విద్యా సంవత్సరంలో పలు విభాగాలలో తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కృష్ణ బహుమతి ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమిస్తే దేనినైనా సాధించ వచ్చు నని అన్నారు. తమ కళాశాలలో విద్య నభ్య సించి ఎంతోమంది సైంటిస్టులుగా, ప్రభుత్వ అధికారులుగా ఎదిగారని తెలిపారు. అంతే కాకుండా పలువురు విద్యార్థులు కళాకారులుగా స్థిర పడినట్లు తెలిపారు. అదే విదంగా కళాశాల నుండి 20వేల మందికి పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఆ ఒరవడిని కొనసాగిస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పీజీ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యం.శివ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీ పతి, వైస్ ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, జూనియర్ కళాశాల ఇంచార్జ్ లుఉపేందర్ రాంబాబు, ఎస్‌బి ఐటి కళాశాల ఎకడమిక్ డైరెక్టర్ శివ ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ జి.రవినాయక్**



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన అన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా కొన్ని ఫిర్యాదులను మండల తహసిల్దారులు, ఎంపీడీవోలతో మాట్లాడుతూ సంబంధిత ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా అధికారుల ద్వారా పరిష్కారమయ్యే ఫిర్యాదులపై కూడా ఆయా జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని ఫిర్యాదుదారు ఎదురుగానే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.కాగా ఈ సోమవారం సుమారు 50 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ఈ ఫిర్యాదులలో భూ సంబంధిత సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి కల్పనకు సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయి. స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ ,ఆర్డీవో అనిల్ కుమార్, డిఆర్డిఓ యాదయ్య, జెడ్పిసిఈఓ జ్యోతి ,జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు .

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**- కలెక్టర్ పి.ఉదయ్ కుమార్**

**- ధరణి పై వచ్చిన 110కి పైగా దరఖాస్తులను నేరుగా పరిష్కరించిన కలెక్టర్**



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారం పై వచ్చిన 37 ఫిర్యాదులను కలెక్టర్ ఉదయ్ కుమార్ స్వీకరించారు.వచ్చిన ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపై ధరణిలో నమోదు చేసుకున్న సమస్యల పరిష్కారంకై వచ్చిన 110కి పైగా దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే దరఖాస్తుదారుని ముందరే కంప్యూటర్లో నేరుగా పరిష్కరించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతిలాల్, డిఆర్డిఏ పిడి నర్సింగరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



భువనగిరి, ఫిబ్రవరి20(మనం న్యూస్): ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్‌హాల్‌లో నిర్వహించబడిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి 24 ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులలో రెవిన్యూశాఖ 20, మున్సిపల్‌శాఖ, వైద్యశాఖ, ఉపాధి కల్పనశాఖ, మిషన్ భగీరథశాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరచారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ**



పెద్దపల్లి,ఫిబ్రవరి20(మనంప్రతినిధి): ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను తక్షణమే పరిశీలన చేసి వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుండి (29) దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరణకు గురైన దరఖాస్తుల విషయమై సవివర మైన వివరణను సంబంధిత దరఖాస్తుదారులకు తెలపాలని కలెక్టర్ సూచించారు.

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో

# అంతరం లేకుండా చూసుకోవాలి

**- ఆఫీస్ ద్వారా సమర్పించే ఫైళ్ల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్**



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అంతరం లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ పథకాల అమలులో ఇతర శాఖల అధికారుల సమన్వయం, సహకారం అవసరముంటుందని ,అలాంటి పరిస్థితుల్లో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పథకాలను అమలు చేయాలని, ఈ విషయంలో ఎలాంటి అంతరం ఉండకుండా చూసుకోవాలని కోరారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు, అదేవిధంగా ఇతర ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించడమే కాకుండా ఆఫీస్ ద్వారా సమర్పించే ఫైళ్ల పరిష్కారం పై కూడా జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. దీంతోపాటు నివేదికల సమర్పణ లో అలసత్వం వహించవద్దని అన్నారు. అసంఘటితరంగ కార్మికులందరిని ఈ- శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసి వారికి సామాజిక భద్రతతో పాటు, వివిధ సంక్షేమ పథకాలను అందించడంలో జిల్లా అధికారులు పూర్తి సహకారం అందించాలని, దీనివల్ల కార్మికులకు మేలు కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఇందుకుగాను ఆయా శాఖల వారీగా పనిచేస్తున్న కార్మికుల వివరాలను జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కు అందజేయాలని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులను గుర్తించడంతోపాటు, వారందరూ ఈ- శ్రమ్ కింద విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకొని డ్రైవ్ లా నిర్వహించి 16 నుండి 59 సంవత్సరాలలోపు ఉన్న అసంఘటిత కార్మికులందరూ ఈ పథకం కింద చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు .ఈ- శ్రమ్ కింద నమోదు చేసుకునేందుకు ఎలాంటి ప్రవేశ రుసుము ఉండదని, అసంఘటిత కార్మిక రంగంలో ఉంటే సరిపోతుందని, అలాంటి వారు ఈ- శ్రమ్ పోర్టల్ లో నమోదైనట్లయితే, ఒకవేళ ప్రమాదవశాత్తు మరణించినట్లయితే 2 లక్షల రూపాయల బీమా, అంగవైకల్య బీమా కూడా వస్తుందని తెలిపారు. జిల్లాలో ఈ పథకం కింద మొత్తం 2లక్షల 87,993 మంది కార్మికులను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 50 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని ,తక్కిన వారిని రిజిస్ట్రేషన్ చేయించడంతోపాటు, ఇంకా గుర్తించని వారిని కూడా గుర్తించి అందరూ లబ్ధి పొందే విధంగా చూడాలని ఆయన ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఉపకార వేతనాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ సాధ్యమైనంత త్వరగా స్కాలర్షిప్లకు దరఖాస్తు చేసుకునే ప్రక్రియను పూర్తి చేయాలని, ఆధార్ అవసరమైన చోట ఎక్కువమంది విద్యార్థులు ఉన్నచోటుకు వెళ్లి ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వెంటనే ఆధార్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమీకృత జిల్లా అధికారుల కార్యా లయంలో ఆయా కార్యాలయంలో పనికిరాకుండా ఉన్న సామాగ్రిని తక్షణమే తొలగించాలని, అదేవిధంగా పనికిరాని ఫర్నిచర్ ను కూడా తీసివేయాలని, వాటిని ఇతర కార్యాలయాలకు, లేదా హాస్టళ్లకు పంపించాలని అన్నారు .ఇదే సమయంలో డిఓఎం ప్రకారం అవసరం ఉన్న ఫైళ్లు మాత్రమే కార్యాలయాలలో ఉంచుకుని తక్కినవి డిస్పోస్ చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.సీతారామరావు, జిల్లా అధికారులు ఈ సమ్మిళిత సమావేశానికి హాజరయ్యారు.

## ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలు సాఫీగా, పగడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



ఖమ్మం, ఫిబ్రవరి 20 (మనం బ్యూరో) : మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలు సాఫీగా, పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్ మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 15 నుండి మార్చి 2 వరకు ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి 4వ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్, మార్చి 6న ఇన్విరాన్ మెంట్ పరీక్షలు, 15 మార్చి నుండి ఇతర సబ్జెక్టుల పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ స్టేట్ బోర్డు, హైదరాబాద్ ఆదేశాలను జారిచేసిన క్రమంలో జిల్లాలో పరీక్షల నిర్వహణకు 63 పరీక్షా కేం ద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇట్టి కేంద్రాల్లో 17,890 మంది మొదటి, 17,967 రెండవ సంవత్సరం మొత్తంగా 35,857 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రాక్టికల్, థియరీ పరీక్షల ప్రశ్నపత్రాల భద్రపర్చుటకు పటిష్ట ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు పరీక్షా కేంద్రాలకు నిరంతరాయంగా విద్యుత్ చేయాలని, పరీక్షల సమ యంలో సమయానికి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గదిలో సిసి కెమెరా ల నిఘాలో ఉన్నట్లు స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో అనుమతించకూడదని ఆయన తెలిపారు. త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. కేంద్రం దగ్గర్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆయన అన్నారు. కేంద్రం లోపల, పరిసరాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, జెడ్పి సిఇఓ వివి. అప్పారావు, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవిబాబు, ఎస్బి ఏసిపి డి. ప్రసన్నకుమార్, జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖరశర్మ, జిల్లా వైద్యాధికారి డా. బి. మాలతి, ఆర్డీవోలు జ్యోతి, ప్రత్యూష, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి

**విజయం సాధించేవరకు విశ్రమించవద్దు..**

**మంత్రి కొప్పుల ఈశ్వర్**





పెద్దపల్లి,ఫిబ్రవరి20(మనంప్రతినిధి) రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సాధనే ల్యోంగా గులాబీ జెండాను ఎత్తి పార్టీ గెలుపే లక్ష్యంగా ,ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో రామగుండం నియోజకవర్గ బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, ఇంచార్జీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మంత్రి మాట్లాడారు. ఆలసత్వం ఆవాస్తవాలు, అబద్దాలు రాజ్యమేలుతాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ప్రతి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఒక సుక్షతుడైన సైనికుడిలా పనిచేయాలన్నారు. దేశంలో ఒప్పటి వరకు బీజేపీ 8ఏళ్ల పాలనంత దరిద్రమైన పాలన చరిత్రలోనే లేదన్నారు. గత పదెళ్ల కాంగ్రెస్ పాలన, నేటి బీజేపీ పాలనలపై చర్చపెట్టి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను కార్యకర్తలు చెడుగుడు ఆడాలన్నారు. రామగుండం నియోజకవర్గంలోని 259పోలింగ్ బూతుల్లో బూత్ ఇంచార్జీల నియామకం చేసుకొని, తొలుతగా బూత్ కమిటీలను నిర్మించుకోవడం శుభసూచకమన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరు వరకు పనిచేద్దామన్నారు. లక్ష్యసాధనలో నిరంతరం పార్టీ కోసం అకర్నిషలు శ్రమించాలని సూచించారు.

**కుట్రలు,కుతంత్రాలు తిప్పి కొట్టాలి**

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంల వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయాలని, ఎంతమంది ఎన్నికుట్రలు, కుతంత్రాలు పన్నినా వాటిని తిప్పికొట్టి విన్నింగ్ టీంగా ముందుండి పనిచేయాలని రామగుండం ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రామగుండం నియోజకవర్గంలో 2లక్షల40వేల మంది ఓటర్లున్నారని, ప్రతి వెయ్యి మందికి ఒకరా చొప్పున 259మందిని నియమించుకొని తర్వాత ఆప్రాంత సర్పంచ్, ఎంపీటీసీ, కార్పొరేటర్, కౌన్సిలర్లతో కలిసి పార్టీ పటిష్టానికి కృషి చేయాలన్నారు.

**అనవసర విషయాలను పక్కనపెట్టాలి**

**జడ్పిచైర్మన్ పుట్ట మధూకర్**

ఎన్నికలు వస్తున్నాయని ఎవ్వరూ ఆగమాగం కావద్దని, అనవసర విషయాలను ప్రక్కన పెట్టి టీఆర్ఎస్ పార్టీ చేపట్టిన విజయాలను, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమంపైనే చర్చించాలన్నారు. పార్టీలోనే చిన్న చిన్న విషయాలను పెద్దగా పట్టించుకొని, వాటిపైనే ఆలోచించి సమయాన్ని వృథా చేయవద్దని, మన కోసం పార్టీ చేసిన, రామగుండం ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో అంతర్గాం జడ్పిటీసీ ఆముల నారాయణ పార్టీ రాష్ట్ర నాయకులు మూల విజయారెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మేయర్ అనిల్ కుమార్,డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్



సూర్యాపేట ఫిబ్రవరి 20 మనం ప్రతినిధి: జిల్లా వ్యాప్తంగా రానున్న వేసవిలో ఎక్కడ కూడా నీటి ఎద్దడిలేకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఎస్ వెంకట్రావు సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.అర్జీలను అందజేసిన ధరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, మండలాల అధికారులు, సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తప్పక పాల్గోనాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన వెబ్‌ఎక్స్ ద్వారా ఆయా రెవెన్యూ డివిజన్ల వారిగా ఆర్డీఓలు సంబంధిత తహసిల్దార్‌లతో అర్జీదారులు చేసుకున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణిలో భూ సమస్యల ధరఖాస్తులు 33, ఇతర శాఖల 28 ధరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.

**ఈ ఆఫీస్ విధానం అమలు**

త్వరలో ఈ ఆఫీస్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యలయంలో ఈ ఆఫీస్ విధి విధానాలు తదితర అంశాలపై జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అధనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్, ఎస్ మోహన్‌రావులతో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... వచ్చే నెల మార్చి నుండి ఈ ఆఫీస్ విధానం అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాను సారం అన్ని ప్రభుత్వ కార్యలయాలలో ఈ విధానం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అధికారులకు, సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ విధానాన్ని 7 సంవత్సరాలుగా ఇతర జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డిస్ట్రిక్ట్ మేనేజర్, ఇతర సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటిసి సురేష్, డిఆర్‌డిఓ పిడి కిరణ్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిఈఓ ఆశోక్, డిఎఓ రామారావు నాయక్, తదితరులు పాల్గోన్నారు.

## బడుగుబలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు: మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేట ఫిబ్రవరి 20 మనం ప్రతినిధి: పేద బడుగుబలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యలయంలో షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నియోజకవర్గ స్థాయి చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారులకు చేరడమే సిఎం కేసిఆర్ లక్ష్యమని తెలిపారు. సమాజంలో అనేక అంతరాలు నిచ్చెన మెట్లవలే ఉన్నాయని సాంఘిక అసమానతలు ఒక రోజుల్లో పోయేవి కావని అందుకోసం అంతరాలను తొలగించేందుకు సిఎం కేసిఆర్ కంకణ బద్దుడై దళిత కుటుంబాలకు రూ. 10 ల క్షలను ఇస్తున్నాడని, స్వరాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ఆర్థిక స్థితిగతి ఎంతో మెరుగుపడిందని, ఆకలి దరిద్రం, ఆత్మహత్యలు తెలంగాణ నుండి లేవని, దీనికి గర్వంగా చెప్పుకునే విధంగా రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, అంబేద్కర్‌ను గౌరవించ ని పార్టీ బిజేపి అని, పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం లబ్ధిదారులకు మంత్రి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభసభ్యుడు బడుగుల లింగయ్య, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి ధయానందరాణి, జడ్పీవైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఎంపిపిలు బీరవోలు రవీందర్‌రెడ్డి, నెమ్మాది బిక్షం, జడ్పీటిసిలు జీడీ బిక్షం, సంజీవనాయక్, మామిడి అనిత, కౌన్సిలర్ వల్దాస్ సౌమ్య, అభినయ్, భరత్ మహజ న్, శ్రీనివాస్, కమిషనర్ రామాంజుల రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

ఫోటోలు ఉన్నాయి. 20 కొత్తగూడెం 6,7

## మొదటి విడత పోడు పట్టాల పంపిణీలో వ్యత్యాసాల సువరణ పూర్తి చేయండి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- తహసీల్దార్ ఎంపిడిఓ సంయుక్త ధృవీకరణ తప్పనిసరి**



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి) : పోడు పట్టాల పంపిణీ ప్రక్రియలో మొదటి విడతలో పట్టాలు పంపిణీ చేయనున్న 44 వేల ఎకరాల లబ్ధిదారుల పాస్ ఫోటోలతో పాటు విస్తీర్ణంలో సవరణలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తహసీల్దార్లను, ఎంపిడిఓలను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి పోడు పట్టాలు జారీలో ఫోటోలు, విస్తీర్ణంలో వచ్చిన వ్యత్యాసాలను సరిచేయు అంశంపై తహసీల్దార్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొదటి విడతగా విచారణ పూర్తయిన 44 వేల ఎకరాలకు పట్టాలు జారీ చేసేందుకు అప్లోడ్ లో ఫోటోలు సరిగా లేనివి, విస్తీర్ణంలో వ్యత్యాసాలు ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని చెప్పారు. పాలిగన్ సమస్య పరిష్కారంపై ప్రత్యేక ఫోకస్ చేయాలని చెప్పారు. తుది జాభితాపై తహసీల్దార్, ఎంపీడీఓ సంయుక్త ధ్రువీకరణ చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ అశోక్ చక్రవర్తి, ఆర్డిఓ స్వర్ణలత, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారుని వద్దకు వెళ్లి దరఖాస్తు స్వీకరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**- ప్రజావాణిలో అధికారుల ముందే సమస్యల పరిష్కారం**



వనపర్తి, ఫిబ్రవరి 20, మనం ప్రతినిధి: ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడీవోసీ సమావేశ మందిరంలో వికలాంగుల పిర్యాదు వద్దకు వెళ్ళి సమస్య అడిగి దరఖాస్తు తీసుకున్నారు. ప్రజల వద్ద నుండి సమస్య ను అడిగి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా జూమ్ మీటింగ్ ద్వారా కొన్ని ఫిర్యాదులను మండల తహసిల్దారులు, ఎంపీడీవోలతో మాట్లాడుతూ సంబంధిత ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా అధికారుల ద్వారా పరిష్కారమయ్యే ఫిర్యాదులపై కూడా ఆయా జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని ఫిర్యాదుదారు ఎదురుగానే వారి సమస్యల పరిష్కారానికి తీసుకున్నారు. కాగా ఈ సోమవారం సుమారు 68 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ప్రతివారం ప్రజావాణి కి అందరూ జిల్లా అధికారులు మాత్రమే హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. రెవిన్యూ, పోలీసు, ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వారంలోపు పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ ద్వారా హాజరు వేయాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో భూ సంబంధిత సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయి. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్. డి. ఓ. పద్మావతి,జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు .



# రూ. 7.50 లక్షల గంజాయి పట్టివేత



మరిపెడ, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): నిషేదిత గంజాయిని ట్రాలీలో ప్రత్యేక క్యాబిన్లు రూపొందించి గుట్టు చప్పుడు కాకుండా తరలించేందుకు యత్నించిన ముఠాను మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం మరిపెడ పీఎస్లో కేసుకు సంబంధించిన వివరాలను తొర్రూర్ డిఎస్పీ ఏ రఘు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మరిపెడ సీఐ సాగర్ ఆధ్వర్యంలో సిబ్బంది మరిపెడ బంగ్లాలోని ఓ కళాశాల సమీపంలో కారు నుంచి ఓ ట్రాలీలోకి మారుస్తుండగా పట్టకున్నారు. అనంతరం వాహనాల్లో తనిఖీ చేయగా సుమారు 50కిలోల ఎండు గంజాయి రవాణ చేస్తున్నట్లు గుర్తించారు. దీని విలువ సుమారు రూ.7.5లక్షలు ఉంటుందని,ఈ గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్టం విశాఖపట్నం జిల్లా నుంచి మహారాష్టకు తరలిస్తున్నారన్నారు. ఈ కేసులో ట్రాలీ, రెండు కార్లు స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులను అరెస్టు చేయగా ఘటనా స్థలి నుంచి ఇద్దరు పరారు అయ్యారు. ఈ 50కిలోల గంజాయిని పాత నేరస్తుడు మరిపెడ మండల కేంద్రానికి చెందిన గంధసిరి నాగరాజు తనకు గతంలో పరిచయం ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్టం విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం మండలం, రత్తంపేట్కు చెందిన శ్రీనివాస్ నుంచి కొనుగోలు చేశాడు. అనంతరం ఈ నెల 19వ తేదీన భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలానికి చెందిన చలమల్ల కంట్లమయ్య, నల్లగొండ జిల్లా మోత్కూరుకు చెందిన నరేష్లను కారు తీసుకుని వెళ్లాల్సిందిగా నాగరాజు ఆదేశించగా వారు గంజాయి కోసం వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని అన్నవరం సమీపంలోని కత్తిపూడి గ్రామం వద్ద శ్రీనివాస్ని కలిసి గంజాయిని కారులో వేసుకున్నారు. అనంతరం మార్గమధ్యంలోకి వచ్చాకా.. అంగడి రవి, డ్రైవర్ కొండ తేజ్కుమార్లు గంజాయి రవాణా కోసం ప్రత్యేకంగా రూపొందించిన ట్రాలీలోకి సదరు గంజాయిని మార్చటం జరిగింది. అక్కడి నుంచి కారు, ట్రాలీ మరిపెడకు చేరుకోగా, అక్కడ ప్రధాన నిందితుడు గంధసిరి నాగరాజు గంజాయిని కొనుక్కోవటానికి వచ్చిన వ్యాపారులు మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా బర్సీ కి చెందిన రామకృష్ణ మాధవరావు పోట్ దార్, పాండురంగ్ సోమనాథ్ సోన్వనిలతో సిద్దంగా ఉన్నాడు. అంతా కలిసి గంజాయిని వ్యాపారుల కారులోకి మారుస్తుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకోవటం జరిగింది. మొత్తం ఈ కేసులో 9మంది ఉండగా 5గురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించామని, మిగతా నలుగురిని త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు. ప్రధాన నిందితుడైన గంధసిరి నాగరాజుపై గతంలో 8కేసులుండగా

కొద్ది కాలం క్రితమే జైలు నుంచి బయటకు వచ్చాడని ప్రస్తుతం హైదరాబాద్లో నివాసముంటు ఈ దందాలు కొనసాగిస్తున్నాడన్నారు. ఇతడిపై రెండు సార్లు పీడీయాక్ట్ ప్రయోగించినా ఎలాంటి మార్పు రాలేదన్నారు. నిషేధిత గంజాయి రవాణాకు చెక్ పెట్టిన సీఐ సాగర్, ఎస్ఐలు దూలం పవన్ కుమార్, ఝాన్సి, సంతోష్, సిబ్బంది సురేష్, సందీప్లను డీఎస్పీ అభినందించారు.

## సునీల్ నాయక్ కుటుంబాన్ని ఆదుకునే బాద్యత మేమే తీసుకుంటాం

మహబూబాబాద్, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి): సునిల్ నాయక్ కుటుంబాన్ని ఆదుకునే బాద్యత తామే తీసుకుంటామని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారంనాడు కలెక్టర్ శశాంకను ప్రత్యేకంగా కలిసి సునీల్ నాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కోరారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన సునీల్ నాయక్ అనే విద్యార్థి ఆత్మహత్య చెసుకున్నాడు.. వారి కుటుంబాన్ని ఆదుకునే బాద్యత తీసుకుంటామని హామీ ఇచ్చాం ఖచ్చితంగా ఆచరణలో చూపుతామని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు.సునీల్ నాయక్ కుటుంబంలో ఆయన సోదరుడు శ్రీనివాస్ నాయక్ కు ఉద్యోగం కల్పించడం, డబుల్ బెడ్ రూం ఇల్లు, ఆర్ధికసహాయం అందించడంలో సహకరించాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు లేఖలు అందించారు. వారు స్పందించి జిల్లా కలెక్టర్ కు పరిశీలన, చర్యలకోసం లేఖలు పంపారని అన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ స్వయంగా సునీల్ నాయక్ తండ్రిని, సోదరుని వెంట తీసుకొని కలెక్టర్ శశాంకను కలిసి లేఖను అందజేశారు.సునీల్ నాయక్ కుటుంబాన్ని మానవతాదృక్పదంతో ఆదుకోవాలని కలెక్టర్ శశాంకను కోరారు.. కలెక్టర్ శశాంక సానుకూలంగా స్పందించి పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారని ఎమ్మెల్యే శంకర్ నాయక్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రతివిషయాన్ని రాజకీయం చేసేవారు.. అవాస్తవ ఆరోపణలు చేస్తూనే ఉంటారని.. ప్రజల దీవెనలతో ప్రభుత్వంలో ఉన్న మేము ప్రజాసంక్షేమాన్ని బాద్యతగా బావించి పనిచేస్తామన్నారు. తమ..కుటుంబం పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు సునీల్ నాయక్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

## వైఎస్ షర్మిల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మహబూబాబాద్ జర్నలిస్టులు

మహబూబాబాద్, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి): ఇంటిస్థలాలకోసం మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ జర్నలిస్ట్ ల వద్ద డబ్బులు వసూలు చేసారనడం, ఎమ్మెల్యే జర్నలిస్ట్ లను మోసం చేసారంటూ వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు శుద్ద అబద్దమని దానిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తేల్చిచెప్పిన జర్నలిస్ట్ లు.సోమవారంనాడు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జర్నలిస్టులు మాట్లాడుతూ ఇలాంటి అవాస్తవ ఆరోణలు జర్నలిస్ట్ ల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు షర్మిల ఉపసంహరించుకోవాలని సూచించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మంచిమనసుతో 99మంది జర్నలిస్ట్ లకు ఇంటిస్థలాలు అందజేసే ప్రయత్నంలో ఉన్నారని ఇందుకోసం కొందరు జర్నలిస్ట్ లతో కమిటీ వేసి వారి ద్వారా కార్యక్రమం కొనసాగిస్తున్నారని వారు తెలిపారు. మీ రాజకీయాల లబ్ది కోసం జర్నలిస్ట్ ల అంశాన్ని వాడుకోవద్దని, జర్నలిస్ట్ ల ప్రయోజనాలకు భంగం కలిగేవిధంగా ప్రవర్తించరాదని వైఎస్ షర్మిలకు సూచించారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ జర్నలిస్టు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

పెద్దవంగర, ఫిబ్రవరి 20 (మనం న్యూస్) : పెద్దవంగర కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సోమవారం రోజున ఫేర్వెల్ పార్టీ నిర్వహించడం జరిగింది, ఈ వీడ్కోలు సమావేశాన్ని ఉద్దేశించి కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గంగారపు స్రవంతి మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో పై చదువులు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు, విద్యార్థులందరూ ఇన్నేళ్లుగా చదువుకున్న పాఠశాలను వదిలేసి వెళ్లడం ఎంతో బాధగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యం

- సిఐ సత్యనారాయణ
- యువత క్రీడల్లో పాల్గొనాలి
- ఎస్ఐ రియాజ్ పాషా

పెద్దవంగర, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): మానవుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని కలిగిస్తాయని తొర్రూర్ సీఐ సత్యనారాయణ అన్నారు, సోమవారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను అందించారు, మొదటి బహుమతిగా నల్లగొండ జిల్లా తిరుమలగిరి టీం విజేతగా నిలవగా వీరికి తొర్రూర్ సిఐ సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు, ద్వితీయ బహుమతి పెద్దవంగర మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన టీం విజేతగా నిలిచి పెద్దవంగర స్థానిక ఎస్సై రియాజ్ పాషా చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు, ఈ సందర్భంగా సిఐ,ఎస్ఐ లు మాట్లాడుతూ యువతకు క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో క్రికెట్ నిర్వహణ కర్త దేశెట్టి వెంకటేష్, దాత దేశెట్టి వెంకటనారాయణ, క్రికెట్ కిట్టు దాత తండా సాయి, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దాత ఈదురు గోపాల్, నిర్వాహకులు నారబోయిన రాము, చరణ్, గుంటుక హరీష్, పాలవెల్లి సోమేశ్వర్ ,ఎండి దిలీప్ ,పాలవెల్లి నరేష్, ఎండి రియాజ్, పిట్టల తరుణ్, కుమార్ ,సతీష్ ,రాకేష్ ,అక్బర్ శ్రీనివాస్, అరుణ్ ,మాలిక్ ,సుమంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని నిలవరించడమే కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యం




గార్ల, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి): కార్మిక చట్టాలను సవరిస్తూ మతోన్మాద, పాసిస్టు విధానాలను అవలంబిస్తూ దళితులు, క్రైస్తవులు, ముస్లిం పై దాడులు చేస్తున్న బిజెపి పార్టీని అటు కేంద్రం లో ఇటు రాష్ట్రంలో నిలవరించడమే కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యం అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. స్దానిక మంగపతిరావు భవనంలో సోమవారం బొబ్బా ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పధకాన్ని నీరుగార్చేందుకు బడ్జెట్ లో నిధులలో కొత విధించారని మండిపడ్డారు.ఆహార సబ్సిడీని ఎత్తివేయడం తో దేశంలో ఆకలి కొరత ఏర్పడుతుందని,ఉపాధి దొరకని పరిస్థితి ఏర్పడి నిరుద్యోగ కొరత పెరుగుతుందని ఆవేదన వెలిబుచ్చారు. కార్మిక హక్కుల ను కాల రాస్తూ 24 కోడ్ లను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తీసుక వచ్చినా ప్రధాని మోడి ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా అమ్మేస్తూ ఎయిర్లైన్స్ ను ప్రయివేట్ పరం చేస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు.కేంద్రం లో బిజెపి అధికారంలోకి వచ్చాక అంబానీతో పాటు కార్పొరేట్ శక్తుల సంపద మూడింతల రెట్టింపు అయిందని,పౌరహక్కులు హరించబడి ప్రజాస్వామ్య వాదులపై దాడులు పెరిగాయని అందోళన వెలిబుచ్చారు.దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం అయిందని వివిధ రాష్ట్రాలలో జరిగిన ఉప ఎన్నికలలో అ పార్టీ డిలా పడటమే అందుకు ఉదాహరణ అన్నారు. రాష్ట్రంలో సియం కేసీఆర్ బిఆర్ ఎస్ పార్టీ తరపున ఎన్ని సీట్లు గెలుస్తాడో తెలియదు కానీ దేశాన్ని పాలిస్తాను అనడం హస్య స్పదంగా ఉందని చెప్పారు.బిఆర్ ఎస్ ప్రభుత్వం పై రైతాంగం, కార్మికులు,నిరుద్యోగులు అసంతృప్తి తో ఉన్నారని సియం కేసీఆర్ ఇప్పటికీ వరకు ఇచ్చిన హమీలను అమలు చేయాలంటే వచ్చే ఎన్నికల వరకు నెట్ట కోచ్చే పరిస్థితి ఉందని అన్నారు. పరిమితం గా డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బంధు పథకాలను కేటాయించి బిఆర్ ఎస్ కార్యకర్తలకే అందిస్తున్నారని విమర్శించారు.బిజెపి, కాంగ్రెస్ లు బిఆర్ ఎస్ కు ప్రత్యామ్నాయంగా చెప్పుకుంటున్నాయని దేశంలోను,రాష్ట్రంలో ను బిజెపి ని అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు ప్రజా పునాదిని నిర్మించు కోవడమే సిపిఎం తక్షణ కర్తవ్యం అన్నారు. బిఆర్ ఎస్ తో సీట్ల సర్దుబాటు పై పత్రికలలో వస్తున్న ఆరోపణ లలో వాస్తవం లేదని బిజెపి విధానాలను ప్రతిఘటించేందుకే బిఆర్ ఎస్ తో పొత్తు పెట్టుకున్నామని ఎన్నికల సమయంలో మాత్రమే పొత్తు పై నిర్ణయాలు ఉంటాయని నొక్కి వక్కాణించారు.క్షేత్ర స్ధాయిలో పార్టీని బలోపేతం చేయడానికి స్ధానిక పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా,మండల కార్యదర్శులు సాధుల శ్రీనివాస్,కందునూరి శ్రీనివాస్, జిల్లా, మండల కమిటీ సభ్యులు కందునూరి కవితా, భూక్య హరి, జి.రాజారావు, కె.ఈశ్వర్ లింగం, వి.వెంకటేశ్వర్లు, ఐ.గోవింద్,సిహెచ్. ఎల్లయ్య, ఎ.సత్యవతి, యం.నాగమణి, బి.లోకేశ్వరావు,సి ఎహెచ్. మౌనిక, టి.రమా,మౌలానా, బాబు, శ్రీను,కై బాబు,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## సీఎం నియోజకవర్గం అభివృద్ధికి దూరం



కొండపాక, ఫిబ్రవరి 20, మనం న్యూస్: రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం కేసీఆర్ నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని బీజేపి రాష్ట్ర నాయకులు అంకుగారి శశిధర్రెడ్డి, జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్రెడ్డి అన్నారు. సోమవారం కొండపాక మండల పరిధిలోని బందారం, బాబియాపెల్లి గ్రామాల్లో శక్తి కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోకజవర్గంలో భాగమైన కొండపాక, కుకునూరుపల్లి మండలంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ఎన్నో ఉన్నాయన్నారు. పలు గ్రామాలకు వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం కూడా సరిగా లేదని, లక్షల కోట్లు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ప్రయోజనం ఏముందని ప్రశ్నించారు. కొండపాక మండలంలో మల్లన్న సాగర్ నిర్మిస్తే అదే మండలంలో బందారం, అంకిరెడ్డిపల్లి, దర్గా, దుద్దెడ గ్రామాలకు కాలువలు నిర్మించలేద న్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఇంటికో ఉద్యోగ, ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, రైతులకు రుణమాఫీ వంటి వాటి ఊసే ప్రభుత్వం ఎత్తకపోవడం శోచనీయమన్నారు.

వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తున్నామన గొప్పలు చెబుతున్న కేసీఆర్ ప్రభుత్వం 10 గంటలు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. కావున ప్రజలంతా వచ్చే ఎన్నికల్లో బీజేపి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, ప్రజాభీష్ట పాలన అందించే బీజేపిని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ఉడుత మల్లేశం, దారం గురువారెడ్డి, మన్యం శశిధర్రెడ్డి, కిషన్రావు, నీల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకే కంటి వెలుగు

మిరుదొడ్డి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: కంటి చూపుతో బాధపడుతున్న ప్రజలకు సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఎంపిపి సాయిలు, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కరాచారిలు అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల పరిధిలోని లింగుపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలు కంటి సమస్యతో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయా రాష్ట్రాల్లో కూడా ఏర్పాటు చేసేందుకు ఆయా రాష్ట్రాల సీఎంలు సుముఖత చూపుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ ప్రజారోగ్యం పట్ల చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజిరెడ్డి, తెరాస జిల్లా నాయకులు లింగం, సర్పంచ్ బాల్నర్సింలు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు తుమ్మల బాల్రా జు, తెరాస నాయకులు ప్రతాప్, వైద్యాధికారి సమీనా, సిహెచ్ఓ లింగమూర్తితోపాటు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట

## నిరుపేద కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మోతె సర్పంచ్ వంజరి శ్రీనివాస్



మిరుదొడ్డి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: నిరుపేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మోతె సర్పంచ్ వంజరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం అక్బర్పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో హౌజ్ డ్యామేజ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో హౌజ్ డ్యామేజ్ అయిన వారికి ప్రభుత్వం తరుపున వారి కుటుంబాలకు చేదోడువాదోడుగా నిలిచేందుకు చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు ఈకార్యక్రమంలో రాజేశ్వర్, రవి, నర్సింలు, బాపురెడ్డి, యాదయ్య, చంద్రం, మురళి, నర్సింహారెడ్డి, హరీష్రెడ్డి, అంజయ్య, రమేష్, చంద్రం, రమేష్తోపాటు తదితరులు ఉన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి మిత్రబృందం చేయూత

దుబ్బాక, ఫిబ్రవరి 20, మనం న్యూస్: 1990-1991 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు తమ మిత్రుని కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించి వారి కుటుంబానికి భరోసానిచ్చారు. మున్సిపాలిటీలోని ధర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన శ్రీనివాస్ గోదావరిఖనిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శ్రీనివాస్ మిత్రబృందం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి స్నేహితులంతా కలిసి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు ఐరేని యాదగిరి గౌడ్ తెలిపారు. తమలో ఒక మంచి మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని, తాను లేని లోటు తీరనిదన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి సహాయం అందించిన నర్మెట యేసురెడ్డి, జ్యోతిరాజ్తోపాటు ప్రతి మిత్రునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. 1990-91 సంవత్సర విద్యార్థులు ఎవరు ఆపదలో ఉన్నా ఆదుకోవడానికి తమ మిత్రబృందం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

## బిఆర్ఎస్ బూత్ కమిటీల నియామకం

దుబ్బాక టౌన్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: బూత్ కమిటీల నియామకం ద్వారా బిఆర్ఎస్ పార్టీని బూత్ స్థాయి నుండి పటిష్టపరచడం జరుగుతుందని బిఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర నాయకులు రొటెట రాజమౌళి, గుండెల్లి ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం రోజున దుబ్బాక పట్టణంలోని 35, 36వ బూత్ కమిటీల అధ్యక్షులను ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి, గుండెల్లి ఎల్లారెడ్డి, కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్య సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా స్వర్గం శ్రీనివాస్, జిందం మల్లేశం, సోషల్ మీడియా ఇంచార్జ్గా వేములవాడ సాయికృష్ణ, మాడ అనిల్, మహిళా ఇంచార్జ్గా రాయిని స్వప్న, కటికె రజినిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన స్వర్గం శ్రీనివాస్, జిందం మల్లేశంలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమను బూత్ అధ్యక్షులుగా ఎన్నుకున్న వారందరికీ రుణపడి ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. సీనియర్ నాయకులు, 20వ వార్డు బిఆర్ఎ స్ అధ్యక్షులు లొంక నరేందర్తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు గుంతలో పడి యువకులకు గాయాలు

నంగునూరు, ఫిబ్రవరి 20, మనం న్యూస్: ఎలాంటి సూచనలు లేకుండా నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణంతో బైక్లపై వస్తున్న వారు కల్వర్టు గుంతలో పడి తీవ్రగాయాలైన సంఘటన నంగునూరు మండల పరిధిలోని పాలమాకుల గ్రామ శివారులో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. రాజ్గోపాల్పేట పోలీసుల కథనం మేరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పాలమాకుల గ్రామ శివారులో ఏజి కన్స్ట్రక్షన్ వారు కల్వర్టు గుంతను త్వి అక్కడ ఎలాంటి సూచనల బోర్డు ఏర్పాటు చేయక పోవడంతో అటుగా సిద్దిపేటవైపు బైక్పై వెళ్తున్న బోయిని నరేష్ గుంతలోపడి గాయాలు కాగా, మిట్టపల్లికి చెందిన పొన్నాల మల్లేశం అదే గుంతలో పడగా వీరిరువురికి తీవ్ర గాయాలయ్యాయి. బోయిని నరేష్ తండ్రి మల్లేశం ఫిర్యాదు మేరకు ఏజి కన్స్ట్రక్షన్ సుమన్ బర్వా మీద కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ యాదవరెడ్డి తెలిపారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జగదేవ్పూర్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: విద్యార్థులు భారత రాజ్యాంగం కల్పిస్తున్న చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జగదేవ్పూర్ ఎస్ఐ కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోక్సో చట్టం, బాల్య వివాహాలు, రోడ్డు భద్రత, సైబర్నేరాలతోపాటు ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు తెలుసుకోవాలన్నారు. విద్యార్థి దశలో ఉన్నపుడు బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని, చదువుతోపాటు తల్లిదండ్రులను, గురువులను, ఇతరులను గౌరవించడం వంటి క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని సూచించారు. ఎవరికైనా ఏదైనా ఆపద ఎదురైతే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ కమీషనరేట్ వాట్సప్ నెంబర్ 79011 00100 నెంబర్ లేదా షీ టీమ్ వాట్సప్ నెంబర్ 79016 40473నెంబర్కు సమాచారం అందించినట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్ రాధికను అభినంచిన ఎస్పీ

మహబూబాబాద్, ఫిబ్రవరి 20 (మనం ప్రతినిధి): మహిళా ప్రాణాలు కాపాడిన మహిళా కానిస్టేబుల్ రాధికను సోమవారంనాడు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించి రివార్డును అందించారు.మహాశివరాత్రి పర్వదినం రోజున కురవి వీరభద్రస్వామి కళ్యాణం జరిగే మండపంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన బానోత్ నిర్మల అనే మహిళ ప్రమాదవశాత్తు విద్యుత్ షాకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లగా అక్కడే విధులు నిర్వహిస్తున్న గూడూరు స్టేషన్ మహిళ కానిస్టేబుల్ రాధిక (జి.నెం 2060) సమయస్ఫూర్తితో వ్యవహరించి సీపీఆర్ (గుండె కొట్టుకునేలా చేసే ప్రక్రియ) చేసి నోటి ద్వారా శ్వాస అందించి ప్రాణాలను కాపాడింది. ప్రథమ చికిత్స చేసి భక్తురాలిని రక్షించిన మహిళా కానిస్టేబుల్ కానిస్టేబుల్ రాధికను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో క్యాష్ రివార్డ్ ఇచ్చి అభినందించారు.

## మా వాళ్లు చేసిన తప్పులివే..

### అందుకే ఓడిపోయారు

### ఆసీస్ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్



న్యూఢిల్లీ: నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆసీస్‌ను చిత్తు చేసిన టీమిండియా.. ఇప్పుడు ఢిల్లీ టెస్టులోనూ అదే ఫలితాన్ని రిపీట్ చేసింది. కేవలం రెండున్నర రోజులలోనే మ్యాచ్‌ను భారత్ ముగిసింది. భారత స్పిన్నర్ల ధాటికి ఆసీస్ బ్యాటర్లు మరోసారి విలవిల్లాడారు. జడేజా, అశ్విన్ దెబ్బకు ఒక సెషన్‌లోనే ఆసీస్ 9 వికెట్లు కోల్పోవడం గమానార్హం. జడేజా బౌలింగ్‌ను ఎలా ఎదుర్కొవాలో తలలు పట్టుకున్న కంగారూలు.. ఆఖరికి స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఆడి తమ వికెట్లను కోల్పోయారు. ఇక తొలి రెండు టెస్టుల్లో కంగరూల ఘోర ప్రదర్శనపై ఆ జట్టు ఆ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ స్పందించాడు.ఈ సిరీస్‌కు ముందు భారత గడ్డపై ఎటవంటి వార్మప్ మ్యాచ్‌లు ఆడకపోవడం ఆస్ట్రేలియా చేసినఅతి పెద్ద తప్పు అని క్లార్క్ అభిప్రాయపడ్డాడు. కాగా వార్మప్ మ్యాచ్‌లకు బదులుగా పాట్ కమ్మిన్స్ బృందం బెంగళూరు సమీపంలో ఏర్పాటు చేసి న ఓ స్పెషల్ ట్రైనింగ్ క్యాంప్‌లో ప్రాక్టీస్ చేసింది.

**ఆస్ట్రేలియా చేసిన తప్పులు ఇవే..**

'తొలి రెండు టెస్టుల్లో మా జట్టు ప్రదర్శన చూసి నేను ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే ఈ సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా ఒక ప్రాక్టీస్ మ్యాచ్ కూడా అడలేదు. అదే వారు చేసిన పెద్ద తప్పు. భారత పరిస్థితులకు అలవాటు పడాలంటే అక్కడ కనీసం ఒక్క వార్మప్ మ్యాచ్ అయినా ఆడాలి. కానీ మా జట్టు అది చేయలేదు. అదే విధంగా మొదటి టెస్టులో మా జట్టు ఎంపిక కూడా సరిగ్గా లేదు. అది వారు చేసిన రెండో తప్పు. తర్వాత రెండో టెస్టులో అనవసర స్వీప్ షాట్లు ఆడి పెవిలియన్‌కు చేరారు. ఇక్కడ పరిస్థితులు స్వీప్ షాట్లు ఆడడానికి సరికావు. అది ఇన్నింగ్స్ ఆరంభంలోనే మనకు అర్థమైంది. కానీ అది మా బ్యాటర్లకు ఎందుకు అర్థంకాలేదో తెలియడం లేదు. కనీసం ఆఖరి రెండు టెస్టులోనైనా మా జట్టు పోటీ ఇస్తుంది అని ఆశిస్తున్నాను' అని బిగ్ స్పోర్ట్స్ బ్రేక్‌ఫాస్ట్ పోడ్‌కాస్ట్‌తో క్లార్క్ పేర్కొన్నాడు. ఇక ఇరు జట్ల మధ్య మూడో టెస్టు ఇండోర్ వేదికగా మార్చి 1 నుంచి ప్రారంభం కానంది.

# 'వైస్ కెప్టెన్' పదవి హుళక్కేనా...

## ఇది కేఎల్‌కు మొదటి హెచ్చరికనా..?



న్యూఢిల్లీ: 71 బంతుల్లో 20 పరుగులు.. 41 బంతుల్లో 17 పరుగులు.. 3 బంతుల్లో ఒక్క పరుగు.. ఇవీ టీమ్‌ఇండియా 'వైస్ కెప్టెన్'గా గత మూడు ఇన్నింగ్స్‌లలో కేఎల్ రాహుల్ గణాంకాలు. ఓసారి గత పది ఇన్నింగ్స్‌లను తరిచిచూసినా గొప్ప ప్రదర్శనేం లేదు. గత పది ఇన్నింగ్స్‌లలో కనీసం ఒక్క అర్ధ శతకం నమోదు చేయలేదు. అత్యధిక స్కోరు ఎంతో తెలుసా.. 23 పరుగులు.. అదీనూ బంగ్లాదేశ్‌పై సాధించడం గమనార్హం. ఈ క్రమంలో కేఎల్ రాహుల్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగలింది.ఆసీస్‌తో సిరీస్‌కు ముందు 'వైస్ కెప్టెన్'గా ఉన్న కేఎల్ రాహుల్.. తాజాగా చివరి రెండు టెస్టులకు ప్రకటించిన స్క్వాడ్‌లో మాత్రం 'వైస్ కెప్టెన్' అనే ట్యాగ్ లేకపోవడం గమనార్హం. మరి మూడో టెస్టు ముందు బీసీసీఐ అతడికే అవకాశం ఇస్తుందా...? లేదా..? అనేది వేచి చూడాలి. ఉపసారథిగా ఉంటూ అత్యంత దారుణ ప్రదర్శన చేస్తున్న రాహుల్‌ను జట్టులో నుంచే తీసేయాలనే డిమాండ్లూ వినిపిస్తున్నాయి. కానీ, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ మాత్రం 'మేం కేఎల్‌కు మద్దతుగా నిలుస్తాం.. తిరిగి గాడిలో పడగల నైపుణ్యం అతడిలో ఉందని నమ్ముతున్నాం'' అని రెండో టెస్టు మ్యాచ్ అనంతరం చెప్పాడు. అయితే, చివరి రెండు టెస్టులకు ప్రకటించిన జాబితాలో 'వైస్ కెప్టెన్సీ' పోవడం మాత్రం అతడికి హెచ్చరిక లాంటిదే. ఇలాగే కొనసాగితే జట్టులో స్థానం కూడా చేజారిపోయే ప్రమాదం లేకపోలేదు.టీ20ల్లో ఓపెనర్‌గా రాణించిన కేఎల్ రాహుల్.. టెస్టుల్లోకి వచ్చేసరికి ఆడలేకపోతున్నాడు. నిప్పులు చెరిగే కొత్త బంతులను అడ్డుకోవడంలో విఫలం కావడం మరింత కలవరపెడుతోంది. ఆరంభంలో ఆచితూచి ఆడి.. క్రీజ్‌లో పాతుకుపోయిన తర్వాత బ్యాట్‌ను ఝుళిపించడం సర్వసాధారణం. కానీ, రాహుల్ మాత్రం అటు డిఫెన్స్ ఆడలేక.. దూకుడుగా బ్యాటింగ్ చేయలేక ఇబ్బంది పడ్డాడు. ఉదాహరణకు తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో దాదాపు 12 ఓవర్ల పాటు క్రీజ్‌లో నిలబడిన రాహుల్ కేవలం 20 పరుగులను మాత్రమే సాధించాడు. బంతి ఎలా వస్తుందో ఓ అంచనాకు వచ్చినా సరే ప్రత్యర్థి బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించలేకపోతున్నాడు. మరోవైపు కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రం సెంచరీ బాదేశాడు. ఒత్తిడి లేనప్పుడే రాహుల్ సరిగా ఆడకపోతే ఎలా అనేది మాజీల ప్రశ్న. అయితే, అతడిని మిడిలార్డర్ పంపితే బెటర్ అనే వాదనా చర్చకు తెరలేసింది. ఓపెనర్‌గా మరొకరిని ఎంపిక చేసి.. ఎలాగూ కీపింగ్ చేస్తాడు కాబట్టి రాహుల్‌ను మిడిలార్డర్‌లో ఆడించాలనే సూచనలూ వచ్చాయి. పెద్దగా ఒత్తిడి ఉండదు కాబట్టి, ఫామ్‌ను అందుకోవడానికి అవకాశం ఉంటుందనేది వారి అభిప్రాయం.

**మరి శ్రీకర్ స్థానానికి ముప్పు తప్పదా..?**

ఇప్పటికే టీమ్‌ఇండియాలో స్థానాల కోసం తీవ్ర పోటీ నెలకొంది. అయినా సరే, వరుసగా విఫలమవుతున్న రాహుల్‌ను కొనసాగించడం సరైన నిర్ణయం కాదనే విమర్శ ఉంది. కనీసం బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పు చేస్తే అయినా ఫామ్ అందిపుచ్చుకునే అవకాశం లేకపోలేదు. ఇప్పుడున్న జట్టులో రాహుల్ కోసం త్యాగం చేయాల్సిన పరిస్థితి యువ ఆటగాడు శ్రీకర్ భరత్‌కే ఉంటుంది. రాహుల్ స్వతహాగా కీపర్.. కాబట్టి తుది జట్టులో అదొక్క స్థానమే ఖాళీ అయ్యే అవకాశం ఉంది. శ్రీకర్‌ను పక్కన పెట్టి రాహుల్‌ను మిడిలార్డర్లో ఆడిస్తే.. ఓపెనర్‌గా యువ బ్యాటర్ శుభ్మన్ గిల్‌కు అవకాశం వస్తుంది. గిల్ ఇప్పటికే తన సత్తా ఏంటో నిరూపించుకొన్నాడు. కొత్తగా ప్రయత్నించాలని బీసీసీఐ భావిస్తే మాత్రం సూర్యకుమార్‌ను కూడా ఓపెనర్‌గా తీసుకురావచ్చు. అయితే, ఇటీవల కాలంలో టెస్టు ఫార్మాట్లో రాహుల్ పెద్దగా వికెట్ కీపింగ్ చేసిన దాఖలాలు లేవు. దాదాపు మూడు రోజులపాటు, అదీనూ స్పిన్ పిచ్‌లపై కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తించడం కఠినమైందే. అందుకే, ఈ అంశాన్నీ పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ, రెండో టెస్టులో స్వల్ప లక్ష్య ఛేదనలో శ్రీకర్ భరత్ దూకుడుగా ఆడటం అభిమానులను అలరించింది. దీంతో అతడిని ఓపెనర్‌గా పంపి, రాహుల్‌ను మిడిలార్డర్‌లో ఆడిస్తే మంచిదనే సూచనలు వచ్చాయి.

ఈ క్రమంలో మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మూడో టెస్టులో రాణిస్తేనే రాహుల్ 'టెస్టు' భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది. లేకపోతే చేజేతులా వచ్చిన అవకాశాలను చేజార్చుకొన్న ఆటగాడిగా మారిపోయే పరిస్థితి తలెత్తడం ఖాయం. ఇప్పటి వరకు 47 టెస్టులను ఆడిన కేఎల్ రాహుల్ 33.34 సగటుతో 2,642 పరుగులు సాధించాడు. అందులో 7 సెంచరీలు, 13 అర్ధశతకాలు ఉన్నాయి. రాహుల్ అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 199 పరుగులు.

## అత్యవసరంగా స్వదేశానికి ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్



న్యూఢిల్లీ: బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భారత్ 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. చివరి రెండు టెస్టులను డ్రా చేసినా చాలు సిరీస్ టీమ్‌ఇండియా సొంతమవుతుంది. స్పిన్ పిచ్‌లపై ఆసీస్ దారుణంగా విఫలం కావడం ఆ జట్టు అభిమానులకు రుచించడం లేదు. మరోవైపు ఆస్ట్రేలియా టెస్టు జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అత్యవసరంగా స్వదేశానికి బయల్దేరి వెళ్లాడు. ఈ మేరకు ఆసీస్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. వ్యక్తిగత కారణాల నిమిత్తం వెళ్లాల్సి వచ్చిందని పేర్కొంది. అయితే మూడో టెస్టు మ్యాచ్ నాటికి జట్టుతో చేరతాడని తెలిపింది.''కుటుంబ కారణాల వల్ల ప్యాట్ అత్యవసరంగా సిడ్నీ వెళ్లాడు. వారాంతంలో తిరిగి భారత్‌కు చేరుకొనే అవకాశం ఉంది. ఇండోర్ వేదికగా మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మూడో టెస్టుకు ముందే సన్నాహక శిబిరంతో చేరిపోతాడు. దయచేసి అతడి ప్రైవసీకి భంగం కలిగించవద్దని మీడియాకు విజ్ఞప్తి చేస్తున్నాం'' అని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటన విడుదల చేసింది. రెండో టెస్టులో తలకు గాయం కావడంతో వైదొలిగిన డేవిడ్ వార్నర్ కూడా క్రీడా ప్రోటోకాల్ ప్రకారం మూడో టెస్టులో ఆడతాడా..? లేదా అనేది ఇంకా తెలియాల్సి ఉంది. రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో వార్నర్‌కు కంకషన్‌గా రెన్షా బ్యాటింగ్ చేశాడు. తొలి రెండు టెస్టుల్లో భారత్ చేతిలో ఘోర పరాభవం ఎదుర్కొన్న ఆసీస్.. మిగతా రెండు టెస్టుల్లోనూ విజయం సాధిస్తేనే కనీసం సిరీస్ సమమవుతుంది. కనీసం ఒక్కటి గెలిచినా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు వెళ్లేందుకు అర్హత సాధిస్తుంది. సిరీస్ క్లీన్‌స్వీప్ అయితే మాత్రం ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం చేజారడంతో పాటు.. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకోవడం కష్టమయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

## ''ప్రెస్ కాన్ఫరెన్స్ అని నాకు తెలియదు''.. డీకే-మార్క్‌వా మధ్య ఫన్నీ కామెంట్రీ



న్యూఢిల్లీ: భారత్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ ఆసక్తికరంగా సాగుతోంది. ఇప్పటికే వరుసగా రెండు టెస్టుల్లో గెలిచి టీమ్‌ఇండియా ఊపుమీదుంది. ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్ సందర్భంగా కామెంటేటర్లు దినేశ్ కార్తిక్, మార్క్ వా మధ్య కాస్త ఫన్నీ కామెంట్రీ నడిచింది. ఆ మ్యాచ్‌లో భారత్ ఛేదన చేస్తున్నప్పుడు పుజారాకు ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సెట్ చేసిన ఫీల్డింగ్‌పై మార్క్‌వా అసహనం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా మరో కామెంటేటర్ దినేశ్ కార్తిక్ వరుసగా ప్రశ్నలు సంధించడంతో పాపం మార్క్‌వా చిరుకోపం ప్రదర్శించాడు. ఇదేమీ ప్రెస్ కాన్ఫరెన్స్ కాదని సునిశితంగా కౌంటర్ ఇచ్చాడు.పుజారా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు డీప్ పాయింట్‌లోఫీల్డర్‌ను పెట్టకుండా.. బ్యాటర్‌కు దగ్గరగా ఆఫ్‌సైడ్ ఉంచితే సరిపోయేదని మార్క్‌వా వ్యాఖ్యానించాడు. ఈ క్రమంలో దినేశ్ కార్తిక్ స్పందిస్తూ.. ''అయితే, మీరు ఇలాంటి ఫీల్డింగ్‌తో సంతోషంగా లేరు. రోహిత్ శర్మకూ అలా దగ్గరగా ఎవరూ లేరు. అప్పుడైతే మీకు ఓకేనా..? మీరు కూడా కెప్టెన్‌గా ఉండుంటే ఇలానే చేసేవారా..? అని అడిగాడు.మార్క్‌వా సమాధానం ఇస్తూ.. ''నేను అక్కడ రోహిత్ శర్మ గురించి మాట్లాడటం లేదు. డీకే, అతడు పూర్తిగా విభిన్నమైన ఆటగాడు. కానీ, పుజారా కోసం ఆఫ్‌సైడ్ తీసుకురావాలని నేను చెబుతున్నా. అక్కడ వికెట్ వచ్చే అవకాశం ఉంది. నేను కెప్టెన్ అయితే ఇలానే చేస్తా'' అని చెప్పాడు.మళ్లీ డీకే... ''నిజమే, కానీ అతడు ట్రాప్‌లో పడతాడని మాత్రం అనుకోడానికి లేదు. అతడికి చాలా సమయం ఉందనిపిస్తోంది..?'' అని అనగానే మార్క్‌వా కాస్త అసహనానికి గురవుతాడు.

''ఇది ప్రెస్ కాన్ఫరెన్స్ అని నాకు తెలియదు.. సెషన్‌కు ఒక్కో ప్రశ్న సంధిస్తున్నావు. అవునా..? అని మార్క్‌వా అనగానే మరో వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ మధ్యలో కల్పించుకొని ''నేను ఇక్కడికి వచ్చేశా'' అంటూ వాతావారణాన్ని చల్లబరిచేందుకు ప్రయత్నించాడు.

# ఉత్తమ కెప్టెన్‌గా రోహిత్ శర్మ..

## కోహ్లి, బుమ్రాలకు అవార్డులు

## ధోనీకి మొండిచెయ్యి



న్యూఢిల్లీ: తొట్ట తొలి ఐపీఎల్ వేలం (2008 ఫిబ్రవరి 20) జరిగి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్టార్ స్పోర్ట్స్ సంస్థ.. ఈఎస్‌పీఎన్ క్రిక్ ఇన్ఫో భాగస్వామ్యంలో ఐపీఎల్ ఇన్‌క్రెడిబుల్ అవార్డులను అనౌన్స్ చేసింది.మొత్తం ఆరు విభాగాల్లో విజేతలను ప్రకటించిన స్టార్ స్పోర్ట్స్-ఈఎస్‌పీఎన్ క్రిక్ ఇన్ఫో.. ఐపీఎల్ చరిత్రలో ఉత్తమ కెప్టెన్‌గా ముంబై ఇండియన్స్ కెప్టెన్ రోహిత్ శర్మను ఎంపిక చేసింది. రోహిత్ 2013-22 మధ్యలో ముంబై ఇండియన్స్‌ను 5 సార్లు ఛాంపియన్‌గా నిలిపినందున అతన్ని ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసినట్లు స్టార్ స్పోర్ట్స్-ఈఎస్పీఎన్ క్రిక్ ఇన్ఫో సంయుక్త ప్రకటన చేశాయి. కెప్టెన్‌గా రోహిత్ 143 మ్యాచ్‌లలో 56.64 విన్నింగ్ పర్సంటేజ్‌తో 79 సార్లు ముంబై ఇండియన్స్‌ను విజేతగా నిలిపాడు. ఈ విభాగంలో గౌతమ్ గంభీర్, ఎంఎస్ ధోని, లేట్ షేన్ వార్న్ నామినేట్ అయినప్పటికీ హిట్‌మ్యాన్‌నే అవార్డు వరించింది.ఉత్తమ బ్యాటర్ కేటగిరీ విషయానికొస్తే..ఈ విభాగంలో ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్, డేవిడ్ వార్నర్, సురేశ్ రైనా నామినేట్ కాగా.. ఏబీడీని అవార్డు వరించింది. మిస్టర్ 360 డిగ్రీస్ ప్లేయర్.. 2008-21 మధ్యకాలంలో 184 మ్యాచ్‌లలో 3 సెంచరీలు, 40 హాఫ్ సెంచరీల సాయంతో 39.71 సగటున 5162 పరుగులు చేశాడు. ఏబీడీ.. 2016 సీజన్‌లో ఆర్సీబీ తరఫున 168.97 స్ట్రయిక్ రేట్‌తో 687 పరుగులు చేసి ఔరా అనిపించాడు.

ఓ సీజన్‌లో ఉత్తమ బ్యాటింగ్ కేటగిరిలో విరాట్ కోహ్లి, క్రిస్ గేల్, డేవిడ్ వార్నర్, జోస్ బట్లర్ పోటీ పడగా.. కోహ్లి విజేతగా నిలిచాడు. కోహ్లి.. 2016 సీజన్‌లో ఆర్సీబీ తరఫున 152.03 స్ట్రయిక్ రేట్‌తో 973 పరుగులు సాధించాడు. ఈ అవార్డు ఆండ్రీ రసెల్‌ను వరించింది.ఉత్తమ బౌలర్ కేటగిరిలో రషీద్ ఖాన్, జస్ప్రీత్ బుమ్రా, సునీల్ నరైన్, యుజ్వేంద్ర చహల్ నామినేట్ కాగా.. బుమ్రా విజేతగా నిలిచాడు. ఐపీఎల్ సీజన్‌లో ఉత్తమ ప్రదర్శన కేటగిరీ విషయా నికొస్తే.. ఈ విభాగంలో సునీల్ నరైన్ (2012), రషీద్ ఖాన్ (2018), జోఫ్రా ఆర్చర్ (2020), యుజ్వేంద్ర చహల్ (2022) నామినేట్ కాగా.. చహల్‌ను ఈ అవార్డు వరించింది.

## ఆ విషయాల్లో అలు అర్జున్‌ను చూస్తే గర్వంగా ఉంటుంది..



తొలి సినిమా నుంచి ప్రతి మూవీలోనూ ప్రత్యేకత చాటుకుంటూ గుర్తింపు తెచ్చుకున్నాడు అల్లు అర్జున్. పాన్ ఇండియా స్టార్‌గా ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన తండ్రి అల్లు అరవింద్ మాట్లాడుతూ తనకు రెండు విషయాల్లో అల్లు అర్జున్‌ని చూస్తే గర్వంగా ఉంటుందని తెలిపారు. ''గతంలో నేను బయటకు వెళ్లినప్పుడు జనాలు నన్ను గుర్తుపట్టి నా దగ్గరకు వచ్చేవాళ్లు. నా సినిమాలు చూశామని, నచ్చాయని చెబుతుండేవాళ్లు. ఇప్పుడు నా దగ్గరకు వస్తే ఎలా ఉన్నారు సర్.. మీ అబ్బాయి ఎలా ఉన్నాడు? అని అడుగుతున్నారు. అంతే కాదు.. వాళ్ల పిల్లలకు నన్ను చూపించి 'ఆయన ఎవరో తెలుసా.. మీ అభిమాన హీరో అల్లు అర్జున్ వాళ్ల నాన్న' అని చెబుతున్నారు. ఒక తండ్రిగా నాకు అది గర్వకారణం. రెండోది.. నేను అల్లుఅర్జున్‌ను సినిమాలకు పరిచయం చేయడం. తనని ఇండస్ట్రీకి పరిచయం చేసినందుకు నేను గర్వపడుతున్నాను. మేమంతా ఒకే ఇంట్లో ఉంటాం. మేము ప్రతిదాని గురించి మాట్లాడుకుంటాం'' అని అల్లు అరవింద్ తెలిపారు.ఇక అల్లు అర్జున్ కూతురు అల్లు అర్హ గురించి మాట్లాడుతూ.. ''నా మనవరాలు కూడా ఇప్పుడు సినిమాల్లోకి వచ్చేసింది. సమంత కీలక పాత్రలో తెరకెక్కుతోన్న 'శాకుంతలం'లో ఓ చిన్నపాత్రలో నటించింది. తను చాలా ఎనర్జిటిక్. మేమంతా తనని వెండితెరపై చూడడానికి చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాం'' అని అన్నారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప2' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఇటీవల వైజాగ్‌లో ఈ సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.

## ఆ రీమేక్‌పైనే నాగ్ ఆశలన్నీ..



టాలీవుడ్ సీనియర్ హీరోలు.. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్.. వరుస సినిమాలు, పాన్ ఇండియా సినిమాలు అని దూసుకుపోతుంటే.. అక్కినేని నాగార్జున మాత్రం నెమ్మదిగా అడుగులు వేస్తున్నాడు. ఘోస్ట్ వచ్చి దాదాపు 6 నెలలు గడిచిపోయాయి. ఇప్పటివరకు నాగ్ నుంచి తదుపరి సినిమా ప్రకటన వచ్చింది లేదు. అయితే సినిమాల విషయాలలో ఆచితూచి అడుగులు వేస్తున్న నాగ్ ప్రస్తుతం రచయిత ప్రసన్న కుమార్ బెజవాడను దర్శకుడుగా పరిచయం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమా మలయాళ మూవీకి రీమేక్ అంట. కథను మాత్రం తీసుకొని తెలుగు నేటివిటీకి తగ్గట్టు మార్పులు చేయనున్నారట. ఇంతకూ ఆ రీమేక్ సినిమా ఏంటి అంటే మలయాళంలో సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న 'పెరింజు మరియమ్ జోస్'.జోజు జార్జ్ హీరోగా నటించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ నాగ్ బాగా నచ్చడంతో పాటు తెలుగువారు కూడా మెచ్చుకుంటారని నాగ్ ఈ రీమేక్ హక్కులను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ చిత్రంలో నాగ్‌తో పాటు మరో కుర్ర హీరోలు కూడా నటిస్తున్నారట. కీలక పాత్రలో అల్లరి నరేష్, మరొక ముఖ్య పాత్రలో రాజ్ తరుణ్ నటిస్తున్నట్లు చెప్తున్నారు. ఇక ఈ విషయం తెలియడంతో ఇప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు మొదలయ్యాయి. వచ్చే నెల మొదటివారంలో ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లనుందని సమాచారం. మరి ఈ రీమేక్ కోసం నాగ్ మొట్ట మొదటిసారి కుర్ర హీరోలతో జత కడుతున్నాడు. ఈ సినిమాపై నాగ్ ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. మల్టీస్టారర్ అని చెప్పలేం కానీ, ఈ కుర్ర హీరోలు కూడా మంచి సినిమాలు చేసినవారే.. దీంతో వీరి కాంబో అదిరి పోతుందని టాక్. మరి ఈ ఏడాది నాగ్ ఈ రీమేక్‌తో ఏమైనా హిట్ అందుకుంటాడేమో చూడాలి.

మనం సినిమా



# సినిమా ప్రియులకు ఇక పండగే..

## కార్లలో కూర్చొనే సినిమా చూడొచ్చు

సినిమా ప్రియులకు పండగ అనే చెప్పాలి. ఎంచక్కా సొంత కార్లను లోపలి వరకూ డ్రైవ్ చేసుకుంటూ వెళ్లి అక్కడుండే పెద్ద స్క్రీన్ మీద సినిమా చూస్తూ ఎంజాయ్ చేయవచ్చు. అక్కడే లభించే కావాల్సిన ఫుడ్ను ఆర్డర్ చేసుకొని కారు సీట్లోనే కూర్చొని పెద్ద తెరపై సినిమాను ఆస్వాదించవచ్చు. ఇది ఎక్కడో కదండోయ్ హైదరాబాద్‌లోనే. నగరంలో మరో వినోద కేంద్రం త్వరలో అందుబాటులోకి రానుంది. భాగ్యనగర వాసులకు కనువిందు చేయనుంది. ఇప్పటిదాకా ఇతర నగరాలకే పరిమితం అయిన డ్రైవ్ - ఇన్ ఓపెన్ ఎయిర్ థియేటర్ ఇక హైదరాబాద్‌లో కూడా కొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. దీంతో ఇకపై సినిమాకు వెళ్లడంలో కొత్త అర్థం రానుంది. ఈ డ్రైవ్ - ఇన్ థియేటర్ రాకతో సినిమా ప్రియులకు ఇక పండగ వాతవరణమే.

**ఎక్కడ అంటే..**

హైదరాబాద్‌లో తొలి డ్రైవ్ ఇన్ థియేటర్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఏర్పాటు కానుంది. ఇది భారతదేశంలోనే మొదటి ఎయిర్‌పోర్ట్ డ్రైవ్-ఇన్ థియేటర్. స్టార్లిట్ సినిమాస్ వంటి సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో డ్రైవ్-ఇన్ థియేటర్లను నడుపుతున్నప్పటికీ, ఇది రెగ్యులర్‌గా అందుబాటులో లేదు. కానీ, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో త్వరలో ప్రారంభించనున్న డ్రైవ్-ఇన్ థియేటర్‌ను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నారు. ఆర్జిఐ ఎయిర్‌పోర్ట్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన శాశ్వత డ్రైవ్-ఇన్ ఓపెన్ థియేటర్‌తో నగరవాసులు సినిమాకు వెళ్లడంతో కొత్త అనుభూతిని కలిగిస్తుంది. విమానాశ్రయం చుట్టుపక్కల అందమైన ప్రదేశాల్లో, ప్రశాంత వాతావరణంలో సినిమా చూసే ఆహ్లాదకరమైన అనుభూతిని ప్రేక్షకులు పొందనున్నారు. అంతేకాదండోయ్ ఆక్వా గోల్ఫ్ కోర్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు.

# ఆస్కార్ ఆశలు రేకెత్తిస్తున్న బ్రిటిష్ అవార్డులు!



ఆస్కార్ బరిలో 'బిగ్ ఫైవ్'గా పేర్కొనే బెస్ట్ ఫిలిమ్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రెస్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ స్క్రీన్ ప్లే విభాగాల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి 'బ్రిటిష్ ఫిలిమ్ అవార్డులు'. ఫిబ్రవరి 19న జరిగిన 'బ్రిటిష్ ఫిలిమ్ అవార్డుల'లో విజయం సాధించిన వారందరిలో చాలామంది ఆస్కార్ నామినేషన్లు కూడా సంపాదించారు. ఆస్కార్ అవార్డులపై ఈ బ్రిటిష్ అవార్డు ప్రభావమూ ఉంటుందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. దాంతో ఇక్కడ విజేతలుగా నిలచిన వారిలో 'ఆస్కార్ ఆశలు' రెట్టింపయ్యాయని తెలుస్తోంది.అయితే బ్రిటిష్ అవార్డుల నామినేషన్లను, ఆస్కార్ నామినేషన్లను పరిశీలిస్తే వింతగానూ అనిపిస్తుంది. బ్రిటిష్ అవార్డుల్లో 'ఆల్ క్వైట్ ఆన్ ద వెస్టర్న్ ఫ్రంట్' సినిమా ఏకంగా 14 నామినేషన్లు సంపాదించి, ఏడు అవార్డులను సొంతం చేసుకుంది. అయితే ఈ సినిమాకు ఆస్కార్ బరిలో కేవలం తొమ్మిది నామినేషన్లే దక్కాయి. దీనికి పోటీగా ఆస్కార్ బరిలో తన సత్తా చాటుకున్న 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ ఒన్స్' చిత్రం ఏకంగా 11 ఆస్కార్ నామినేషన్లు సంపాదించింది. కానీ, బ్రిటిష్ అవార్డుల్లో మాత్రం ఈ సినిమా తక్కువ నామినేషన్లు పోగేసి, చివరకు ఒకే ఒక్క 'బెస్ట్ ఎడిటర్' విభాగంలో విజేతగా నిలిచింది. చిత్రమేమిటంటే - బ్రిటిష్ అవార్డుల్లో 'బెస్ట్ డైరెక్షన్' విభాగంలో నామినేషన్ పొంది, విజేతగానూ నిలచిన 'ఆల్ క్వైట్ ఆన్ ద వెస్టర్న్ ఫ్రంట్' దర్శకుడు ఎడ్వర్డ్ బెర్గర్ ఆస్కార్ బరిలో కనీసం నామినేషన్ దక్కించుకోకపోవడం విశేషం! ఇలా బ్రిటిష్ అవార్డుల్లో సత్తా చాటిన 'ఆల్ క్వైట్ ఆన్ ద వెస్టర్న్ ఫ్రంట్' ఆస్కార్ అవార్డుల్లో ఏ మేరకు సాగుతుందో చూడాలన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఇదిలా ఉంటే, అక్కడా ఇక్కడా నామినేషన్లు సంపాదించినవారిలో 'బ్రిటిష్ అవార్డులు' ఆశలు రేకెత్తిస్తున్నాయి. బెస్ట్ పిక్చర్ విభాగంలో బ్రిటిష్ అవార్డు సంపాదించిన 'ఆల్ క్వైట్ ఆన్ ద వెస్టర్న్ ఫ్రంట్' నిర్మాతల ఆశలు రెట్టింపయ్యాయి. అలాగే 'బెస్ట్ యాక్టర్' విభాగంలో బ్రిటిష్ అవార్డు పొందిన 'ఎల్విస్' సినిమా యాక్టర్ ఆస్టిన్ బట్లర్‌కు కూడా ఆస్కార్ ఖాయమని విశ్లేషకులు చెబుతున్నారు. 'టార్' సినిమాతో ఉత్తమ నటిగా బ్రిటిష్ అవార్డు అందుకున్న కేట్ బ్లాంచెట్‌కు ఆస్కార్ కూడా వచ్చే అవకాశం ఉందని విశేషంగా వినిపిస్తోంది. ఆంగ్ల చిత్రం 'బన్షీస్ ఆఫ్ ఇన్ షెరిన్' చిత్రం ద్వారా బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్‌గా బ్రెండాన్ గ్లీసన్, అదే చిత్రం ద్వారా బెస్ట్ సపోర్టింగ్ యాక్ట్రెస్‌గా కెర్రీ కాండన్ బ్రిటిష్ అవార్డులు సొంతం చేసుకున్నారు. వీరు కూడా ఆస్కార్ నామినేషన్లు పొందిన వారే. బ్రిటిష్ అవార్డుల్లో బెస్ట్ సినిమాటోగ్రఫీ అవార్డు అందుకున్న జేమ్స్ ఫ్రెండ్ (ఆల్ క్వైట్ ఆన్ ద వెస్టర్న్ ఫ్రంట్), బెస్ట్ ఎడిటర్‌గా నిలచిన పాల్ రోగర్స్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ ఒన్స్), ఒరిజినల్ స్కోర్ లో ఉత్తమంగా నిలచిన ఓకర్ బెర్టెల్ మన్ (ఆల్ క్వైట్ ఆన్ ద వెస్టర్న్ ఫ్రంట్), బెస్ట్ అడాప్టెడ్ స్క్రీన్ ప్లే అవార్డు సొంతం చేసుకున్న 'ఆల్ క్వైట్ ఆన్ ద వెస్టర్న్ ఫ్రంట్' రైటర్స్ కూడా ఆస్కార్ అవార్డులూ దక్కించుకుంటామనే ధీమాతో ఉన్నారు. ఇదిలా ఉంటే, 'బ్రిటిష్ అవార్డుల్లో' 'బెస్ట్ నాన్ ఇంగ్లిష్ మూవీ'గా అంటే ఇదే విభాగం ఆస్కార్ లో 'బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిలిమ్' అవార్డు కేటగిరీలో ఉంది. ఈ విభాగంలోనూ 'ఆల్ క్వైట్ ఆన్ ద వెస్టర్న్ ఫ్రంట్' బ్రిటిష్ అవార్డు పట్టేసింది. కాబట్టి ఆ చిత్ర నిర్మాతలకు ఆస్కార్ అవార్డుల విషయంలోనూ ఆశలు ఆకాశాన్ని అంటుతున్నాయనే చెప్పాలి. ఇలా బ్రిటిష్ అవార్డులు సొంతం చేసుకున్న పలువురు విజేతలు ఆస్కార్ లోనూ తమకే ఆస్కారం ఉందని ఆశిస్తున్నారు. మరి ఎవరు ఇక్కడా, అక్కడా విజేతలుగా నిలుస్తారో చూడాలి.

# అశ్రునయనాల మధ్య తారకరత్న అంత్యక్రియలు పూర్తి



నందమూరి తారకరత్న అంత్యక్రియలు ముగిశాయి. ఫిల్మ్ ఛాంబర్ నుంచి మహాప్రస్థానం వరకు తారకరత్న అంతిమయాత్ర జరిగింది. జూబ్లీ హిల్స్ మహాప్రస్థానంలో తారక రత్న పార్థివ దేహానికి సినీ, తారకరత్నకు ఒక కుమారుడు.. అతని వయస్సు మూడేళ్లు. కుమారుడు చిన్నవాడు కావడంతో తారకరత్న అం త్యక్రియలు ఆయన తండ్రినే నిర్వహి ంచారు. నందమూరి అభిమా నులు, నందమూరి కుటుంబంతో పా టు పలువురు ప్రముఖులు సైతం ఈ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. 25 రోజుల క్రితం నారా లోకేష్ పాదయాత్రలో గుండెపోటుతో కుప్పకూలిపోయాడు తారకరత్న. అలా హాస్పిటల్ లోపలి వెళ్లిన ఆయన మళ్లీ తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయాడు. దాదాపు 23 రోజులు మృత్యువుతో పోరాడి ఓడిపోయాడు. తారకరత్న కోలుకొని బయటికి రావాలని అభిమానులు దేవుడిని ప్రార్థించిన విషయం తెల్సిందే. దేవుడు వారి ప్రార్థనలను వినలేదు.. అతి చిన్న వయస్సులోనే తారకరత్నను మృత్యువు కబళించింది. ఇక తారకరత్నకు గుండెపోటు వచ్చిన దగ్గర నుంచి.. అంత్యక్రియలు నిర్వహిం చేవరకు అన్ని తానే అయ్యి చూసుకు ంటన్నాడు బాలకృష్ణ. తన అన్న మోహన్ కృష్ణ పక్కనే ఉండి.. తారకరత్నకు అంత్యక్రియలు నిర్వహించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.